# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

హైదరాబాద్ | మంగళవారం • 7-3-2022 • సంపుటి:7 • సంచిక:36 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


ఫాల్గుణమాసం, మంగళవారం, తిథి: పౌర్ణమి, సా.6.10 వరకు, నక్షత్రం: పుబ్బ, మ.12.05 నుంచి రేపు ఉ.2.22 వరకు, వర్జ్యం: ఉ.10.09-11.53 వరకు, దుర్ముహూర్తం: మ.12.03-12.50 వరకు, రాహుకాలం: మ.3.24-4.52 వరకు



2

## మరో రెండేళ్లలో పీఓకే భారత్‌లోకే..!

హరియాణా మంత్రి సంచలన వ్యాఖ్యలు

## జపాన్‌లో తగ్గిపోతున్న జననాల రేటు

ఇలాగే జరిగితే మరి కొన్నేళ్లలో జపాన్ మాయం...!

స్పష్టం చేస్తున్న నివేదికలు



టోక్యో: జపాన్‌లో కొంతకాలంగా జననాల రేటు గణనీయంగా పడిపోతున్నట్లు నివేదికలు స్పష్టం ..మిగతా 2లో

# సీఎం కేసీఆర్ విజన్ ప్రేరణాత్మకం

తెలంగాణలో 'ఫాక్స్‌కాన్' ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

భవిష్యత్‌లో కలిసి పనిచేస్తాం

చైర్మన్ యాంగ్ లియూ

కంపెనీ ఏర్పాటుతో లక్ష ఉద్యోగాలు




హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి, ఆయన విజన్ తనకు ఎంతో ప్రేరణ ఇచ్చిందని ఫాక్స్కాన్ చైర్మెన్ యంగ్ లియూ అన్నారు. తెలంగాణలో తయారీ కేంద్రం ఏర్పాటుకు తాము కట్టుబడి ఉన్నట్లు ఫాక్స్‌కాన్ సంస్థ స్పష్టం చేసింది. ఈ మేరకు ఆ సంస్థ ఛైర్మన్ యాంగ్ లియూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా తనకు, తన బృందానికి మంచి ఆతిథ్యం ఇచ్చారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత గ్రీటింగ్ కార్డుతో తనకు ..మిగతా 2లో



## నూతనోత్తేజం వెల్లివిరియాలి

దేశ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

2



## నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు..

ఒకే నెలలో 15 కిడ్నీ మార్పిడి సర్జరీలు

దేశంలోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరికొత్త చరిత్ర

ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్సలు

నిమ్స్ వైద్య బృందానికి మంత్రి హరీశ్‌రావు అభినందన

హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు సృష్టించింది. ఈ ఏడాది జనవరిలో 15 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించింది. దేశంలో ఒకే నెలలో అత్యధిక కిడ్నీ మార్పిడులు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిగా జాతీయ రికార్డు సాధించింది నిమ్స్. ఈ సందర్భంగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు నిమ్స్ యూరాలజీ విభాగాన్ని అభినందించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అవయవ మార్పిడి సర్జరీలను ఖర్చుకు వెనుకాడకుండా ఆరోగ్యశ్రీ ..మిగతా 2లో



## విదేశాల్లో భారత్ పరువు తీసింది మోదీనే.. నేను కాదు..!

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 6: భారత్ గురించి ప్రపంచమంతా కీర్తిస్తుంటే.. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించేలా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలం నేతల నుంచి వచ్చిన ఈ విమర్శలను రాహుల్ తిప్పికొట్టారు. 'నాకు గుర్తున్నాయ్' అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. 'స్వాతంత్ర్యం వచ్చిన 60 నుంచి 70 ఏళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని విదేశాల్లో ప్రధాని మోదీ ప్రకటించడం నాకు ..మిగతా 2లో



## తిహార్ జైలుకు సిసోడియా..

14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

న్యూఢిల్లీ, మార్చి 6: ఆమ్‌ఆద్మీ నేత, ఢిల్లీ మాజీ సీఎం మనీశ్ సిసోడియాకు మరోసారి చుక్కెదురయ్యింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టైన ఆయనకు న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో మార్చి 20 వరకు ఆయన తిహార్ జైల్లో ఉండనున్నారు. ఐదు రోజుల సీబీఐ కస్టడీలో ఉన్న ఆయన్ను నేడు ఢిల్లీ కోర్టులో ప్రవేశపెట్టారు. మద్యం కుంభకోణం కేసులో వచ్చిన ఆరోపణలపై ఫిబ్రవరి 26న సిసోడియాను సీబీఐ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం ఆయనకు ఐదు రోజుల సీబీఐ కస్టడీ ..మిగతా 2లో

## మహిళలకు మరో కానుక.. వడ్డీ లేని రుణం

రేపు మహిళల ఖాతాల్లోకి రూ.750కోట్లు

వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు అన్నారు. మహిళలకు మరో కానుక ప్రకటించారు. వడ్డీ లేని రూ.750 కోట్ల రుణాన్ని మహిళా దినోత్సవం రోజున విడుదల చేశారు. ఏప్రిల్ 1వ ..మిగతా 2లో

## ఆశా వర్కర్లకు అత్యధిక వేతనాలిస్తున్న రాష్ట్రం తెలంగాణే



ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు వినూత్న కార్యక్రమాలు


రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

ప్రపంచంతో పోటీపడేలా గురుకుల విద్య

మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

2

వన్ నేషన్.. వన్ ఫ్రెండ్..



## హెలిప్యాడ్‌పై ప్లాస్టిక్..

యడియూరప్ప హెలికాప్టర్‌కు తప్పిన ముప్పు

బెంగళూరు, మార్చి 6: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బి.ఎస్. యడియూరప్పకు తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ దిగాల్సిన హెలిప్యాడ్‌పై ప్లాస్టిక్ పేరుకుపోవడంతో.. చివరి నిమిషంలో పైలట్ ల్యాండింగ్‌ను నిలిపివేయాల్సి వచ్చింది. దీంతో ప్రమాదం తప్పింది. అసలేం జరిగిందంటే.. ఈ ఉదయం యడియూరప్ప, మరికొంతమంది బీజేపీ నేతలతో కలిసి కలబుర్గి వెళ్లారు. జెవార్గి ప్రాంతంలో వీరి హెలికాప్టర్‌ను ..మిగతా 2లో

## బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే.. యూపీ తరహా విధానం తెస్తాం

మహిళల జోలికొస్తే పబ్లిక్‌లో శిక్షిస్తాం

రాష్ట్రంలో పూటకో హత్య, గంటకో అత్యాచారం

ఇంత జరుగుతున్నా సీఎం స్పందించడం లేదు

మాటలే తప్ప చేతలు లేవు

ప్రీతి కేసుపై ఎందుకు స్పందించడం లేదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): తెలంగాణలో పూటకో హత్య, గంటకో అత్యాచారం జరుగుతున్నా.. సీఎం కేసీఆర్ స్పందించడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ మాటలు తప్ప, చేతలు లేవంటూ ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా దీక్ష చేపట్టిన బండి సంజయ్.. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే, ..మిగతా 2లో

## రైతులను పొట్టనబెట్టుకుని.. బంగారు తెలంగాణనా?

బిఆర్‌ఎస్ పాలనలో అరాచకం తప్ప.. సంక్షేమం లేదు..

అనుమతివ్వకున్నా కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తాం..

కాంగ్రెస్ శ్రేణుల కవాతు నిర్వహిస్తాం..

కాంగ్రెస్‌ను గెలిపించి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రజలే నిలబెట్టాలి

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



చొప్పదండి, మార్చి 6 (మనం న్యూస్): బిఆర్‌ఎస్ హయాంలో ఈ ఆరేళ్ల కాలంలో రాష్ట వ్యాప్తంగా రెండు లక్షల మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నా, కెసిఆర్‌తో పాటు ఆయన ..మిగతా 2లో



## బాలుడి మృతికి జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యమే కారణం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్ కేంద్రాలను హైదరాబాద్ బయట ఏర్పాటు చేయాలన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. సోమవారం ..మిగతా 2లో

## మంచిమాట

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దాని వల్ల లభించే ప్రతిఫలం అంత తీయగా ఉంటుంది.

శుభోదయం

## వేధింపుల కారణంగానే సాత్విక్ మృతి

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కేసు..

రిమాండ్ రిపోర్ట్‌లో కీలక విషయాలు




హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య కేసులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. కోర్టులో దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో పలు అంశాలను పోలీసులు ..మిగతా 2లో

## మహిళలు వంట గదిలోనే ఉండాలన్న రోజులు పోవాలి

ఆడబిడ్డలో ఆత్మస్థైర్యం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌ది

బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): మహిళలు ఎప్పుడూ వంట గదిలోనే ఉండాలన్న రోజులు పోవాలని, దాని కోసం ప్రతి మహిళ ఆలోచన చేయాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. పురుషుల కంటే మహిళలు ఎక్కువ సమయం పని చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కవిత మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్ల చదువుకోవాలన్న ఉద్దేశంతో.. గ్రామాల్లో పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం సుందరంగా తీర్చిదిద్దిందని ..మిగతా 2లో



## కుక్కలకు కరవమని నేను చెప్పానా..?

కావాలనే నాపై బురద జల్లుతున్నారు

మేయర్ విజయలక్ష్మి షాకింగ్ కామెంట్స్

2

మనం



# జపాన్‌లో తగ్గిపోతున్న జననాల రేటు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్న విషయం తెలిసిందే. గతేడాది కూడా ఈ సంఖ్య భారీగా తగ్గినట్లు తాజా నివేదిక వెల్లడించింది. దీనిపై ఆ దేశ పాలకులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో జననాల రేటు క్షీణించడాన్ని నిరోధించకుంటే జపాన్ అదృశ్యమవుతుందని ప్రధానమంత్రి సలహాదారు సంచలన వ్యాఖ్యలు చేశారు. జనన, మరణాలకు సంబంధించి గతేడాది నివేదికలు ఇటీవల వెల్లడైన నేపథ్యంలో ఈ విధంగా స్పందించారు.

**దేశం అదృశ్యమే..**

జననాల రేటుకు సంబంధించి జపాన్ ప్రభుత్వం ఫిబ్రవరి 28న ఓ నివేదిక విడుదల చేసింది. గతేడాదిలో జననాల సంఖ్య రికార్డు స్థాయిలో తగ్గిపోయినట్లు అందులో పేర్కొంది. దీనిపై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన జపాన్ ప్రధానమంత్రి సలహాదారు మసాకో మోరీ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇదే పరిస్థితి కొనసాగితే.. దేశం అదృశ్యమవుతుంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశం కనుమరుగయ్యే దశలో ఉండటం ప్రజలకు ఎంతో హాని కలిగించే అంశమని.. ఎంతో మంది చిన్నారులను భవిష్యత్తులో ఈ సమస్య వేధిస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

**జననాల కంటే మరణాలే అధికం..**

జపాన్‌లో గతేడాది జననాల సంఖ్య కంటే మరణాల సంఖ్య దాదాపు రెట్టింపుగా నమోదైంది. ఆ సంవత్సరం 8లక్షల జననాలు రికార్డు కాగా మరణాలు మాత్రం 15.8లక్షలు నమోదయ్యాయి. 2008లో జపాన్ జనాభా 12.8కోట్లుగా ఉండగా ప్రస్తుతం 12.4కోట్లకు పడిపోయింది. ఇదే సమయంలో 65ఏళ్ల వయసు కలిగిన జనాభా కూడా 29శాతానికి పైగా పెరిగినట్లు తాజా నివేదికలో వెల్లడైంది. జనాభా పెరుగుదల కనిపించకపోగా.. క్షీణించడం వేగంగా జరుగుతున్నట్లు నివేదికల ద్వారా స్పష్టమవుతోంది. ఇవి జనాభా క్షీణతపై ముందస్తు అంచనాల కంటే అధికంగా ఉండటం అక్కడి ప్రభుత్వానికి కలవరపాటుకు గురిచేస్తోంది.

**సవాళ్ల ముప్పు..**

కొంతకాలంగా దేశ జనాభా క్రమంగా క్షీణించడం కాకుండా.. అత్యంత వేగంగా పడిపోతున్నట్లు ప్రధానమంత్రి సలహాదారు మసాకో మోరీ వెల్లడించారు. ఈ భారీ క్షీణత ఇప్పుడు పుట్టే పిల్లలకు భవిష్యత్తులో సమస్యలకు కారణమవుతుందన్నారు. దీనిని అడ్డుకోకపోతే సామాజిక భద్రతా వ్యవస్థ కుప్పకూలుతుందని.. పారిశ్రామిక, ఆర్థిక ప్రగతి దెబ్బతింటుందన్నారు. వీటితోపాటు భద్రతా బలగాల నియామకాలకూ ఈ పరిణామాలు తీవ్ర ఆటంకం కలిగిస్తాయని వాపోయారు. ఈ నేపథ్యంలో జనాభా క్షీణతకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని తీసుకుచ్చేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం.

# మరో రెండేళ్లలో పీఓకే భారత్‌లోకే..!

చండీగఢ్, మార్చి 6: పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను ఉద్దేశించి హరియాణా మంత్రి కమల్ గుప్తా సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండుమూడేళ్లలో పీఓకే.. భారత్‌లో భాగమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు రోహ్తక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. '2014కు ముందు మనదేశం అంతబలంగా లేదు. కానీ ఇప్పుడు దృఢంగా మారింది. కశ్మీర్లో కొంతభాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. అక్కడ భారత్‌తో కలవాలనే ఆకాంక్షలు వినిపిస్తున్నాయి. రానున్న రెండుమూడు సంవత్సరాల్లో ఏ క్షణమైనా పీఓకే.. భారత్‌లో భాగం కావొచ్చు. అది ప్రధాని మోదీ నాయకత్వంలోనే సాధ్యం అవుతుంది' అని గుప్తా అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీపైనా విమర్శలు గుప్పించారు. మెరుపుదాడులు (సర్జికల్ స్ట్రైక్స్) చేసి చాలామంది ముష్కరుల్ని చంపినట్లు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం.. దానికి తగ్గ రుజువుల్ని చూపించాలంటూ ఆ పార్టీ నేతల నుంచి వచ్చిన డిమాండ్లను తప్పుపట్టారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన భారత్ జోడో యాత్ర గురించి మాట్లాడుతూ.. 'భారతదేశాన్ని ఏకం చేస్తామంటూ మాటలు చెప్పేవారే దానిని విచ్ఛిన్నం చేస్తున్నారు' అని మండిపడ్డారు.

# విదేశాల్లో భారత్ పరువు తీసింది మోదీనే.. నేను కాదు..!

(మొదటిపేజీ తరువాయి)

గుర్తుంది. ఆ కాలంలో అపరిమిత స్థాయిలో అవినీతి జరిగిందని ఆయన చెప్పడం నాకు గుర్తుంది. నేనెప్పుడూ నా దేశం పరువు తీయలేదు. అలా చేయాలన్న ఆసక్తి కూడా నాకు లేదు. నా మాటలను వక్రీకరించడం బీజేపీకి ఇష్టం. ఫర్వాలేదులే..! కానీ విదేశాలకు వెళ్లినప్పుడు భారత్ పరువు తీసే వ్యక్తి ప్రధాని అనేది మాత్రం వాస్తవం. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ ఆయన చేసిన ప్రసంగం మీరు వినలేదా..? ఆ మాటలతో ఆయన భారతీయులను అవమానించారు' అంటూ రాహుల్ స్పందించారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోని గత ప్రభుత్వం నుంచి వచ్చిన సమస్యలున్నాయంటూ 2015లో దుబాయ్‌లో మోదీ చేసిన వ్యాఖ్యలను అప్పట్లో కాంగ్రెస్ తీవ్రంగా తప్పుపట్టింది. 'గతంలో భారతీయులు ఇక్కడ జన్మించినందుకు చింతిస్తూ.. దేశం విడిచివెళ్లిపోయే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం మాత్రం ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే ఆదాయం తక్కువైనా తిరిగి స్వదేశానికి రావడానికే మొగ్గుచూపుతున్నారు. ప్రజల ఆలోచన మారింది' అంటూ అదే ఏడాది విదేశీ గడ్డపై మోదీ వ్యాఖ్యలు చేశారు. కాగా.. భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. బ్రిటన్లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆక్షేపించింది. పొరుగు దేశం పాక్ సైతం ఎప్పుడూ ఆ సాహసం చేయలేదని పేర్కొంది.

# తిహార్ జైలుకు సిసోడియా..

(మొదటిపేజీ తరువాయి)

విధించింది. తాజాగా అది పూర్తికావడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరు పరిచారు. అనంతరం కస్టడీని పొడిగించమని సీబీఐ కోరకపోవడంతో 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించినట్లు సమాచారం. మరోవైపు కేంద్రదర్యాప్తు సంస్థ సీబీఐ విచారణ తీరును సవాలు చేస్తూ మనీశ్ సిసోదియా ఇదివరకే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం.. సీబీఐ అరెస్టు విషయంలో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. సీబీఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేయాలనుకుంటే హైకోర్టుకు వెళ్లవచ్చని సూచించింది. ఇదే సమయంలో సిసోదియాను కస్టడీలోకి తీసుకున్న సీబీఐ.. ఐదు రోజుల పాటు ప్రశ్నించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించింది.

# హెలిప్యాడ్‌పై ప్లాస్టిక్..

(మొదటిపేజీ తరువాయి)

దించేందుకు స్థానిక అధికారులు హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అయితే ఆ హెలిప్యాడ్‌పై చెత్తాచెదారం, ప్లాస్టిక్ షీట్లు పేరుకుపోయాయి. హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు కిందకు రాగానే అవన్నీ ఒక్కసారిగా పైకి ఎగిరి ల్యాండింగ్‌కు ఇబ్బందిగా మారాయి. దీంతో పైలట్ చివరి నిమిషంలో ల్యాండింగ్‌ను రద్దు చేసుకోవడంతో హెలికాప్టర్కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆ తర్వాత స్థానిక యంత్రాంగం హెలిప్యాడ్‌ను శుభ్రం చేసి ల్యాండింగ్‌కు వీలు కల్పించారు. అప్పటిదాకా హెలికాప్టర్ అక్కడే గాల్లో చక్కర్లు కొట్టింది. కొంతసేపటి తర్వాత అదే హెలిప్యాడ్‌పై సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

# ఆశా వర్కర్లకు అత్యధిక వేతనాలిస్తున్న రాష్ట్రం తెలంగాణే

రాజన్నసిరిసిల్ల, మార్చి 6 (మనం న్యూస్): ఆశా వర్కర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణేనని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కంటే ఎక్కువగా వేతనాలు అందిస్తున్నామన్నారు. ఆశా వర్కర్లను ప్రభుత్వం కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్లా జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్.. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పల్లె దవాఖాన, బస్తీ దవాఖాన, హెల్త్ ప్రొఫైల్, ఉచిత డయాగ్నసిస్ సేవలు, కేసీఆర్ కిట్ వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయని వెల్లడించారు. అంతకుముందు జిల్లెల్ల ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్రూమ్, సోలార్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్‌ను తిలకించారు. విద్యార్థులతో మాట్లాడారు. వారు రూపొందించిన ప్రాజెక్టులను గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత సిరిసిల్ల పట్టణంలో నిర్మించిన షాదీఖానను ప్రారంభించారు.

**ప్రపంచంతో పోటీపడేలా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం : కేటీఆర్**

కులం, మతమేదైనా గురుకులాల ద్వారా మంచి శిక్షణ అందిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల పిల్లలను ప్రపంచంతో పోటీపడేలా పోరులుగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు వెయ్యికిపైగా గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా గురుకుల విద్యపైన 6వేలకోట్లకుపైగా నిధులను వెచ్చిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం 204 గురుకుల ను ఏర్పాటు చేశామని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఏటా రూ.1.20 లక్షల ఖర్చు చేస్తున్నామన్నారు.

## వన్ నేషన్.. వన్ ఫ్రెండ్..

### శ్రీలంకలో అదానీ ప్రాజెక్టుపై మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వంపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి నిప్పులు చెరిగారు. శ్రీలంకలో అదానీ ప్రాజెక్టుపై ఆయన వ్యంగ్యంగా స్పందించారు. 'ఎ మిత్ర్ కాల్'లో 'వన్ నేషన్.. వన్ ఫ్రెండ్ (ఒకే దేశం.. ఒకే మిత్రుడు)' అనేది కొత్త పథకమని వ్యాఖ్యానించారు. శ్రీలంకలో అదానీ ప్రాజెక్టును ఆ దేశ ఆర్థిక మంత్రి 'ప్రభుత్వానికి, ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒప్పందం'గా అభివర్ణించారు. ఈ మేరకు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పత్రికా క్లిప్పింగ్స్ను ట్విటర్లో షేర్ చేస్తూ మంత్రి కేటీఆర్ కామెంట్స్ చేశారు. అదానీకి ప్రాజెక్టును కట్టబెట్టాలంటూ ప్రధాని మోదీ తమను బలవంత పెట్టారని గతంలో శ్రీలంక చేసిన వ్యాఖ్యలను కూడా మంత్రి గుర్తుచేశారు. నరేంద్రమోదీ సర్కారు తమ పాలనా కాలాన్ని అమృత కాలమని చెప్పుకోవడం, వన్ నేషన్.. వన్ పెన్షన్, వన్ నేషన్.. వన్ రేషన్కార్డ్ లాంటి పథకాలను తీసురావడాన్ని దృష్టిలో పెట్టుకుని కేటీఆర్ తనదైన శైలిలో ట్విటర్లో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అమృత కాలాన్ని ఎ మిత్ర్ కాల్‌గా కేటీఆర్ అభివర్ణించారు. వన్ నేషన్ .. వన్ ఫ్రెండ్ అనేది ఎ మిత్ర్ కాల్లో కొత్త పథకమని వ్యాఖ్యానించారు.

# నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు..

(మొదటిపేజీ తరువాయి)

కింద పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నిమ్స్ యూరాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రాహుల్ దేవరాజ్ నేతృత్వంలో డాక్టర్ సీహెచ్ రామ్ రెడ్డి, డాక్టర్ ఎస్ విద్యాసాగర్, డాక్టర్ జీ రామచంద్రయ్య, డాక్టర్ జీవీ చరణ్ కుమార్, డాక్టర్ ఎస్ఎస్ఎస్ ధీరజ్తో కూడిన బృందం ఈ సర్జరీలను విజయవంతంగా నిర్వహించింది. డాక్టర్ పద్మజ, డాక్టర్ జే నిర్మల నేతృత్వంలోని అనస్థీషియా విభాగం, డాక్టర్ టీ గంగాధర్, డాక్టర్ భూషణ్ రాజ్ నేతృత్వంలోని నెఫ్రాలజీ విభాగం వారికి సహకరించారు.

**మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా నిమ్స్**

తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నిమ్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. భారీగా నిధులు కేటాయించారు. దీంతో ఆసుపత్రిలో అత్యాధునిక వసతులు సమకూరాయి. నిమ్స్ ఆస్పత్రి మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్గా మారింది. ఇక్కడ కిడ్నీతోపాటు కాలేయం(లివర్), గుండె (హార్ట్), ఊపిరితిత్తులు (లంగ్) మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. అవయవ మార్పిడులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు కేటాయిస్తూ, పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నది. అంతేకాకుండా రోగులకు జీవితాంతం అవసరమయ్యే మందులను ఉచితంగా అందజేస్తున్నది. ప్రభుత్వ ప్రోత్సాహంతో విజవంతంగా సర్జరీలు చేస్తున్నట్లు డాక్టర్ రాహుల్ దేవరాజ్, యురాలజీ విభాగం హెచ్‌వోడీ తెలిపారు.

నిమ్స్‌లో 2014 నుంచి ఇప్పటివరకు 839 కిడ్నీ మార్పిడులు జరిగాయి. ఇందులో 509 లైవ్ ట్రాన్స్‌ప్లాంట్ కాగా, 330 కెడవర్ నుంచి సేకరించినవి. 25 కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహించారు. ఇందులో 11 లైవ్, 14 కెడవర్ ఉన్నాయి. 10 గుండె మార్పిడి సర్జరీలను విజయవంతంగా నిర్వహించారు. ఒకరికి ఊపిరితిత్తుల మార్పిడి సర్జరీ జరిగింది.

**వైద్యబృందానికి అభినందనలు : హరీశ్ రావు**

నిమ్స్ డైరెక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో, నిమ్స్ యూరాలజీ విభాగం ఒకే నెలలో 15 కిడ్నీ మార్పిడి సర్జరీలు విజయవంతంగా నిర్వహించి జాతీయ రికార్డు సృష్టించడం, పేషంట్లందరూ ఆరోగ్యంగా ఉండటం మంచి విషయం అని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం అవయవ మార్పిడి శస్త్రచికిత్స లన్నీ ఆరోగ్య శ్రీ పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా ఈ సర్జరీల్లో భాగస్వాములైన వైద్యబృందం, జీవన్ దాన్ కోఆర్డినేటర్ స్వర్ణలతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మహిళలకు మరో కానుక.. వడ్డీ లేని రుణం

(మొదటిపేజీ తరువాయి)

తేదీ నుంచి సెర్ప్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని తెలిపారు. వీఓఏలకు కూడా త్వరలోనే శుభవార్త చెప్తామన్న ఆయన.. ఎంప్లాయ్మెంట్ హెల్త్ స్కీమ్‌లో ఉన్న ఇబ్బందులను త్వరలోనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. మహిళా దినోత్సవం రోజున 100 మహిళా ఆస్పత్రులను ప్రారంభిస్తామని, ప్రతి మంగళవారం మహిళ సమస్యల మీద మహిళా డాక్టర్లు వైద్యం చేస్తారని తెలియజేశారు. అంతకుముందు.. సంగారెడ్డిలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్, అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కాచెల్లెలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల తల్లులకు కేసీఆర్ ఓ వరం అయ్యారన్నారు. కళ్యాణలక్ష్మితో పెళ్లికి ఆదుకున్నాడని, ఆరోగ్య లక్ష్మితో బిడ్డ కడుపులో ఉండగానే పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. కేసీఆర్ కిట్తో డెలివరీ కాగానే కిట్ ఇస్తున్నామన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల్లో సంగారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. 1600 కాన్పులైతే, అందులో కేవలం 200 కాన్పులు మాత్రమే ప్రైవేట్ ఆసుపత్రల్లో అయ్యాయన్నారు. మహిళల కోసం ఇంటింటికీ నల్లా పెట్టి తాగునీరు ఇస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తున్నామన్నారు. తెలంగాణలో 46 మహిళా రెసిడెన్షియల్ కాలేజీలు పెట్టి నాణ్యమైన విద్యనందిస్తున్నామన్నారు. దశల వారీగా రానున్న రోజుల్లో గ్రామ సమాఖ్య భవనాలు నిర్మిస్తామన్నారు. 100 మహిళా ఆసుపత్రిలను ప్రారంభం చేస్తామన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం తీసుకురాబోతున్నామన్నారు. శ్రీ రామనవమి నుంచి న్యూట్రిషన్ కిట్ ఇస్తామని, తల్లికి అవసరమైన పౌష్టికాహారాన్ని ఈ కిట్లో ఇస్తామని హరీశ్ రావు పేర్కొన్నారు. 6 లక్షల మందికి ఈ కిట్ అందజేస్తామన్నారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ హయాంలో తాగడానికి మంచి నీళ్లు దొరికేవి కావని, నీళ్ల కోసం బావుల దగ్గరికి వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఇంటి దగ్గరికే మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయన్నారు. 46 మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు మహిళలకు చదువు చెప్పిస్తున్నారన్నారు. కరోనా వచ్చినప్పుడు సీఎం కేసీఆర్ 10 కిలోల ఉచిత బియ్యం ఇచ్చారని, వృద్ధులను పెద్ద కొడుకులాగా కేసీఆర్ ఆదుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, టీఎస్ ఐఎండీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, చేనేత సహకార సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, కలెక్టర్ శరత్ పాల్గొన్నారు.

# వేధింపుల కారణంగానే సాత్విక్ మృతి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. కళాశాలలో వేధింపుల కారణంగానే సాత్విక్ చనిపోయినట్లు తేల్చారు. ''సాత్విక్‌ను అసభ్యకరంగా తిట్టడం వల్లే మనస్తాపం చెందాడు. తోటి విద్యార్థుల ముందు పదేపదే కొట్టడం వల్లే ఆవేదనకు గురయ్యాడు. లెక్చరర్ ఆచార్యతో పాటు ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి తరచూ తిట్టడంతో సాత్విక్ మానసికంగా కుంగిపోయాడు. ఆత్మహత్యకు పాల్పడిన రోజు తల్లిదండ్రులు వచ్చి వెళ్లగానే సాత్విక్ను కృష్ణారెడ్డి చితకబాదాడు. ఇంట్లో వాళ్లని తిడుతూ ఆచార్య, కృష్ణారెడ్డి బూతులు మాట్లాడారు. హాస్టల్లో సాత్విక్ను వార్డెన్ నరేశ్ వేధించేవాడు అని రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. నార్సింగిలోని ఓ కార్పొరేట్ కళాశాల తరగతి గదిలో ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మృతుని వద్ద లభించిన సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు. సాత్విక్ మృతికి కారకులైన ఆచార్య, కృష్ణారెడ్డి, వార్డెన్ నరేశ్లతో పాటు జగన్లపై 305 సెక్షన్ కింద నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# కుక్కలకు కరవమని నేను చెప్పానా..?

హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): ఆకలితో ఉన్నందునే కుక్కలు దాడి చేశాయంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి.. తాజాగా మరోసారి కుక్క కాట్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎవరినో కుక్క కరిస్తే.. కుక్కను నేనే కరవమన్నట్టు చేశారు అంటూ మండిపడ్డారు. కావాలనే తనపై బురద జల్లుతున్నారని నిప్పులు చెరిగారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాజకీయాల్లో మహిళల గురించి ఎప్పుడూ చెడుగా మాట్లాడతారని, మహిళలు బయటకు వస్తే ఓర్వలేరు.. తట్టుకోలేరన్నారు. అన్ని రంగాల్లో మహిళలు పోటీపడుతున్నారన్నారు. మహిళలు ఎన్ని అడ్డంకులు వచ్చినా ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్ మేయర్గా పనిచేయడం అంత సులువు కాదని విజయలక్ష్మి అన్నారు. కాగా, తెలంగాణలో కుక్కల దాడిలో బాలుడు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా స్పందించారు.. ట్విట్టర్ వేదికగా కేటీఆర్ సార్.. ఒక్క దగ్గరకు చేర్చిన కుక్కల మధ్యలోకి మేయర్ను పంపండి అంటూ కామెంట్స్ చేశారు. ఈ క్రమంలోనే మేయర్ తన పదవికి ఎందుకు రాజీనామా చేయకూడదని ఆయన ప్రశ్నించారు. ఆకలితో ఉన్నందునే కుక్కలు దాడి చేశాయంటూ మేయర్ వ్యాఖ్యలపై కూడా వర్మ స్పందించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల ప్రాణం కంటే కుక్కల ఆకలి గురించి ఆలోచించడమేంటని మండిపడ్డారు. అంతగా ఉంటే.. మేయర్ గారు కుక్కలన్నింటినీ ఇంటికి తీసుకువెళ్లి ఆహారం పెట్టొచ్చు కదా అని కామెంట్ చేశారు.

# రైతులను పొట్టనబెట్టుకుని.. బంగారు తెలంగాణనా?

(మొదటిపేజీ తరువాయి)

అనుచర మంత్రి వర్గం బంగారు తెలంగాణ అంటూ ప్రకటనలు గుప్పించుకుంటుండడం సిగ్గు చేటని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శించారు. అన్నదాతల ఆత్మహత్యలు, ఉద్యమ కారుల ఆత్మబలిదానాల పునాదులపై రాష్ట్రంలో కెసిఆర్ అరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో నిరంకుశత్వం, అరాచకం తప్ప సంక్షేమానికి విలువలేదని వ్యాఖ్యానించారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధరలో సోమవారం బహిరంగ సభనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ హయాంలోనే కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల పంట పొలాలకు నీరందించామని, చొప్పదండికి ఒక్క చుక్క నీటిని కూడా కాళేశ్వరం నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వం అందించింది లేదన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, ప్రతి ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం తదనంతరం దాటవేయడమే ఆయన పనిగా పెట్టుకున్నారన్నారు. 2014 నుంచి 2020 సంవత్సరం వరకు రెండు లక్షల మంది రైతులు మరణిస్తే, వారి కుటుంబాలను కూడా ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. రైతులను, ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను సైతం మోసం చేస్తూ కెసిఆర్ పాలన సాగిస్తున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఏక్ పోలీసు విధానం తీసుకువచ్చి పోలీసులకు ఒక రోజు సెలవు ఇస్తామని చెప్పి, పోలీసులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు కలిసి అటు దేశాన్ని, ఇటు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర హోం మంత్రి, ప్రధాని బిజెపి వారే అయినా, ఎస్సీ కమిషన్ నివేదిక బయటపెట్టి నేరెళ్ల బాధితులను ఎందుకు ఆదుకోవడం లేదని, ఈ విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నోరెందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవం నిలబడాలంటే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలబడాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

కరీంనగర్‌లో 9వ తేదీన ఖచ్చితంగా బహిరంగ సభ జరిపి తీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ పోలీసు కమిషనర్‌గా ఆంధ్రా అధికారిని నియమించి, సభ జరిపేందుకు అడ్డు తగులుతున్నారన్నారు. కరీంనగర్ గడ్డపై సభ జరపనివ్వని పక్షంలో, కాంగ్రెస్ శ్రేణులతో కవాతు నిర్వహిస్తామన్నారు. మంత్రి గంగుల ప్రైవేటు కార్యక్రమానికి అనుమతినిచ్చిన ప్రభుత్వం, కాంగ్రెస్ సభకు ఎందుకు అనుమతినివ్వడం లేదని ప్రశ్నించారు. ఎన్ని వేల మంది పోలీసులు వచ్చినా, లక్షల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు అడ్డు వచ్చినా కరీంనగర్ సభ జరిపి తీరతామని ఆయన స్పష్టం చేశారు.

# సీఎం కేసీఆర్ విజన్ ప్రేరణాత్మకం

(మొదటిపేజీ తరువాయి)

జన్మదిన శుభాకాంక్షలు చెప్పినందుకు ధన్యవాదాలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కోసం సీఎం కేసీఆర్ ఆలోచనలు, ప్రణాళికలు తనలో స్ఫూర్తి నింపాయన్న యాంగ్ లియూ.. భారతదేశంలో తనకు కొత్త స్నేహితుడు లభించాడని, భవిష్యత్‌లో తనతో కలిసి పనిచేసేందుకు ఆసక్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల రెండో తేదీన సమావేశంలో చెప్పినట్లుగా.. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో తయారీకేంద్రం ఏర్పాటుకు ఫాక్స్ కాన్ కట్టుబడి ఉందని లేఖలో స్పష్టం చేశారు. కొంగరకలాన్ పార్కులో కార్యకలాపాలు త్వరగా ప్రారంభించేలా తమ బృందానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం కావాలని కోరారు. తైవాన్‌లో పర్యటించాల్సిందిగా ముఖ్యమంత్రి కేసీఆర్ను యాంగ్ లియూ ఆహ్వానించారు. తైపీలో ఆతిథ్యం ఇవ్వడం తమకు ఎంతో గౌరవంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. కొంగరకలాన్‌లో ఏర్పాటు చేయబోయే ఫ్యాక్టరీ వల్ల లక్ష ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఆ కంపెనీ తెలిపింది. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్లో రూ.3500 కోట్ల పెట్టుబడితో ఫాక్స్‌కాన్ ఎలక్ట్రానిక్ కంపెనీని నెలకొల్పేందుకు తైవాన్ దేశం ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కంపెనీకి 250 ఎకరాలు అవసరం కాగా.. ఇప్పటికే సర్వే నం.300లో 187 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వ కేటాయించింది. ఇందుకుగాను రెవెన్యూ అధికారులు, టీఎస్ఐఐసీ అధికారులు రెండు మూడు నెలలుగా సర్వే చేసి భూమిని సిద్ధంగా ఉంచారు. మిగతా భూమిని త్వరలోనే సేకరిస్తామని తెలిపారు.

# నూతనోత్తేజం వెల్లివిరియాలి

హైదరాబాద్, మార్చి 6 (మనం న్యూస్): వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా పున:ప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని సీఎం కేసీఆర్ అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోళీరూపంలో స్వాగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైనదన్నారు. రాష్ట్ర, దేశ ప్రజలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ హోలీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని సీఎం తెలిపారు. పిల్లా పెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హోళీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు.

**దేశ ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరియాలి..**

బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం సూచించారు. స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి కార్యాచరణ, తెలంగాణలోని దళిత బహుజన, సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందని సీఎం తెలిపారు. దేశ ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

# బాలుడి మృతికి జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యమే కారణం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. అంబర్పేటలో ఉన్న కుక్కలను బయటకు తరలించాలన్నారు. కుక్కల దాడిలో చనిపోయిన బాలుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. బాలుడి మృతికి జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, అంబర్పేటలో కుక్కలకు ఆపరేషన్ చేసి వదిలివేయడం కారణంగా వాటి సంఖ్య పెరిగిందని ఆయన అన్నారు. అంబర్‌పేట ఘటనలో చనిపోయిన బాలుడు ప్రదీప్‌కు జీహెచ్ఎంసీ పరిహారం ప్రకటించింది. ప్రదీప్ కుటుంబానికి రూ.8 లక్షలు పరిహారం అందించాలని జీహెచ్ఎంసీ కౌన్సిల్ నిర్ణయించింది. బాలుడి కుటుంబానికి తమ నెల రోజుల వేతనం విరాళంగా ఇవ్వాలని కార్పొరేటర్లు తీర్మానించింది. కాగా.. హైదరాబాద్ అంబర్‌పేటకు చెందిన ఐదేళ్ల చిన్నారి ప్రదీప్ తన తండ్రితో కలిసి ఆయన పనిచేసే ప్రాంతానికి వెళ్లాడు. అయితే తండ్రి పనిచేసుకుంటూ వుండటంతో అక్కడికి సమీపంలోనే వున్న అక్క దగ్గరికి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇంతలో ఎక్కడి నుంచి వచ్చాయో కానీ మూడు వీధి కుక్కలు.. చిన్నారిని చుట్టుముట్టాయి. అవి అరుస్తూ, దాడి చేస్తుండటంతో బాలుడు భయాందోళనలకు గురయ్యాడు. తప్పించుకునేందుకు ఆ చిన్నారి ఎంతగా ప్రయత్నించినప్పటికీ.. ఫలితం దక్కలేదు. ఆ కుక్కలు చిన్నారిపై దాడి చేస్తూ నోట కరచుకుని దాడి చేశాయి.

# బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే.. యూపీ తరహా విధానం తెస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు యూపీ తరహా విధానం తీసుకొస్తామన్నారు. బుల్డోజర్స్ తెచ్చి, నిందితుల ఆస్తులను ధ్వంసం చేస్తామన్నారు. మహిళల జోలికి వస్తే పబ్లిక్‌లో శిక్షిస్తామన్నారు. పోలీసులు స్పందించి ఉండుంటే.. మెడికో ప్రీతి ఈరోజు చనిపోయేది కాదన్నారు. ప్రీతి ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని ఆమె తల్లిదండ్రులు చెప్తున్నారని.. ప్రీతి మొబైల్‌లో ఉన్న చాటింగ్‌ని సైతం డిలీట్ చేశారని బండి సంజయ్ పేర్కొన్నారు. చనిపోయిన తర్వాత కూడా.. ప్రీతికి నాలుగు రోజులపాటు ట్రీట్మెంట్ చేసినట్లు చెప్పారని ఆరోపించారు. ప్రీతి కేసుపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిమ్స్ ఆస్పత్రి నుంచి శవాన్ని ఎత్తుకుపోయారని సంచలన వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ తీసుకునే ట్విట్టర్ టిల్లు అయినా.. రోడ్డు మీద తిరిగే రోమియో అయినా.. బీజేపీ ప్రభుత్వం వస్తే ఏ ఒక్కరినీ వదిలేది లేదన్నారు. కేసీఆర్ కూతురు కవిత పెట్టుకున్న వాచ్ ఖరీదు రూ.20 లక్షలని, మరి ప్రీతి చనిపోతే కేవలం రూ.10 లక్షలే పరిహారమా? అని ప్రశ్నించారు. కవిత వాచ్‌కి ఉన్న విలువ, తెలంగాణ మనుషుల ప్రాణాలకు లేదా? అని నిలదీశారు. రేపిస్టులంతా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని ఆరోపించిన ఆయన.. పెద్ద సంఘటనలు జరిగినప్పుడు, వాటిని చిన్న సంఘటనలుగా మార్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని అన్నారు. అంతకుముందు.. మెడికో ప్రీతిది హత్యేనని బండి సంజయ్ అన్నారు. శవానికి ట్రీట్మెంట్ ఇస్తూ.. సినిమా చూపించారంటూ మండిపడ్డారు. నిందితుడిని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని చెప్పిన ఆయన.. ప్రీతి కేసులో ఆధారాల్ని తారుమారు చేశారని విమర్శించారు. డెడ్ బాడీలు మాయం చేసే చిల్లర సంస్కృతి.. ఈ ప్రభుత్వానిదేనని వ్యాఖ్యానించారు. ప్రీతి కేసుపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించిన బండి సంజయ్.. సిట్టింగ్ జడ్జితో ప్రీతి ఘటనపై విచారణ జరిపించాల్సిందేనని డిమాండ్ చేశారు.

# మహిళలు వంట గదిలోనే ఉండాలన్న రోజులు పోవాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మొత్తం 30 లక్షల కొలువులను కేసీఆర్ సర్కార్ ఇచ్చిందన్నారు. తన తల్లి తనను ఆ కాలంలో పట్టుబట్టి మరీ ఇంగ్లీష్ మీడియం చదివించిందని, అందుకు తాను మానుకొండూర్ గడ్డ మీద నుంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానని కవిత చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామాల్లోని మహిళలకు వడ్డీ రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరంలో రూ.18 వేల కోట్ల రుణాలను తెలంగాణ ప్రభుత్వం మహిళలు అందించిందని తెలియజేశారు. పేద కుటుంబాలకు కచ్చితంగా ఇల్లు కట్టుకోవడం కోసం రూ.3 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని, మాయమాటలు చెప్పడం తప్ప చేతల్లో చేసి చూపించిదేమీ లేదని మండిపడ్డారు. పాలు, పెరుగు మీద కూడా బీజేపీ ప్రభుత్వం పన్ను వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గోసి గొంగడి వేసుకొని, ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి ఎమ్మెల్యే రసమయి అని పేర్కొన్నారు. ఈసారి ఎమ్మెల్యేగా రసమయిని 60 వేల ఓట్ల మెజారిటీతో మన మహిళలు గెలిపించాలని కోరారు.

## 2023 -24 సంవత్సరానికి హరితహారం లక్ష్యం 43.70 లక్షలు

### హరితహారం లక్ష్యం విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్‌బ్యూరో,మార్చి 06( మనంన్యూస్): 2023 -24 సంవత్సరానికి తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాన్ని సంబంధిత శాఖలఅధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ లో 2023-24 సంవత్సరానికి హరితహారం కార్యక్రమములో మొక్కలు నాటేందుకు కార్యచరణపై జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణకు హరితహారం 2022 లో 47.080 లక్షల లక్ష్యాన్ని నిర్దేశించగా 48.027 లక్షల మొక్కలను నాటడంతో పాటుగా, 31.484 జియో ట్యాగింగ్ ను పూర్తిచేశారని పేర్కొన్నారు. 2022-23 నర్సరిలలో కూడా లక్ష్యాన్ని సాధించడం జరిగిందని పేర్కొన్నారు. 2023 సంవత్సరంలో నిర్దేశించిన 43.70 లక్షల మొక్కలు నాటే 4లక్షల నర్సరీ ల లక్ష్యాలను విజయవంతంగా చేయాలని సూచించారు. అదే విధంగా మియావాకి, కెనాల్, చెరువు గట్ల కింద, మొదలగు చోట్ల మొక్కలు నాటాలని తెలిపారు. 2023 హరితహారం కార్యక్రమంలో ఆయిల్ పామ్ మొక్కలకు ప్రాదాన్యం ఇవ్వాలని సూచించారు. నాటిన మొక్కలకు ఖచ్చితంగా నీరు అందించడం, సాసరింగ్ ఏర్పాటు సక్రమంగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్,జిల్లా అటవీ అధికారి బాలామణి, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ ప్రొబిషన్ అధికారి, డిపిఓ వీరబుచ్చయ్య, వివిధ శాఖల అధికారులు కొత్తపల్లి ,చొప్పదండి హుజరాబాద్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు పాల్గోన్నారు.

## హోలి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఎస్పీ



సూర్యాపేట మార్చి 06 మనం ప్రతినిధి: నేడు నిర్వహించుకునే హోళి పండుగను ప్రశాంతంగా, ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిర్వహించుకోవాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజలు నిర్వహించుకునే పండుగలు, ఉత్సవాల నిర్వహణలో పోలీస్ సూచనలు తప్పక పాటించాలని, ఇతరులకు ఎటువంటి గొడవలకు పెట్టుకోవద్దన్నారు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని సూచించారు. ఇతరులకు యువత ఆదర్శంగా నిలువాలన్నారు. చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తనిఖీలలో మద్యం సేవించి, చట్ట ఉల్లంఘన చేస్తు పట్టు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ర సాయనపూరిత రంగులను వాడకూడదని, సంప్రదాయ రంగులనే వాడలని కోరారు.

**గ్రీవేన్స్ డేకు 11 పిర్యాధులు**

ప్రజ ల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో పోలీస్ గ్రీవెన్స్‌డేను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు నలుమూలల నుండి 11 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని స్వీకరించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ముగిసిన గడువు తేదీతో పనిలే..!!


### - గల్లాలో డబ్బులు పడ్డాయా లేవా అనేది ముఖ్యం..!!




వీపనగండ్ల, మార్చి 3, మనం న్యూస్: మీరు మార్కెట్ లో ఏదైనా ఫుడ్ ప్యాకెట్ కొనుక్కుని తింటున్నారా..?? అయితే జాగ్రత్త.!! ఒకటికి రెండు సార్లు ఆ ప్యాక్ పై ఉన్న ఎక్స్ పైరీ డేట్ ని నిశితంగా గమనించండి.?? తేదీలో ఏదైనా మార్పు ఉందేమో చూడండి. తేదీపై గోకినట్టు కానీ, దాని మీద మరో తేదీ రాసినట్టు కానీ ఏ మాత్రం అనుమానం వచ్చినా వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది .లేనిచో ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే..!!

**- చిన్న పిల్లల ఆరోగ్యాలపై ప్రయోగాలు చేస్తున్న దుకాణదారులు......**

వీపనగండ్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో మరియు మండల కేంద్రంలో తినుబండారాలలో ఎక్కువగా ఇష్టపడేది ముందల్ అని తెలిసి రకరకాల వస్తువులను కొనుగోలు చేస్తారని,అని ఇదే అనుసుగా తీసుకొని దుకాణదారులు గడువు తేదీ తీరిపోయినటువంటి బిస్కెట్లు మరియు పాల ప్యాకెట్లను పెరుగును వివిధ తినుబండారాలను చిన్నపిల్లలకు ఇచ్చి మోసపూరితమైన వ్యాపారాలు చేస్తున్నారు.కాలపరిమితి అయిపోయినటువంటి తినుబండారాలను వ్యాపారస్తులు బల్క్‌లో తక్కువ రేటుకు కొనుగోలు చేసుకొచ్చి గ్రామాలలోని ప్రజలకు అంటకట్టి వారి ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.గడువు పూర్తి పూర్తయినటువంటి తినుబండారాలు పిల్లలు తినడం వల్ల అనారోగ్యాలకు గురై వాంతులు కడుపునొప్పి బేదులు లాంటి రోగాల పాలిటన పడతారు.కాబట్టి వనపర్తి జిల్లా ఆరోగ్య శాఖ తక్షణమే ప్రతి మండల కేంద్రాలలో సందర్శించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఇతర గ్రామస్తులు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.




### గ్రీవెన్స్ డే లో ప్రజలు సమస్యల పరిష్కారానికి

## సమర్పించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) : గ్రీవెన్స్ డే లో ప్రజలు సమస్యల పరిష్కారానికి సమర్పించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఐడిఓసి సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ, సంబంధిత శాఖ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన అజిత, న్యూలక్ష్మీపురం గ్రామం నుండి ఎస్కె. ఖాదర్ లు తమకు సదరం క్యాంపులో పాల్గొనే అవకాశం కల్పించగలందులకు కోరగా, డిసిహెచ్‌ఎస్ కు తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం, లింగన్నపాలెం గ్రామానికు చెందిన విశ్వబ్రాహ్మణులు, తాము బిసి కార్పొరేషన్ నుండి 2017-18 లో ఋణ మంజూరు కొరకు దరఖాస్తు చేసినట్లు, జాబితాలో పేర్లు వచ్చిన, ఋణం ఇప్పటికి మంజూరు కాలేదని, మంజూరు చేయించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. రామాలయంగుడి, పాండురంగాపురం, ఖమ్మం నుండి బోయిన విజయలక్ష్మి తనకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై ఆదేశించారు. బాణాపురం గ్రామం, ముదిగొండ మండలం నుండి శనగల రఘు, తన కుమార్తెకు వికలాంగుల పింఛను మంజూరు కు కోరగా, డిఆర్డీఓ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, కొదుమూరు గ్రామం నుండి ఎస్. రమాదేవి, తన భర్త కరోనా తో మృతి చెందారని, కరోనా ఆర్థిక సహాయం మంజూరుకు కోరగా, జిల్లా వైద్యాధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఏన్కూరు మండలం, తిమ్మారావుపేట గ్రామం నుండి వేముల భూక్యా మున్య, తనకు బురదరాఘవపురం గ్రామ పంచాయతీ సర్వే నెం. 469 లో తన తండ్రి పేర 5 ఎకరాలు, తన తల్లి పేర 4.09 ఎకరాలు, మొత్తం 9.09 ఎకరాలు పట్టాభూమి ఉన్నట్లు, సర్వే నెంబర్ 469 కి బదులుగా 468 గా రెవిన్యూ శాఖ వారు నమోదు చేసినట్లు, తప్పును సరిచేసి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కూసుమంచి మండలం భగత్ వీడు తాండ నుండి బి. రమేష్, తాను బికాం చదివినట్లు,ఉపాధికి మీ సేవ కేంద్రం మంజూరు కు కోరగా, కలెక్టరేట్ పరిపాలన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామం నుండి పాలడుగు శ్రీనివాసరావు, తనకు సర్వే నెం. 168 లో ఉన్న 0.32 గుంటల భూమికి ఈ-పాస్ బుక్ కొరకు కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం నాగిలిగొండ గ్రామం నుండి అరికోట్ల రామారావు, తనకు దళితబంధు మంజూరుకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై, మండల ప్రత్యేక అధికారులుగా ఉన్న జిల్లా అధికారులు మండలాల సందర్శనకు వెళ్ళినప్పుడు కంటి వెలుగు శిబిరాల తనిఖీలు చేయాలని, రోజువారి తక్కువ మొబలైజేషన్ ఉన్న కేంద్రాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి, శాఖల మధ్య సమన్వయం చేసి, లక్ష్యం మేరకు కంటి పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా మండలాల్లోని మన ఊరు-మన బడి పనుల పురోగతిని పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. ప్రతి తరగతి గది, వెనుక గోడపై మంచి పెయింటింగ్ లు వేయించాలని ఆయన అన్నారు. దళితబంధు పథకంలో డెయిరీ యూనిట్ల సేకరణలో మిగులు యూనిట్లు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**



మహబూబాబాద్, మార్చి 6 (మనం ప్రతినిధి): ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సంస్థలు) అభిలాష అభినవ్ తో కలిసి పలు సమస్యలకై ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఈ రోజు గ్రీవిన్స్ లో వచ్చిన ( 120 ) దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామం రేగడి తండాకు చెందిన బానోత్ రాంజీ నాయక్ సర్వే నెం.402/అ/2, 402/ఆ/2, లలోని 12.20 ఎకరాల తన భూమి గతంలో వివాదంలో ఉండి ఇప్పుడు కోర్టులో తనకు అనుకూలంగా గత డిసెంబర్ లో తీర్పు వెలువడినందున తన పేరుపై పట్టా పాసు పుస్తకము ఇప్పించగలరని కోరారు. బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కె.వీరస్వామి గ్రామానికి చెందిన రెండు చెరువులలో చేప పిల్లలు పెంచుకొని దాదాపు 50 మంది సొసైటీ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని కాని అదే చెరువులో గొల్లగూడెం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు అక్రమంగా బావి తవ్వి, భూమిని అక్రమించుకుని సేద్యం చేస్తున్నారని దాని వలన చెరువు వైశాల్యం తగ్గి చేపపిల్లలు పెంచుకోవడానికి ఇబ్బందిగా ఉన్నదని,ఆర్థికంగా నష్టపోతున్నామని పరిశీలించి చర్యలు తీసుకుని తగిన న్యాయం చేయాలని కోరారు.టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు మట్టూరి నాగేశ్వర్ రావు పట్టణంలో ఉన్న కిరాణా షాపులలో కల్తీ టీ పొడర్ విక్రయిస్తున్నారని, మరియు హోటల్స్ ,బేకరీ షాపులు,టిఫిన్ హోటల్స్ లో నాణ్యత పాటించకుండా ఉండడం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వెంటనే తనిఖీలు నిర్వహించి షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.గత 24 సంవత్సరాల నుండి మహబూబాబాద్ పట్టణంలోని సర్వే.నెం.287 ఆర్.టి.సి కాలనీలో నివసిస్తున్న పి. సుభద్ర తన 200 చదరపు గజాలలో నిర్మించుకుని ఉన్న ఇల్లుకు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ద్వారా రోడ్లు, కరెంట్, నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, తమ ఇంటి నెంబర్ ఆధారంగా వారు విధించే అన్ని పన్నులు చెల్లించడం జరుగుతున్నదని తేది;30.12.2014 న ఇళ్ళ క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వంచే జారీ అయిన జి.ఓ.నెం.59 ప్రకారం గజమునకు తమ ఇంటి స్థలమునకు రెవెన్యు అధికారులు డిమాండ్ నోటీస్ ఇవ్వగా డి.డి రూపంలో తహశిల్దార్ పేర డబ్బులు చెల్లించి రశీదు పొందినామని గత 8 సంవత్సరాలుగా తమ ఇంటి స్థలమును రెగ్యులర్ చేయలేదని తమ సమస్య పరిష్కరించి జి.ఓ.నెం.59 ప్రకారం రెగ్యులరైజ్ చేయించగలరని కలెక్టర్ ని కోరారు.డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామములోని సత్యతండా కు చెందిన బానోత్ చరణ్ మరిపెడ బంగ్లాలోని తెలంగాణా రాష్ట్ర బాలుర సంక్షేమ రేసిడేన్శియల్ జూనియర్ కళాశాల లో గత సంవత్సరం ఇంటర్మీడియేట్ చదువు పూర్తి చేసుకొని జెఈఈ ప్రవేశ పరీక్షలోజార్ఖండ్ రాష్టంలోని ఐఐటి ధన్బాద్ లో సెలెక్ట్ అయ్యానని తను బీద కుటుంబానికి చెందిన వాడినని తన పై చదువులకు ల్యాప్ టాప్ ఎంతో అవసరమని తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని తనకు ల్యాప్ టాప్ ఇప్పించేందుకు సహాయం చేయాలని అభ్యర్ధించారు.ఈ ప్రజావాణి లో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్





సూర్యాపేట, మార్చి 06 మనం ప్రతినిధిః ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యలయానికి సుదూర ప్రాంతాల నుండి ఇక్కడికి ప్రజలు వారి సమస్యల నిమిత్తం వస్తుంటారని, వారి సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే చర్యలు ఆయా శాఖల అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గోని మాట్లాడారు. ప్రజావాణిలో అన్ని ప్రభుత్వ జిల్లాల అధికారులు పాల్గోనాలని, ప్రజల నుండి వచ్చే ఆర్జీల ను స్వీకరించి పరిష్కరించే చర్యలను తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 35, గ్రామీణ అభివృద్ధికి 9, ఇతర శాఖలకు సంబంధించి 10 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. అధనపు కలెక్టర్ అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, హేమంత్ కేశవ్, పిడి కిరణ్ కూమార్, ఆర్డీఓ రాజేంద్ర కూమార్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

**మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలిః కలెక్టర్**


ఈ నెల 8 తేదిన నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ...... మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి మహిళా దినోత్సవం రోజున బహుమతులను అందజేయాలని తెలిపారు. జిల్లాలోని 8 ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, ఇందులో ప్రతి మంగళవారం మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించి, తదుపరి చికిత్సను అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే నాలుగు నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. అనంతరం మార్చి, ఏప్రిల్ మాసాలలో నిర్వహించే ఇంటర్‌మీ డిఎట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

**ఎండ తీవ్రత ఉన్నందున వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

రానున్న ఎండ తీవ్రతను బట్టి వైద్యాధికారులు జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పశువుల కొరకు ఏర్పాటుచేసిన నీటి తోట్లలో నీటిని ఎప్పుడు నిలిపి ఉంచాలని, అదేవిధంగా నాటిన మొక్కలను సంరక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్, ఎస్ మోహన్‌రావు, డీఈఓ ఆశోక్, పిడి కిరణ్ కూమార్, డిపిఓ యాదయ్య, డిఐఈఓ కృష్ణయ్య, పోలీస్, మెడికల్, పోస్టల్, ఆర్టీసి, విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- జిల్లా ఎస్పీ కే.నరసింహ**



మహబూబ్‌నగర్, మార్చి 6, మనం న్యూస్: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి ఏప్రీల్ 5 వరకు మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిషేదిత ఆజ్ఞలను జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ కే.నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. 1861 పోలీస్ చట్టం రూల్ 30లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో డిఎస్పి లేదా ఎస్ పి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు , ర్యాలీలు నిర్వహించకూడదని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆయుధాలు, పేలుడు సామాగ్రి ,కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషేధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్పడటం వంటివి నిషేధం అని తెలిపారు. లౌడ్ స్పీకర్లు, డీజేల ద్వారా సందేశాలు ఇవ్వడం, మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్ల ను వినియోగించడం నిషిద్ధమని ఆయన వెల్లడించారు. ఎవరైనా పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని ఎస్పీ వెల్లడించారు. అయితే పై నిషేధాజ్ఞలనుండి విధులలో ఉన్న పోలీసు అధికారులు ,మిలిటరీలో పని చేసేవారు, హోంగార్డులు, ముందస్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.పై ఉత్తర్వులు ఈ నెల 6న సాయంత్రం 6గంటల నుండి ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్పీ వెల్లడించారు.

## కట్టుదిట్టంగా ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ

### జిల్లాలో 25కేంద్రాలు ఏర్పాటు

**-మార్చి-15నుంచి ఏప్రిల్-1 వరకు ఇంటర్ పరీక్షలు**

**-ప్రతి పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**-అదనపు కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ**



పెద్దపల్లి,మార్చి 06(మనం ప్రతినిధి)జిల్లాలో ఇంటర్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించ డానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షనిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్ పరీక్షలు నిర్వహించుటకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో మార్చి 15,నుంచి ఏప్రిల్1వ తేది వరకు నిర్వహించే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో 25కేంద్రాలను సిద్దం చేశామని, తగిన ఏర్పాట్లను ముందస్తుగా చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య సంబంధమైన సమస్యలు రాకుండా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎం స్థాయిలో వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్సకు సంబంధించిన మందులతో పాటు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నాపత్రాలను నిల్వజేయుటకు పోలీస్ స్టేషన్‌లో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నాపత్రాలకు పోలీసు ద్వారా బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తప్పని సరిగా విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమై ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లను నియమించి పరీక్షలు సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చేపట్టాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని, ఆర్టీసీ అధికారులను ఆదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల దగ్గర త్రాగునీటి వసతి,పరిశుభ్రత నిర్వహణ గురించి మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో జిల్లా ఇంటర్ మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కష్టాలను పట్టించుకోని దేవస్థానం అధికారులు కథనానికి స్పందన




భద్రాచలం, మార్చి 6 (మనం న్యూస్) : భద్రాచలం రామయ్య తండ్రి దర్శనానికి వెళ్ళకముందే చుక్కలు చూపిస్తున్న దేవస్థానం అధికారులు. ప్రతినిత్యం భద్రాద్రి రామయ్య తండ్రి దర్శనానికి అనేక రాష్ట్రాలు నుంచి భక్తులు వస్తుంటారు. మార్చి నెలలో తీవ్రమైన ఎండలు ఉన్నప్పటికీ భక్తులకు కనీస వసతులు కల్పించ డంలో భద్రాచలం దేవస్థానం అధికారులు విఫలమవుతున్నారు అనే కథనం మార్చి 4 న మనం దినపత్రికలో ప్రచురితం అయింది. ఈ కథనానికి స్పందించిన అధికారులు గుడి బయట నుంచి లోపల మెట్ల మార్గం వెళ్లే దాకా మ్యాట్ ఏర్పాట్లు అధికారులు చేశారు . అసలే ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో భక్తులు కాళ్ల కాలుతున్న కూడా అధికా రులు స్పందించకపోవడం దారుణం. వృద్ధులు దివ్యాంగులు,చంటి పిల్లలు తల్లులు తీవ్రంగా ఈ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది. తక్షణం భద్రాచలం దేవస్థానం అధికారులు స్పందించి సలవ పందిర్లు లు ఏర్పాటు చేసి కింద భక్తులు నడిచే విధంగా మ్యాట్ వేసి వృద్ధులు, దివ్యాంగులు భక్తులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని మనం దినపత్రిక కథనానికి స్పందించినందుకు దేవస్థానం అధికారులకు దివ్యాంగులు, వృద్ధులు, రామభక్తులు అభినందనలు తెలియజేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



మధిర, మార్చి 6 (మనం న్యూస్): మధిర మండలంలోని పలు కుటుంబాలను సేల్పీ నేత స్థానిక శాసనసభ్యులు భ విక్రమార్క మల్లు సోమవారం పరామర్శించారు.మాటూరు గ్రామంలో ప్రమాదంలో మరణించిన షేక్ హబీబ్ కుటుంబాన్ని , సత్యనారాయణ గారి కుటుంబాన్ని ,మాటూరు గ్రామం ఎస్సీ కాలనీ నందు పుట్ట మరియదాసు కుమారుడు కొన్ని నెలల క్రితం వైరా నదిలో మునిగి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అలాగే ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తలు శ్రీకాళ పుట్టా నాగేశ్వరావు శ్రీకళ ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. పాముల వెంకటేశ్వరరావు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, సైదెల్లి పురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మండల బిసి సెల్ అధ్యక్షులు చిలువెరూ బుచ్చిరామ్ ,తల్లపు రెడ్డి కృష్ణారెడ్డి, ఇక్కిటీల కృష్ణారావు, బొర్రా శ్రీనివాసరావు, పుట్ట పుల్లారావు, కొంగల ప్రసాద్ ,కొంగల భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కందాళ



తిరుమలాయపాలెం, మార్చి 6 (మనం న్యూస్) : ఖమ్మం పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వి . పి. గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పాలేరు నియోజకవర్గంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఇండ్ల స్థలాల కేటాయింపు చేయాలని ఖమ్మం రూరల్ మండలంలో ఆగిపోయిన ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సమస్య, పరిష్కరించాలని నియోజకవర్గానికి సంబంధించిన సుడా అభివృద్ధి నిధుల గురించి. అలాగే 1వ, 59వ, 60వ డివిజన్ లో డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్ధిదారుల కేటాయింపు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు పలు సమస్యల గురించి కలెక్టర్ వి. పి. గౌతమ్ కి వివరించిన పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్

# పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

హసన్‌పర్తి, మార్చి 6, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 65 వ డివిజన్ ఎల్లాపూర్ శివారులో గల ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ఆదివారం రాత్రి 14 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ జగన్‌మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ సహస్రవధాని బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పిఆర్ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యను బోధిస్తున్నందుకు సంతోషమని కొనియాడారు విద్యార్థులు భావిభారత పౌరులుగా తయారు కావడానికి ఉపాధ్యాయులే కీలకమన్నారు. పాఠశాల స్థాయిలో విద్యను ఒత్తిడి లేకుండా బోధించినట్లయితే విద్యార్థులు సులభంగా విద్యనాభ్యసించడానికి ఉత్సాహం చూపుతారని అన్నారు. విద్యార్థులలో సజనాత్మకతను వెలికి



తీయడానికి పాఠశాల స్థాయిలో సంగీతం, సాహిత్యం, ఆటల పోటీలు, వ్యక్తిత్వ పోటీలు నత్యాలు నాటికలు మొదలైనవి విద్యార్థుల చేత నిర్వహించినట్లయితే విద్యార్థులలో మార్పులు వచ్చి వారికి విజ్ఞానంతో పాటు సమాజం పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు సొంత శక్తితో ఎదగాలని తోటి విద్యార్థులను అనుగదొక్కుతూ ఎదగకూడదని హిత బోధ చేశారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో తెలుగు, శతక పద్యాలను వివరించి అందులోని నీతిని గ్రహించటట్లు ఉపాధ్యాయులు కషి చేయాలని భారత రామాయణం,



భాగవత గ్రంథాలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించాలని తెలిపారు చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా వారు జ్ఞానాన్ని పొందాలని తెలిపారు. వారి ఎల్లప్పుడూ జ్ఞానాన్ని ఆర్జించాలని తెలిపారు పాఠశాల ప్రిన్సిపల్ శేషగిరిరావు



మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడితో కూడిన విద్యను అభ్యసించకూడదని నిలకడగా రాణించాలని నిరంతర అభ్యాసన జరగాలని వారి లక్ష్యాలను సాధించే దిశగా కషి చేయాలని తెలిపారు. కార్యక్రమాని కంటే ముందు పదవ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు రఘు గురూజీ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పాదపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గ రైతులకు సబ్సిడీపై కరెంట్ మోటార్ల పంపిణీ

- మొత్తం సబ్సిడీ రూ 7.51 కోట్లతో మంజూరైన 5010 యూనిట్లు
- ఇప్పటి వరకు నర్సంపేట రైతులకు పంపిణీ చేసిన 2,589 మోటార్లు..
- క్యాంపు కార్యాలయం వేదికగా పంపిణీ చేసిన 250 సబ్సిడీ (సిఆర్ఐ కంపెనీ) కరెంటు మోటార్లు
- మిగిలిన ధరఖాస్తు దారులకు త్వరలో అందనున్న సబ్సిడీ మోటార్లు
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్



వరంగల్, మార్చి 6, మనం ప్రతినిధి : నర్సంపేట నియోజకవర్గ రైతులకు క్యాంపు కార్యాలయం వేదికగా 250 (సిఆర్ఐ కంపెనీ) కరెంటు మోటార్లు సబ్సిడీపై సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యుత్తమ నాణ్యత కలిగిన సిఆర్ఐ కంపెనీకి చెందిన మోటార్లను సబ్సిడీపై అందించి రైతు ఆర్థికాభివద్ధికి అన్ని విధాలా అండగా నిలుస్తూ, అనేక రకాల పైలెట్ ప్రాజెక్టులకు నర్సంపేట వేదికైంది ఈ ప్రాంత వ్యవసాయాభివద్ధే లక్ష్యంగా చేసిన నిర్విరామ కషికి ఫలితంగా సాధించిన ప్రగతికి పెరిగిన సాగు విస్తీర్ణమే కొలమానం పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందించి, లక్ష మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం చేపట్టి కొత్త వరవడిగా, నూతనోత్సాహంతో అభివద్ధి పథంలో దూసుకుపోతున్నాం రైతు పక్షాన ఏనాడు కనీసం ఆలోచన చేయని వ్యక్తులు నేడు ప్రభుత్వాన్ని విమర్శ చేయడం కేవలం ఎన్నికల స్టంట్ తప్పా మరొకటి లేదు రైతుల విషయంలో రాజకీయాలు చేసే పార్టీ కాదు మా బిఆర్ఎస్ పార్టీ రైతులందరిని ఒక కుటుంబంగా చూసి వేరే పార్టీలో పనిచేసే రైతులకు కూడా ఈ 50 శాతం సబ్సిడీ వ్యవసాయ విద్యుత్ మోటర్ లను పంపిణీ చేయడం జరిగింది. త్వరలోనే ప్రత్యేక పైలెట్ ప్రాజెక్ట్ కింద పివిసి పైపుల సబ్సిడీ పథకం నర్సంపేట నియోజకవర్గంలో తీసుకువస్తాం నియోజకవర్గంలో వ్యవసాయానికి ఎలాంటి డోక లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకుపోతున్నము అనునిత్యం ప్రజల్లో ఉంటూ, సంక్షేమాన్ని ప్రతీ ఒక్కరికీ చేర్చే క్రమంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వర్యులు, వ్యవసాయ శాఖా మాత్యులు, అధికారుల సహకారంతో అనేక పథకాల రూపకల్పనతో ముందుకు సాగుతున్నాం నాణ్యమైన 24 గంటల కరెంట్ అందించే క్రమాన్ని ప్రశంసించకపోగా, కొద్దిసేపు అంతరాయం కలిగిన సాకుగా చూపించి విమర్శలు చేయడం తగదు అన్నారు. ఆపదలో అందుబాటులో లేకుండా ఓట్లప్పుడు మేలుకొని కపట ప్రేమలు చూపించే వారి పట్ల మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరు పాలనాదక్షతలో ఎవరు సమర్థులో తేలిపోయింది ఛౌకబారు విమర్శలు చేసి ప్రజల్లో చులకనయ్యే వారు ఆత్మవిమర్శ చేసుకోండి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయకపోవడం, రైతు వ్యతిరేకచట్టాలతో ఇబ్బందులకు గురిచేసి, రాష్ట్రానికి రావాల్సిన నిధులను తొక్కిపట్టడం లాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది ఈ ప్రాంత రైతుల మేలు కొరకు మరింత కషి చేస్తాం వారి సంక్షేమమే మాకు ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు అన్ని మండలాల ఎంపీపీ లు, జెడ్పిటీసీ లు, పిఎసిఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, హార్టీ కల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

- మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే అరూరి రమేష్
- మహిళా ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల మహిళా అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సన్మానం



పర్వతగిరి, మార్చి 6, మనం న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రము లోని జేఆర్ఆర్ గార్డెన్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి సంబరాల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులకు, అన్ని శాఖల మహిళా అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు సమాజం లో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివద్ధి చెందుతుందని అన్నారు. పుట్టుక అనేది ఎవరు తమకు తాము నిర్ణయించుకునేది కాదు కాబట్టి స్త్రీపురుష వివక్ష, కుల వివక్ష అనేది ఖండించాల్సిందేనని, ఏ సమాజంలో ఐతే స్త్రీలు గౌరవించబడతారో ఆ సమాజం నాగరికంగా అభివద్ధి చెందినట్లని పేర్కొన్నారు. స్త్రీలను, బాలికలను సమున్నతంగా గౌరవించి వారిని ఆదరించడం ప్రతి పురుషుడి యొక్క కనీస ధర్మం. స్త్రీలు, తమ కుటుంభాన్ని వదిలి, తమ ఆశయాలను వదిలి, పురుషునికి, పిల్లలకు కుటుంభానికి తమ సర్వస్వం దారపోసి కుటుంభాన్ని తమ బిడ్డల భావిషత్ ను తీర్చిదిద్దటం కొరకు ఎంతో త్యాగం చేస్తారని అన్నారు. అటువంటి స్త్రీలను కించపర్చటం, అగౌరవపర్చటం మంచిది కాదని ఈ విషయాలు దష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి స్త్రీలు అన్నీ రంగాలలో ముందుండాలని వారికి సమాజంలో సమాన స్థానం, గౌరవం దొరకాలని గొప్ప ఆలోచనతో ఎన్నో కార్యక్రమాలు రూపకల్పన చేసి చిత్తశుద్ధితో అమలుపరిచి ఆడబిడ్డలలో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి శిష్యులుగా ప్రభుత్వంలో ఒక ముఖ్య పాత్రలో ఉన్న మేమందరం కూడా మహిళల అభివద్ధికి శాయశక్తుల కషి చేస్తున్నామని తెలిపారు.మన ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల సంరక్షణ, సంక్షేమం, అభివద్ధి కోసం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, ఆడపిల్లలకు ప్రత్యేక గురుకులాలు, షీ టీంల ఏర్పాటు, స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్, మహిళా సంఘాలకు 18 వేల కోట్ల బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి, వడ్డీ లేని రుణాలు, బతుకమ్మ చీరల పంపిణీ, సఖి సెంటర్ల ఏర్పాటు, మిషన్ భగీరథ వంటి ఇంకా ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా అందిస్తూ నిత్యం మహిళల సంరక్షణ, అభివద్ధి, సమంత్వానికి ఎంతో కషి చేస్తున్న విషయాన్ని మహిళలందరు అర్థం చేసుకుని ప్రభుత్వాన్ని నిండు మనస్సు తో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునవత్ కమల, జడ్పి కోఆప్షన్ ఎండి సర్వర్, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు,ఎంపిటిసి మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర,తహశీల్దార్ అజ్మీరా కోమి,మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల ముఖ్య నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మైనారిటీ నాయకుడు



మట్టెవాడ, మార్చి 6, మనం న్యూస్ : 26 వ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మహ్మద్ యాకుబ్ సోమవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

## తాటికొండలో దర్గా ఉత్సవాలు పాల్గొన్న వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి



స్టేషన్ ఘన్పూర్, మార్చి 6, మనం న్యూస్ : తాటికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని దర్గా ఉత్సవ కార్యక్రమంలో తాటికొండ గ్రామ ఎంపీటీసీ స్టేషన్ ఘన్పూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి పాల్గొని ఉత్సవంలో శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న గడి కోటలో దర్గా హజ్రత్ రుహుల హుస్సేని రాహమతుల్లా అలై సందల్ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చల్లా ఉమ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలు జరుపుకునే దర్గా ఉత్సవాలలో ప్రజలందరూ మమేకమై హిందూ ముస్లిం అనే భేదం లేకుండా అన్నదమ్ముల కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుతున్నారని అందుకోసం గ్రామంలో ఒక పండుగ వాతావరణం ఏర్పడిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, రాములు, వార్డ్ సభ్యులు దర్గా కమిటీ మైనార్టీ సభ్యులు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- రాష్ట్ర ఎస్టీ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండి సీతారాం నాయక్



నర్మెట్ట, మార్చి 6, మనం న్యూస్: ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులను సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కోఆపరేటివ్ కార్పొరేషన్ ఎండి జిల్లా ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ అన్నారు మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు కేజీ టు పీజీ నాణ్యమైన ఉచిత విద్యతోపాటు పదో తరగతి విద్యార్థులకు కాస్మోటిక్స్ చేతి గడియారం పాడ్ కంపాస్ పౌష్టిక విలువలతో కూడిన భోజనం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ క్రమశిక్షణతో కూడిన బోధన అందిస్తున్నదని తెలిపారు. ఉన్నతశిఖరాలు చేరుకొని విద్యార్థులు తల్లిదండ్రులకు గురువులకు దేశానికి పేరు తేవాలని అన్నారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. ఉపాధ్యాయ బందం వాసు, శంకర్, కుమార్, కిష్టా, దశరథ, హరిచంద్ర, సమ్మక్క , రవీందర్, సర్జన్లను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 8న మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభం





వరంగల్, మార్చి 6, మనం ప్రతినిధి : ఈనెల 8 న రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు పర్యటన పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో ఉన్నందున సోమవారం ఏర్పాట్లను మరోసారి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి, వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ పరిశీలించారు. హెలి ప్యాడ్, సభా స్థలం, పార్కింగ్ ప్లేస్ లను, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.

**ఏర్పాట్లను అధికారులతో చర్చించిన మంత్రి .......**

ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేయనున్న మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కేటీఆర్ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 8 వ తేదీ ప్రారంభిస్తారు ఈ స్క్రీనింగ్ ని మహిళలు ఉపయోగించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి, బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రమేశ్ కోరారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## పేదోళ్ళ గూడుకు పెద్ద సాయం

- మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నన్నపునేని



వరంగల్ టౌన్, మార్చి 6, మనం న్యూస్: వరంగల్ వీవర్స్ కాలనీకి చెందిన గుల్లపల్లి సత్తెమ్మ, వెంకటనర్సులు ఉండటానికి నీడలేక ఇబ్బందులు పడుతున్నారు వద్యాప్యంలో నిలువ నీడలేకుండా అవస్థలు పడుతున్న వారి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి కోసం ఎంఎచ్ నగర్ లో స్థలాన్ని కేటాయించి పెద్ద మనసు చాటుకున్నారు. పెద్ద మనసుతో తమ బ్రతుకుల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు వారు కతజ్ఞతలు తెలిపారు.

## బొందల గడ్డ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బచ్చన్నపేట, మార్చి 6, మనం న్యూస్ : బొందల గడ్డ భూమిని కబ్జా చేసినవారిపై చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ అధ్యక్షులు తుప్పతి శ్రీను అధికారులను కోరారు. సోమవారం విలేఖరులకు వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోచన్నపేట గ్రామంలోగల సర్వే నెంబర్ 494 చిన్నరాంచెర్ల రెవెన్యూ సమీపంలో గల బొందల గడ్డ భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇటీవల అక్రమంగా చదును చేసి ఈ భూమి మాదే అని కబ్జా చేయడం దారుణం అని అన్నారు. గత వందల సంవత్సరాల నుండి చనిపోయిన వ్యక్తులను ఇక్కడే ఖననం చేసే వారని, కొన్ని ఏండ్ల చరిత్ర గల బొందల గడ్డను అక్రమంగా కబ్జా చేసి ఇక్కడ నా పట్టా భూమి ఉందని కబ్జా దారులు చెప్పడం విడ్డురంగా ఉంది అన్నారు. ఈ విషయం మండల ఎమ్మార్వో జిల్లా కలెక్టర్ల దష్టికి కూడా తీసుకెళ్తామని, వెంటనే కబ్జా దారుల చెర నుండి అధికారులు ప్రభుత్వ బొందల గడ్డ భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## రాయపర్తిలో కలకలం రేపిన కొండచిలువ



రాయపర్తి, మార్చి 6, మనం న్యూస్ : రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల వెనక గల కెనాల్ కాలువ వద్ద కొండచిలువలు తిరుగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వీటితో ప్రాణ భయం ఉన్నదని కూలీలు కూడా పనులకు రావడంలేదని రైతులు గ్రామ సర్పంచ్ గారె నరసయ్యను ఆదివారం వినతిపత్రం అందించగా వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య సమాచారాన్ని ఆటవిక శాఖ అధికారులకు అందించి పాములు పట్టే వాళ్లను పిలిపించి సోమవారం 3 పెద్ద కొండచిలువలు ఒక చిన్న కొండచిలువను పట్టి వేసి అటవీ క్షేత్ర అధికారులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి అయిత రామచందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, కరోబార్ రామచంద్రయ్య వార్డు సభ్యులు వేణు తండావాసులు వ్యవసాయ రైతులు యువకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నర్మెట్ట, మార్చి 6, మనం న్యూస్ : మండల కేంద్రంలోని యాదవ కాలనీలో ఉపాధి హామీ నిధులతో రూపాయలు 15 లక్షల అంచనా వ్యయంతో తలపెట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ కమలాకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కన్నబోయిన కుమార్, ముక్కెర మహేందర్, పొన్నం బాలకష్ణ, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్కల రవి, నాయకులు తీగుళ్ల భూపతిరెడ్డి, పులి నరసింహులు, ఎర్రబోయిన రాజు, నక్కల రాజు, అంజయ్య, భూస కొమురయ్య, సత్యనారాయణ, నక్కల భూమయ్య తదితరులు పాల్గొన్నారు

## బల్దియాలో ప్రజావాణి



జిడబ్ల్యూఎంసీ, మార్చి 6, మనం న్యూస్ : సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియా కు చెందిన వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 82 ఫిర్యాదులు రాగా, విభాగాల వారిగా ఫిర్యాదులు ఇంజనీరింగ్ విభాగం 14, టౌన్ ప్లానింగ్ విభాగం 39, పన్నుల విభాగం 14, ప్రజారోగ్యం, శానిటేషన్ విభాగం 10, నీటి సరఫరా విభాగం 05 ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి, జోనా, ఎస్ఈ లు కష్ణ రావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, బయలజిస్ట్ మాధవ రెడ్డి, ఎంహెచ్ఓ డా జ్ఞానేశ్వర్, విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త షాప్ ప్రారంభోత్సవానికి బైక్‌పై వచ్చిన ఎమ్మెల్యే



మట్టెవాడ, మార్చి 6, మనం న్యూస్ : బిఆర్ఎస్ కార్యకర్త యాకుబ్ పాషా ఏర్పాటు చేసుకున్న నాజ్ రెగ్జిన్ వర్క్స్ షాపును ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు బిఆర్ఎస్ కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు ఎమ్మెల్యే నివాసం నుండి ఎమ్మెల్యే నరేందర్ తో కలిసి బైక్ పై ర్యాలీగా వరంగల్ హాస్పిటల్ దగ్గరలో ఏర్పాటు చేసుకున్న రెగ్జిన్ షాప్ చేరుకొని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానుల కొలహలంతో చార్‌బౌలి ప్రాంతం సందడిగా మారింది.

# రాబోయే ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం

● మాజీ ఎంపీ వి హనుమంతరావు

ఎల్బీ నగర్, మార్చ్ 6, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతారని, బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుళ్ళ శివ ప్రసాద్ ద్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో పాదయాత్ర సరూర్ నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 5 నుండి భగత్ సింగ్ నగర్ పాదయాత్రకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ వి హనుమంతరావు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డితో కలిసి గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా తిరుగుతూ కరపత్రాలు అందజేస్తు ప్రభుత్వ వైఫల్యం గురించి తెలియజేస్తు తెలంగాణ ప్రభుత్వాన్ని ఎండగట్టారు. మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాత మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలుక ఉపేందర్ రెడ్డి బండి, మధుసూదన్ రావు, జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ ఉపాధ్యక్షులు ఐయితేరాజు రమేష్,తాండ్ర భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ గుల్షన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిరిపంగి నాగరాజ్,షఫీ బాయ్ అలీ భాయ్ సూర్య, నయీమ్ సుధాకర్ గౌడ్, యాదగిరి గౌడ్నాయకులు రంజిత్, పవన్, కన్న గౌడ్, రాము, చిన్నా, అఫ్జల్,శ్రీధర్ కౌశిక్, హవాజ్,శివ,వెంకట్ రెడ్డి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మట్టి కుండలో భోజనం అమృతం

● జోరుగా కుండల తయారీ
● ఫ్రిడ్జ్ కంటే నీటి కుండ నీరు మంచిదంటున్న ప్రజలు
● పేదోడి ఫ్రిడ్జ్ కు తగ్గిన డిమాండ్
● మట్టితో చేసిన కుండలకు ప్రాధాన్యతనిస్తున్న జనం

వికారాబాద్, మార్చి 6, మనం న్యూస్: కుండలు తయారు చేసే వృత్తి కలిగినవారిని కుమ్మరివారు అంటారు.కుండలు తయారు చేయడం చాలా శ్రమ, నైపుణ్యంతో కూడిన పని. అంతే కాదు ఎంతో సహనం కూడా అవసరం.అటువంటి కుండలను ఎట్లా తయారు చేస్తారో తెలుసుకుందామా. ముందుగా చెరువుల దగ్గర్నుంచి కుండల తయారీకి కావాల్సిన మెత్తని ఒండ్రు మట్టిని సేకరిస్తారు. అందులో ఉన్న చిన్న రాళ్ళను, వేర్లను తీసివేస్తారు. తర్వాత ఆ మట్టిలో కొద్దిగా నీళ్ళు చల్లి నాలుగైదు రోజులు నానబెడతారు. దానికి మరి కాసిన్ని నీళ్ళు కలిపి కాళ్ళతో తొక్కుతారు. ఆ మట్టిని తీసుకుని స్థూపాకారంగా చేసి, తిరిగే చక్రం సావెపై ఉంచుతారు.కుండలు తయారు చేయడానికి ఉపయోగించే చక్రం రెండడుగుల వ్యాసార్థం కలిగి ఉంటుంది. దాని కింద ఒక చిన్న లోహపు బుడిపెలా ఉంటుంది. దానికింద నున్న మరో లోహపు గిన్నెపై నిలబడి ఉంటుందీ బుడిపె.ఆ చక్ర చట్రంపై ఒక చోట ఒక అంగుళం లోతున చిన్న రంధ్రం ఉంటుంది.ఆ రంధ్రంలో కర్రను పెట్టి వేగంగా చక్రాన్ని తిప్పుతారు. అలా తిరిగేటప్పుడు చేతులతో ఆ మట్టికి ఒత్తిడి కలిగించడం వల్ల అది గుండ్రని ఆకారంలోకి కుండ రూపుదిద్దుకుంటుంది. అప్పుడు అడుగుభాగంలో పుల్లను గుచ్చి మట్టి ముద్దనుంచి కుండను ఒడుపుగా వేరుచేస్తారు. తయారైన కుండల్ని రెండు రోజులు నీడలో ఆరబెడతారు. ఆ తర్వాతే కుమ్మరి వామితో పని ఉంటుంది.ఆరిన కుండల్ని కాల్చడానికి వృత్తాకారంలో ఉండే పొయ్యిలో పెట్టి కాలుస్తారు.ఈ పొయ్యినే 'కుమ్మరి వామి' అని అంటారు. అది మూడడుగుల ఎత్తు ఉంటుంది. దానికి ఒక వైపు రంధ్రం ఉంటుంది. ఆరిన కుండల్ని అందులో పేర్చి, వాటిపైన ఆకులతో చెక్కలు, పొట్టు వంటివి వేసి, దాని మీద బంకమట్టితో మూసేస్తారు. గోడకు ఒకవైపు మిగిలి ఉన్న రంధ్రం గుండా గడ్డి, కంపల్లాంటివి వేసి మంటపెడతారు.దాన్ని ఓ రోజంతా అలా వదిలేస్తారు.

ఆ వామి పూర్తిగా చల్లారాక కుండల్ని బయటికి తీసుకుంటారు.మట్టి కుండలతో పాటుగా అలంకరణ సామగ్రి కూడా తయారుచేస్తారు. కొందరు మట్టి కుండల్ని పెట్టుకోవడానికి ఇష్టపడరు. వాళ్ళ కోసం తయారయినవే నాజూకైన కూజాలు.కూజాల్లో కుండల కంటే కాస్తంత తక్కువ నీళ్ళు పడతాయి.అయితే కుండలిచ్చేంతటి చల్లదనాన్నే ఇస్తాయివి. పూల కుండీలూ ఇదే పద్ధతుల్లో తయారుచేస్తారు. దేవుళ బొమ్మలు, జంతువులు, పక్షులు, కళాత్మకమైన అలంకరణ సామగ్రి, పెండ్లిళ్ల వంటి సంప్రదాయక వేడుకల్లో అవసరమయ్యే మట్టి పాత్రలు; పప్పు దినుసులు, ధాన్యం వంటివి నిల్వ చేసుకునేందుకు వీలయ్యే పెద్ద జాడీలు వంటివెన్నింటినో కుండల తయారీ దార్లు తయారుచేస్తారు.లోహపు పాత్రలు అందుబాటులోకి వచ్చాక మట్టి కుండల వినియోగం కాసింత తగ్గినా ఈ కుండల తయారీ పూర్తిగా అంత రించిపోలేదు. కుండల తయారీ ఖర్చు ఎక్కువే. బంకమట్టి సేకరణా కష్టమే. అన్ని చెరువుల వద్దా దొరక దది. కొందరైతే దూర ప్రాంతాల నుంచి తెప్పించు కుంటారు. కుండలు కాల్చేందుకు కట్టెలు, ఊక కొనాల్సి ఉంటుంది. కుండల్ని కాల్చుతున్నప్పుడు ఒకోసారి విరిగిపోతుంటాయి. రవాణాలో కూడా పగిలిపోతాయ. చెప్పాలంటే ఒక్కో కుండ తయారీకి 50 రూపాయల వరకూ ఖర్చు అవుతుంది. అయితే కుండల తయారీలో పెద్ద పెద్ద పెట్టుబడిదార్లు ప్రవేశించి యంత్రాల సహా యంతో మట్టితోనే రకరకాల వస్తువులను ఉత్పత్తి చేస్తు న్నారు. ఈ పరిశ్రమనే 'సిరామిక్' పరిశ్రమగా పిలుస్తు న్నారు. పెట్టుబడిదారుల ధాటికి తట్టుకోలేక గ్రామీణ కుండల తయారీదార్లు తమ వృత్తిని వదిలేసి వేరే పనులు చేసుకుంటూ జీవిసున్నారు. అక్కడకడ మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లో చక్రంపై కుండలను తయారుచేసే వృత్తిదార్లు ఇప్పుడు



కనిపిస్తారు. చాలా ముఖ్యమైన అంశం.మట్టి కుండలో వంట చేసుకుని తింటే చాల ఆరోగ్యం. అందుకే ఇప్పుడు అందరు మళ్లి మట్టి కుండల్ని వాడుతున్నారు. మట్టి కుండలో వండుకోవాలి అంటే ముందుకొన్ని టిప్స్ పాటించ వలిసిందే.. అవి ఏమిటంటే చూద్దాం. వంట కోసం అన్ని రకాలకుండలు పనికిరావు. వంట కోసం తయారు చేసిన కుండల్నికొనుక్కొవాలి. కొనుక్కున్న ఆ కుండల్ని శుభ్రం చేయడం అనేది చాలా ముఖ్యమైన అంశం. అలాగే, మట్టి కుండలో వండుకున్న ఆహారంలో మెగ్నీషియం, ఐరన్, కాల్షియం, సల్ఫర్ శాతం ఎక్కువగా ఉంటుంది. వంట చేసేటప్పుడు నూనె వాడకం కూడా తగ్గుతుంది. కుండలో ఉండే సహజమైన తేమ ఆహారాన్ని సరిగా ఉడికేలా చేస్తుంది.దీనిలో వండడానికి అవి శుభ్రం చేయడానికి కాస్త టైంపడుతుంది. అయనా కూడా మంచి ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టి మీ కుటుంబం యొక్క క్షేమం కోసం కుండలను వాడాలని గ్రామాలలో ప్రజలు అంటుంటారు. వీటిని వాడండి. కుమ్మరి వాళ్లకు ప్రభుత్వం చేయూత కల్పిస్తే ఆర్థికంగా ఎదిగి తమ వృత్తిని మెరుగుపరచుకోవడం కోసం కుమ్మరి వాళ్లను ప్రభుత్వం ప్రత్యేక నిధులతో ఆర్థిక సహాయం అందించాలని పలువురు అంటున్నారు.

## హోళీ సంబరాలు నిర్వహణ కొరకై సీఐకి వినతి



తాండూర్ టౌన్, మార్చ్ 6, (మనం న్యూస్): తాండూర్ పట్టణ పరిధిలో మంగళవారం రోజున భద్రేశ్వర్ చౌక్ లో రోహిత్ అన్న యువసేన సభ్యుల, ఆధ్వర్యంలో జరగబోయే హోలీ సంబరాల నిర్మాణ కోసమై తాండూర్ పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి కి తాండూర్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అనిల్ బాండ్ మరియు వారి మిత్ర బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సామరస్యంగా హోలీ వేడుకలను నిర్వహించుకోవాలని, సానుకూలంగా స్పందించినట్లు అనిల్ బాండ్ వారి మిత్ర బృందం సభ్యులు వివరించారు.

## రెయిన్‌బో పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కోడంగల్, మార్చి 6, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా ఎం.స్నేహ, ఎంఈఓ గా కే.స్వాతి, డిఈవోగా కే.శివరాంతో పాటు 20 మంది ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎ.చరణ్, పి.సాహితీ యాదవ్, ఈ.త్రిశాంత్ లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. రాఘవేందర్ యాదవ్, మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమాద్,అన్వర్, పార్వతి,కవిత,సన,యాదమ్మ, సాగరిక,శ్వేత,స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి మంచి స్పందన

● మున్సిపల్ లో 28 ఫిర్యాదులు
● తక్షణమే పరిష్కార చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు

తాండూర్ టౌన్, మార్చి 6, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, డి ఈ రంగనాథం, టౌన్ ప్లానింగ్ అధికారు లు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, టౌన్ ప్లానింగ్, ఆసరా పింఛన్ల పైనే ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని అధికారులు ముందే తెలపడంతో ప్రజలు ఆ సమస్యలపైనే ఫిర్యాదులు సమర్పించారు. మధ్యాహ్నం వరకు కొనసాగిన ప్రజావాణిలో మొత్తం 28 ఫిర్యాదులు అందినట్లు మేనేజర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఇందులో అత్యధికంగా ఆసరా పింఛన్లకు సంబంధించి 25 ఫిర్యాదులు అందాయని తెలిపారు. కొత్త పింఛన్లతో పాటు ఇంట్లో ఒక్కరికి అందిస్తున్న పింఛన్ విధానంలో, భర్త చనిపోతే వారి స్థానంలో భార్యకు పింఛను అందించాలని ఫిర్యాదులు చేసుకున్నారని వివరించారు. పారిశుద్యానికి సంబంధించి ఒక ఫిర్యాదు, టౌన్ ప్లానింగ్ సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. ఫిర్యాదులను సంబంధించిన శాఖలకు పంపించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్ కుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్ నిర్మాణం





ఎల్బీనగర్, మార్చి 6, (మనం న్యూస్): విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలతో తమ భవిష్యత్ నిర్మాణం చేసుకోవాలని శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం సతీష్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రీ నగర్ శ్రీ చైతన్య హై స్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అస్యన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి శ్రీ చైతన్య యజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల సైన్స్ మోడల్స్ ను కిడ్నీ నిర్మాణము ఊపిరితిత్తుల నిర్మాణం, వాటర్ సైకిల్ దంత నిర్మాణం, రక్త పరీక్షల నమూనా మొదలైన అంశాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య గాయత్రి నగర్ ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టు చక్కగా చేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డీన్ ప్రవీణ్ అకాడమీ కోఆర్డినేటర్ రఘువంశి, ఆర్ ఐ రవీందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి గాయత్రీ నగర్ డీన్ వెంకటేష్ , ఏవో భాస్కర్, పి ఈ టి కరుణాకర్, ప్రైమరీ ఇంచార్జ్ అతియా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రామకృష్ణను సన్మానించిన పోలీస్ అధికారులు

● ఓ నిండు ప్రాణం కాపాడిన పోలీస్ కానిస్టేబుల్

తాండూర్, మార్చి 6, మనం న్యూస్: తాండూర్ పట్టణంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రామకృష్ణకు ప్రశంశాలతో వెల్లువెత్తుతుంది. పోలీసు భాసులు డి.ఎస్.పి శేఖర్ గౌడ్, పట్టణ సీఐ రాజేందర్ రెడ్డిలు కానిస్టేబుల్ రామకృష్ణను శాలువ పూలమాలతో సన్మానించి అభినందిం చారు. అపస్మారకా స్థితిలో పడి ఉన్న ఓ నిండు ప్రాణాన్ని కాపాడి అంద రికీ ఆదర్శంగా నిలిచాడు ఆ కానిస్టేబుల్. తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ ఆదివారం మధ్యాహ్నం సమయంలో కానిస్టేబుల్ రామకృష్ణ నివాసం ఉండే కాలనీ లోని ఓ ఇంటిలో కాపాడండి కాపాడండి అనే అరుపులు వినబడు తుండ గా అక్కడికి చేరుకున్న రామకృష్ణ వెళ్లి చూడగా నాగేష్ అనే వ్యక్తి గుండె నొప్పి రావడంతో కుప్పకూలిపోయి పడి ఉండటాన్ని గమ నించాడు. ఏమాత్రం భయపడకుండా ప్రథమ చికిత్స అందించే విధానం ఆయన కు బలాన్ని చేకూర్చింది. వెంబడే అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తికి ప్రథమంగా సిపిఆర్ ను చేసి అక్కడి నుండి స్థానిక ఆసుపత్రికి తరలించే విధంగా సూచనలు చేశారు. గుండెపోటుతో అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తికి ప్రథమంగా సిపిఆర్ చేయడం వల్ల నగేష్ అనే వ్యక్తి ప్రాణా పాయం నుండి బయటపడడం జరిగిందని సీఐ రాజేందర్రెడ్డి, డి.ఎస్.పి శేఖర్ గౌడ్ వెల్లడించారు. జరిగిన ఘటన తెలుసుకున్న



పోలీసు అధికా రులు హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణను సన్మానించి అభినందించారు. కాని స్టేబుల్ రామకృష్ణను ఆదర్శంగా తీసుకొని సిపిఆర్ యొక్క విధానాన్ని తెలుసుకొని అకస్మాత్తుగా పడిపోవడం హార్ట్ ఎటాక్ సంభవించడం లాంటివి జరిగినప్పుడు ప్రతి ఒక్కరు కూడా సమయస్ఫూర్తితో ప్రథమంగా సిపిఆర్ ను చేసి హాస్పిటల్ కి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు తరిగొపుల విద్యార్థుల ఎంపిక

వికారాబాద్ /ధారూర్, మార్చి 6, మనం న్యూస్: ఆదివారం రోజున ఉప్పల్ లో జరిగిన పస్ట్ సీనియర్ జూనియర్ తెలంగాణ స్టేట్ లీగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న తరిగొపుల పాఠశాల విద్యార్థులు ఫైనల్ మ్యాచ్ వరకు ఉత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థానంలో నిలవడం జరిగింది. విద్యార్థులను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో నిర్వహించినటు వంటి క్రీడాకారుల సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనటువంటి బి.చరణ్ రెడ్డి,వి.వీరేందర్, ఎం.స్వప్నప్రియ,పి.అర్చన లను అభినందించారు. తమ పాఠశాల నుంచి జాతీయస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపికైనందున సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు హెచ్.సూర్యప్రకాష్ విద్యార్థులను రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పాల్గొనేందుకు కృషి చేయడమే లక్ష్యంగా



పనిచేస్తానని,జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనటువంటి విద్యార్థులు ఈనెల 27వ తేదీన రాజస్థాన్లో జరగబోతున్నటువంటి జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొంటారు అని తెలిపారు. ఈ సందర్భంగా, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం తన గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యాన్ని మెరుగుపరచండి

తాండూర్ టౌన్, మార్చి 6, (మనం న్యూస్): తాండూర్ మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెం.6లో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని ఆరో వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ బోయర్ రవి కోరారు. సోమవారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు. వార్డ్ నెంబర్ 6లో పారిశుధ్య వ్యవస్థ అసవ్యస్తంగా మారిందని, దోమల బెడద అధికంగా ఉందన్నారు. దీంతో వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా మిషన్ భగీరథ వ్యవస్థలో సమస్యలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా నల్ల కలెక్షన్లు, తాగునీటి అంతరాయం ఇబ్బందులను పరిష్కరించాలని ఫిర్యాదులో కోరారు. తదనంతరం ఈ యొక్క సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తెలిపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్టు కౌన్సెలర్ రవి తెలిపారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు.

# మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## అసభ్య పదజాలంతో దూషించిన సోమిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

● బిల్ కలెక్టర్ సత్యనారాయణ



ఎల్బీ నగర్, మార్చి 6, (మనం న్యూస్): ఎల్బీ నగర్ జీ హెచ్ ఎం సీ సర్కిల్ 5 సరూర్ నగర్ పరిధిలోని మార్గదర్శి కాలనీ లో బకాయి ఉన్న ఇంటిపన్ను చెల్లించాలని కోరిన బిల్ కలెక్టర్ జి సత్యనారాయణ పై సోమిరెడ్డి అనే వ్యక్తి అసభ్య పదజాలంతో దూషించడం తో పాటు ఒక పోలీసు ఉన్నతాధికారి పేరు చెబుతూ బెదిరింపులకు దిగాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చైతన్యపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఎలాంటి హాని జరిగినా సోమిరెడ్డి దే బాధ్యత అని తెలిపారు. పిర్యాదు ఇచ్చిన వారి లో బి ఎం ఈ యు ప్రెసిడెంట్ శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అష్రఫ్, నంద కిషోర్, బి ఎం ఎస్ ప్రసిడెంట్ రాజేశ్వర్, ఎల్బీనగర్ జోన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, జనరల్ సెక్రటరీ శంకర్, బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్స్పెక్టర్లు యూని యన్ సభ్యులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంట్ సభ్యత్వాని రద్దు చేయాలి

● బీసీ నేతల డిమాండ్



ఎల్బీనగర్, మార్చి 6, (మనం న్యూస్): డాక్టర్ చెరుకు సుధాకర్ను చంపేస్తానని బెదిరించిన భోనగిరిపార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని పలువురు బీసీ నేతలు డిమాండ్ చేశారు డాక్టర్ చెరుకు సుధాకర్ చంపేస్తానని బెదిరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు ఉదయం ఎల్బినగర్ లోని మహాత్మా పూలే విగ్రహం వద్ద పలువురు బీసీ నేతలు నల్ల బడ్జ్ లు.ప్లకార్డు లు ధరించి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీలకు రక్షణ లేకుండా పోయిందని తక్షణమే డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ కు జెడ్ ప్లస్ కేటగిరి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కోమటి రెడ్డి వెంకటరెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించి పార్టీ నుంచి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. దాదాపు 50 మంది నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ ఉద్యమకారుడు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు. శ్రీధర్ గౌడ్ .కే. వి. గౌడ్ జనగాం వెంకటేష్ గౌడ్ , ఘోర శ్యాంసుందర్..బొంగు ప్రసాద్ వెంకటేష్ గౌడ్ .కొండల్ గౌడ్ నకిరేకంటే శ్రీనివాస్ గౌడ్ దుర్గయ్య గౌడ్ రామకోటి ముదిరాజ్ .బాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## 76 ఏళ్ల వయసు గల వ్యక్తికి అరుదైన పంటి శస్త్ర చికిత్స



ఎల్బీనగర్, మార్చి 6, (మనం న్యూస్): ఒక్కరోజు వ్యవధిలోనే ఇంప్లాంట్స్ , ఫిక్సిడ్ పళ్లు పెట్టి సాధ్యం కాని పనిని సుసాధ్యం చేసారు హైదరాబాద్ స్మైల్సి డెంటల్ హాస్పిటల్ వైద్యులు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ స్మైల్సి ఎండి డాక్టర్ దిలీప్ కుమార్,ఎండీ డాక్టర్ దీపికా, డాక్టర్ వివేక్ గౌర్ లు మాట్లాడుతూ 76 ఏళ్ల వయసు గల వ్యక్తి కి డాక్టర్ల కఠోర శ్రమతో అసాధ్యం కానీ పనిని సుసాధ్యం చేశాం అని తెలిపారు. డెంటల్ ఇంప్లాంట్ చేశాక సాధారణంగా మూడు నెలల సమయం పడుతుంది కానీ 24 గంటల వ్యవధిలోనే డెంటల్ ఇంప్లాంట్స్,ఫిక్సిడ్ పళ్ళు పెట్టే ఘనత మాత్రమే సుసాధ్యం చేశాం అని అన్నారు. కోవిడ్ సమయంలో వచ్చిన బ్లాక్ ఫంగస్ వల్ల పళ్ళు కోల్పోయిన 32ఏళ్ల వరుణ్ కి కేవలం 24గంటల్లో ఫిక్సిడ్ పళ్ళు అమర్చారు. హైదరాబాద్ స్మైల్సి మాట్లాడుతూ ఎటువంటి పళ్ళ సమస్యలకైనా తమ వద్ద అత్యాధునిక సదుపాయాలతో కూడిన ట్రీట్మెంట్ అందిస్తున్నామని మా దగ్గర ట్రీట్మెంట్ తీసుకున్న వారు హ్యాపీ గా ఎలాంటి ఆహారమైన తీసుకోవచ్చు అని చెప్పారు. మాకు పంజాగుట్ట, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీలో బ్రాంచులు ఉన్నాయని వారు తెలిపారు.

## అష్టలక్ష్మి దేవాలయం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం



ఎల్బీనగర్, మార్చి 6, (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీ అష్టలక్ష్మి దేవాలయం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అష్టలక్ష్మి దేవాలయం ఫౌండర్ చైర్మన్ గౌరీశెట్టి చంద్ర శేఖర్ గుప్తా సమక్షంలో సోమవారం సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు బొగ్గారపు దయానంద్ గుప్తా, అక్షయ ట్రస్ట్ సెక్రటరీ మద్యాం సుధాకర్ గుప్తా, మాజీ చైర్మన్ దామోదర్ గుప్తా లు హాజరయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులుగా చైర్మెన్ సోమా సురేష్, కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య గుప్తా, వైస్ చైర్మన్ నగమల్ల శ్రావణ్, సెక్రటరీలు వనం యాదయ్య, దాచేపల్లి శ్రీనివాస్, పొద్దుటూరి నరసింహా రావు, ప్రత్యేక ఆహ్వానితులు సభ్యులుగా చిలుక ఉపేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉమాపతి రావు లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు.

# నల్గొండ
## సూర్యాపేట-యాదాద్రి

## బీరప్ప స్వామి కల్యాణంలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి



బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ సురకంటి సతిరెడ్డి, ఎంపీటీసీ సత్యమణి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి
### బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్



బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) : అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. మహిళలు కేవలం కుటుంబ భాద్యతలకే పరిమితం కాకుండా కుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య భారిన పడ్డ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ




బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) : అనారోగ్య భారిన పడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ అన్నారు. మండలంలోని భట్టుగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల శ్వేతకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. ఒక లక్షా 7వేల చెక్కును స్థానిక సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డితో కలిసి సోమవారం భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలి తండ్రి జంగయ్య మాట్లాడుతూ.. తన కూతురు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన సొంత డబ్బులు అందించడంతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ కు సహకరిండం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల పాండు, జొన్నవాడ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) : మండలంలోని భట్టుగూడెం గ్రామంలో గల ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు చౌటుప్పల్ పరిధిలోని దివీస్ లాబరేటరీ పరిశ్రమ ఆధ్వర్యంలో అందజేసిన స్టీల్ వాటర్ బాటిల్స్ ను సోమవారం ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం మనఊరు -మనబడి కార్యక్రమంలో బాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగు తున్న పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న దేవరకొండ ఆపద్బాంధవుడు, పీసీసీ సభ్యులు నేనావత్ కిషన్ నాయక్



పెద్దఅడిశర్లపల్లి, మార్చి 6 (మనం న్యూస్) : రంగారెడిగూడెం గ్రామానికి చెందిన వదిరెడ్డి కీర్తన తండ్రి మల్లారెడ్డి ఇటీవల రోడ్డు యాక్సిడెంట్ లో గాయాలై హాస్పిటల్లో చికిత్స పొందుతున్నటువంటి కీర్తన విషయాన్ని స్థానికుల ద్వారా ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని వాళ్ల కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చేపి హాస్పిటల్ ఖర్చులకు రూ.30,000 చెక్కును ఆర్థిక సహాయంగా కీర్తన తండ్రికి ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్న దేవరకొండ యువ నాయకులు,పీసీసీ సభ్యులు మరియు జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ గారు,ఈ కార్యక్రమంలో అంకురి నరసింహ, మధుకర్ రెడ్డి, చిత్రం రమేష్ పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- క్రీడల వలన మానసిక వికాసం శారీరక దృఢత్వం**

**-గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఆట స్థలం ఏర్పాటు**

**- దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 6 (మనం న్యూస్) : గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పట్టణాలకు,ఊరికో ఆట స్థలాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని దేవరకొండ శాసన సభ్యులు అన్నారు.సోమవారం పిఏపల్లి మండలం ఘణపురం గ్రామంలో గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా మైదానం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... గ్రౌండ్లో రకాల క్రీడలకు కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. క్రీడల వలన శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఈ క్రీడా మైదానాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేలుగురి వల్లపు రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,స్థానిక సర్పంచ్ తోటకురి పరమేష్,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,బోడ్డుపల్లి మహేందర్,సుధాకర్ రెడ్డి,ఎర్ర యాదగిరి, కర్ణయ్య,స్వామి నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## పనామాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ట్రైకార్ చైర్మన్



త్రిపురారం, మార్చి 6 (మనం న్యూస్) : నిన్న సాయంత్రం పెద్దవూర మండలం చింతపల్లి స్టేజి వద్ద ఆటోలో ప్రయాణిస్తున్న త్రిపురారం మండలం లక్ప్తి తండాకు వాసులు మల్లేపల్లి సంతకు వెళ్లి వస్తుంటే ఆటోను లారీ ఢీకొనడం జరిగింది ఆటోలో ప్రయాణిస్తున్న త్రిపురారం మండలం నడిమి తండా సత్యం పహడ్ తండా గ్రామ వాస్తవ్యురాలు దనావత్ పనామాలి భర్త స్వాము, వస్రం తండా/లక్పతి తండా గ్రామ వాస్తవ్యుడు ధనావత్ కోట యాక్సిడెంట్లో దుర్మరణం చెందినారు.. విషయం తెలుసుకొని నాగార్జునసాగర్ కమల నెహ్రూ హాస్పిటల్ వద్దకు వెళ్లి ఆ కుటుంబ సభ్యులు పరామర్శిస్తున్న తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శ్రీ ఇస్లా వత్ రాంచందర్ నాయక్. వారితోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న క్షతగాత్రులను పరామర్శించారు..
వారి వెంట నిడమానూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ త్రిపురారం మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, త్రిపురారం జడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్, సత్యం పహడ్ తండా సర్పంచ్ లావుడి సేవనాయక్ తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్



మునుగోడు, మార్చి 6 (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు.సోమవారం మండలంలోని చల్మెడ గ్రామం లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను వెంటనే ఇస్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.గ్రామ సర్పంచ్ కర్నాటి మహేశ్వరి ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యులు పగిళ్ల అలివేలు సతీష్ లకు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుమలత రెడ్డి, డాక్టర్, పంచాయతీ కార్యదర్శి, ఎంఎస్ సిసి పాలకూరి అంజయ్య, గ్రామస్తులు పగిళ్ల శ్రీరాములు, మద్ది శంకర్, గాదపాక సుధాకర్, వనం అశోక్, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ కాల్వలకు తక్షణమే నీటి విడుదల చేయాలి



త్రిపురారం, మార్చి 6 (మనం న్యూస్) : వరి పొలాలు పొట్ట దశలో ఉండగా నీటి విడుదల ఆన్ ఎండ్ ఆఫ్ పద్ధతిలో ఇవ్వడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని తక్షణమే మేజర్ కాల్వలకు నీటి విడుదల చేయాలని త్రిపురారం రైతులు ఎన్ ఎస్పీ కార్యాలయం కు వెళ్లి అధికారులకు పరిస్థితి ని వివరిస్తున్న రైతులు పీ బీ శీను, రవి, శీను, పండు, తదితరాలు ఉన్నారు.

## గౌతంరావును పరామర్శించిన ఎమ్మెల్యే గాదరి



తిరుమలగిరి మార్చి 06 మనం న్యూస్: మండల పరిధిలోని తొండ గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు నెమరుగొమ్ముల గౌతంరావును స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్కూమార్ సోమవారం పరామర్శించారు. ఇటివల గౌతం మాతృమూర్తి నెమరుగొమ్ముల శారద మృతి చెందటంతో, దశదిన కర్మకార్యక్రమంలో భాగంగా నివాసానికి వెళ్లి మృతురాలి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయనవెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంకెనేపల్లి రఘునందన్రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్కుమార్, కల్లెట్ల పల్లి శోభన్బాబు, రాంబాబు తదితరులు పాల్గోన్నారు.

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి పరామర్శ**

మండల పరిధిలోని తొండ గ్రామానికి చెందిన బాజాపా రాష్ట్ర నాయకులు నెమరుగొమ్ముల గౌతమ్ మాతృమూర్తి శారద ఇటివల మృతి చెందటంతో సోమవారం నిర్వహించిన దశదిన కర్మకు కేంద్ర హోం శాఖ సహయ మంత్రి కిషన్రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్రావు, కడియం వెంకటయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి
### ఎంపీపీ భగవాన్ నాయక్



నల్లగొండ, మార్చి 6 (మనం న్యూస్) : నేతాపురం,మేగ్యా తండా గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమము సోమవారం ప్రారంభించడం జరిగింది. నేతాపురం గ్రామంలో తిరుమలగిరి ఎంపీపీ భగవాన్ నాయక్ గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి స్పష్టమైన కంటి చూపు అందించాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు అందుబాటులో కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి అద్దాలు, మందులు మరియు శస్త్ర చికిత్స చేసేందుకు ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో రావడం అభినందనీయమని మాట్లాడారు.. ఈ కార్యక్రమమును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని ఆయన మాట్లాడారు. మరియు మెగ్యా తండా గ్రామంలో సర్పంచ్ కేతావత్ సాజి భిక్షు నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేతాపురం సర్పంచ్ బాసిరెడ్డి కుమారి వెంకట్ రెడ్డి. ఎంపీటీసీ బాసిరెడ్డి భార్గవి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ కాశయ్య కార్యదర్శి రామకృష్ణ సబ్ ఏఎన్ఎం సెంటర్ కే సరిత, స్వరూప ,సోమయ్య మరి ఆరోగ్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

## పిల్లలు హోలీ ఆడేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి**



బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) : పిల్లలు హోలీ ఆడేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రసాయనాలతో కూడిన హానికరమైన రంగులతో కాకుండా సాధారణమైన సహజసిద్ధమైన రంగులు, నీటితోనే అట్టహాసంగా పండుగను నిర్వహించుకోవాలని జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆమె హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని సుఖ సంతోషాలు, శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



పాలకీడు/గరిడేపల్లి, మార్చి6, మనం న్యూస్: మండల అభివృద్ధికి ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో సోమవారం మండల కేంద్రంలో రూ. 8లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను గ్రామసర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మిజితేందర్రెడ్డితో కలిసి ఎంపీపీ భూక్య గోపాల్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్న ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెట్టెతండా సర్పంచ్ మాలోత్ మోతీలాల్నాయక్, ఎంపీటీసీ మీసాల ఉపేందర్,గ్రామకార్యదర్శి జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.
గరిడేపల్లిలో.... మండల పరిదిలోని కట్టవారిగూడెం గ్రామంలో ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 5లక్షల ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు పనులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్రెడ్డి, ఎంపీటీసీ సందీప్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల అపర్ణ, ఉపసర్పంచ్ గందె ఉపేందర్రావు, నాయకులు వినోద, కోటేశ్వర్రావు, ఉమ, వెంకటేశ్వర్లు, సత్యమయ్య, వెంకటయ్య, అప్పయ్య, శ్రీనివాస్రావులు పాల్గొన్నారు.

## అలరించిన సత్యహరిచంద్ర నాటకం



గరిడేపల్లి,మార్చి6,మనంన్యూస్: మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి రంగస్థల కళాకారుల చే నిర్వహించిన సత్యహరిచంద్ర నాటక ప్రదర్శన అహుతులను అలరించింది. ఈ ప్రదర్శనలో అడవి సీను, వారణసిసీను, కాటి సీను దృశ్యాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. గ్రామపెద్దలు కళాకారులను పూలమాల, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గుండు వెంకటేశ్వర్లు, షేక్. ముస్తాఫా, సైదా, హుస్సేన్, గండు సైదులు, యోగానందరెడ్డి, జానీమీయా, విజయరాణి, రామ్చరణ్, శివరాంనాయక్, అశ్వీని, కోటేశ్వర్రావు, విజయ, రాణి, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకే షీ టీమ్స్



పాలకీడు,మార్చి6,మనంన్యూస్: మహిళల రక్షణకే షీ టీమ్స్ పనిచేస్తాయని ఎస్ఐ సైదులు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినివిద్యార్థులకు సైబర్నేరాలు, మహిళల, పిల్లల భద్రత, మానవఅక్రమ రవాణ అంశాలపై పోలీస్ కళాబృంధం షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ... విద్యార్థులు చేడు వేసనాలకు దూరంగా ఉండాని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. అపరిచిత వ్యక్తులు, అనుమానస్పధ సంఘటనలు మీ దృష్టికి వస్తే 100కు డైల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, పాఠశాల హెచ్ఎం.బాలు, సిబ్బంది శివరాం, వెంకటేశ్వర్లు, ప్రేమ్కుమార్, రవి, జానీపాషా, కళాకారులు ఎల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, కృష్ణ, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరపతమ్మ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు
### బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



చింతలపాలెం,మార్చి6,మనంన్యూస్: మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. తెల్లవారు జామున వేధపండితుల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి పంచామృతాభిషేకాలు ఘనపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం, రాష్ట్ర స్థాయి ఎద్దుల పంద్యాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తిరుపతమ్మ చల్లటి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు పలు సూచనలు

**మంథని ప్రాంతం సరస్వతి నిలయంగా మారాలి**
**చదువు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలి**
**ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



మంథని,మార్చి 06 మనం న్యూస్ : మంథని పట్టణంలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్‌లో మన ఊరు మన కోచింగ్ సెంటర్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్స్ కోచింగ్ లో ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల ఈవెంట్స్ క్వాలిపై అయ్యి మైన్స్ ఎగ్జామ్ కోసం సిద్ధంగా ఉన్న అభ్యర్థులకు పీజేఆర్ జనార్ధన్ రెడ్డి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం నృసింహ శివకిరణ్ గార్డెన్‌లో క్వాలిపై అయిన అభ్యర్థులకు సలహాలు,సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు గ్రాండ్ టెస్ట్ మోడల్ పేపర్ స్టూడెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌కు పోలేని వాళ్ళు,ఆర్థిక స్థోమత,సౌకర్యాలు లేని వాళ్ళ కోసం సుమారు వెయ్యి మందికి ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కొద్ది రోజుల్లో మంథని ప్రజలకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని దీనికి సంబంధించిన సాఫ్ట్ వేర్ రెడీ అవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పనికి రాని మాటలు పట్టించుకోకుండా ,లక్ష్యంతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మంథని ప్రాంతం సరస్వతి నిలయంగా మారాలన్నారు. చదువు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని మంచి,చెడు తెలుసుకోని స్వశక్తితో జీవించవచ్చునని తెలిపారు. ఏ రాజకీయాలు అవసరం లేదని మన లక్ష్యం చదువు,ఉద్యోగం సాధించాలనే ఆలోచనతో ముందుకు వెళ్ళాలని మంథని ఎమ్మెల్యే దుద్దుల శ్రీధర్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఎస్సీ సెల్,మైనార్టీ సెల్;బీసీ సెల్,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ**



పెద్దపల్లి, మార్చి06(మనం ప్రతినిధి): ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల సమస్యలను తెలుసుకొని (44)అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబందిత శాఖలను సత్వరమే పరిష్కరించా లన్నారు. ప్రజల వద్దనుండి స్వీకరించిన ఆర్జీలను అత్యంత ప్రాధాన్యత నిచ్చి సత్వరమే పరిష్కరించాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని ఆదేశాలు జారీచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామిని దర్శించుకున్న జేఎస్ఆర్



చిగురుమామిడి-మార్చి06(మనం న్యూస్): మండలంలోని గాగిరెడ్డి పల్లె గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే యాలాల మల్లన్నస్వామి వారిని బిజెపి పార్టీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి (జేఎస్ఆర్) సోమవారం దర్శించుకున్నారు. ఈ సం దర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ యాలాల మల్లన్నస్వామి వారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ,స్వా మివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ,పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం యాదవ సంఘం సభ్యులు ,టీమ్ సభ్యులు సురేందర్‌రెడ్డి ని శాలువాతో సన్మానించారు.

## పార్ట్ టైం టీచర్లకు న్యాయం చేయండి

**- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేత**



మంథని,మార్చి 06 మనం న్యూస్ : పార్ట్ టైం టీచర్లకు న్యాయం చేయాలని,ఏఐసీసీ కార్యదర్శి,మాజీ మంత్రి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు పెద్దపల్లి జిల్లా పార్ట్ టైం టీచర్ల యూనియన్ అధ్యక్షుడు పున్నం అధ్యక్షతన సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఎన్నో సంవత్సరాలుగా వివిధ గురుకులాల్లో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్నా టీచర్ల సేవలను గుర్తించి వారి ఉద్యోగానికి భద్రత కల్పించాలన్నారు. వారి పనికి తగిన వేతనం చూకూరేలా న్యాయం చేయమని ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ టైం టీచర్లు సురేష్,నరసింహులు ,లింగయ్య, రాజేష్,సంతోష్‌కుమార్,రవీందర్‌లు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు




చిగురుమామిడి-మార్చి 06(మనం న్యూస్): మండలంలోని నవాబుపేట క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో రైతులకు వరి పంటలో సస్యరక్షణ చర్యలు, తెగుళ్ళు, చీడపీడల నివారణ తదితర అంశాలపై మండల వ్యవసాయ అధికారి కే.రంజిత్ కుమార్ సోమవారం రైతులకు అవగాన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థతు లకనుగుణంగా వరి పంటలో అగ్గి తెగులు ఆశించి నష్టాన్ని కలిగిస్తుందని వివరిం చారు. పంటకు ఆశించిన తెగుళ్ల మొదటగా గోదుమరంగు మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకు మొత్తం విస్తరించి ఆకులు ఎండిపోయి పొలం మాడిపోయినట్లుగా కనిపిస్తుందని, దీనిని మొదటి దశలో గుర్తించకపోతే క్రమేనా కనుపులపై ,వరిగింజలపైఆశించి అపార నష్టాన్ని కలుగజే స్తుందని తెలిపారు. దీన్ని నివారిం చడానికిఒక ఎకరాకు 120 గ్రా॥ట్రైసైక్లోజల్ లేదా 320ఎంఎల్ ఐసోప్రోతయలిన్ మందులు పిచికారి చేసుకోవాలని సూచిం చారు. ఈ దశలో బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు సోకి పైరుమొత్తం పసుపు రంగుకు మారే అవకాశం ఉందని, దీనిని గమనించినట్లయితే 3గ్రా॥లు ప్లాంటో మైసిన్అనేమందును పిచికారి చేసుకోవచ్చా న్నారు. వరిపై మొగిపురుగుఉధృతి గమనించినట్లయితే క్లోరాంత్రానిలిప్రోలు నే మందును 60గ్రా॥లు ఒక ఎకారకుపిచికారి చేసుకోవాలని సూచించారు. అనం తరం పద్మపాణి స్వచ్ఛంద సంస్థ వారిఆధ్వర్యంలో రైతులకు తడి,పొడి పద్ధతిలో వరి పంట సాగు గూర్చి వివరించారు. ఈ పద్ధతిలో వరి సాగు చేయడం ద్వారా వేరువ్యవస్థకు గాలి,వెలుతురు సక్రంగా తగిలి పంట ఏపుగా పెరుగుతుందని, భూమిలోనిపోషకా లను సక్రమంగా వినియోగించుకుంటుందని, నీటి ఎద్దడి సమ స్యలను కూడా అధిగమించవచ్చని తెలిపారు.పొలాల నుండి వాతావరణ కాలు ష్యానికి కారకమైన మీథేన్ వాయువు యొక్క విడుదలను ఈపద్ధతి ద్వారా నియంత్రించవచ్చనిఅన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,మండల రైతుబంధు కో ఆర్డినేటర్ పెనుకుల తిరుపతి ,గ్రామ రైతుబంధు సమితికో ఆర్డినేట ర్ కాంతాల అజేందర్‌రెడ్డి, కొండాపూర్ గ్రామ కోర్డినేటర్ నర్రరాజేశ్వర్‌రెడ్డి, మండల సభ్యులు హనుమండ్ల సత్యానారాయణ, సింగిల్‌విండో డైరెక్టర్లు కూతురు రవీందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్,స్వచ్ఛందసంస్థక్లస్టర్ కోఆర్డినేటర్ మధుకర్‌రెడ్డి ,ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ టెక్ ఎక్స్పో

**ముందు వరుసలో నిలిచిన వారికీ నగదు బహుమతి ప్రధానం**




సుల్తానాబాద్,మార్చి 06 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో సైన్స్ ఎక్స్పోను పాఠశాల కరెస్పాండెంట్ ఫాదర్ తుమ్మ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్,వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగోనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం అని వివరించారు. భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఆ తేదిని జాతీయసైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ జాతీయ సైన్స్‌డే ను పురస్కరించుకొని ఆ రోజు నుండి విద్యార్థులు తమలోని ప్రతిభను చాటుకుంటూ చిన్నారి చేతులతో స్వయంగా ఆలోచించి తయారు చేసిన పలురకాల నమూనాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారని సంతోషం వ్యక్తం చేశారు. వారి ప్రతిభను గుర్తించి వారికి బహుమతులతో పాటు ప్రశంస పత్రం,మెమెంటో లను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ప్రారంభానికి ముందుగా పిల్లల తల్లిదండ్రులైన ఎన్.శ్రీనివాస్,ఎన్ మహాలక్ష్మీ,మన్జూర్,కే.శ్రీనివాస్‌ల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి పిల్లలను ఆశీర్వదించి ప్రారంభించారు. ఎక్స్పోలో చిన్నారులు ప్రదర్శించిన నమూనాలతో ప్రత్యేకత సంతరించుకున్న వాటిని గుర్తించి ముందు వరుసలో నిలిచిన వాటికీ బహుమతులను అందజేశారు. విజేతలను ఎన్నుకునే న్యాయ నిర్ణేతలుగా పెద్దపల్లి సెయింట్ ఆన్స్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ ప్రేమలత,అప్పన్నపేటకి చెందిన డాక్టర్ పోయ్ రీనాలు వ్యవహరించి విజేతలను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఫాదర్ టి.జె అశోక్‌రెడ్డి, అసిస్టెంట్ ఫాధర్ ప్రభాకర్‌రెడ్డి,ఉపాధ్యాయులు సంపత్, సతీస్, కమలాకర్, ప్రవీణ్, రాకేష్ ,హరీష్, సురేష్, టి.సంజయ్,మాలిక్,సిస్టర్స్ ఫ్లోరా,మరియా,రషీదా,జవేరా షరీన్,నీరజ, మల్లేశ్వరి, హెలన్, అనూష,శారధ,ఉమా,రజిత,అంజురాని,సరోజన,శిరీష,స్వప్న,నందిని,రజిత,అనిత,అర్చన,సరిత,స్వప్నలతో పాటు శైలజ, సర,రాధా, అనిల్, అభి,సంపత్,సాగర్,తాళ రమేష్,రమేష్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వములోనే కళాకారులకు గుర్తింపు



వీణవంక-మార్చి 06(మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వములోనే కళాకారులకు గుర్తింపువచ్చిందని ఎంపీపీ ముసిపట్లరేణుక తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో గత ఐదు రోజులుగా గ్రామానికి చెందిన కళాకారులచే చిరుతల రామాయణం కొనసాగుతుంది.గత ఆదివారం సాయంత్రం ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అందజేసిన మెమోంటోలు,శాలువాలతో స్థానిక ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, ఎస్సై శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి లు కళాకాలరును ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కళాకారుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి చైర్మన్ ను నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని కళాకారులు ముందుకు వచ్చి మంచిని గ్రహించి చెడు వదిలేయాలనే సంకల్పంతో రామాయణ ఘట్టాలను గ్రామస్తులకు నాటకాల రూపంలో పెద్ద ఎత్తున ప్రదర్శించిన కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొమురయ్య, కాంతాలరాజిరెడ్డి, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో హోలీ సంబురాలు




కరీంనగర్ కలెక్టరేట్, మార్చి06 (మనం న్యూస్): స్థానిక నగరంలోని పారమిత లర్నర్స్ ఉన్నత పాఠశాలలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులందరూ ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలతో,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. హోలీ పండుగ ప్రాముఖ్య తను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఎలాంటి కెమికల్స్ లేకుండా ప్రకృతి సిద్ధంగా తయారైనటువంటి రంగులతో హోలీ పండుగ ఆడాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు విద్యార్థులకు, తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయులకు మిత్రులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు ,వి .యు. ఎం. ప్రసాద్,వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, ఉపాధ్యాయులు జి.నాగరాజు, సుభాష్ ,గోలి సుధాకర్,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## జీఎం ఎక్స్ ప్లోజీవ్ సేవలు గణనీయం

**ఎస్ఓటూ జీఎం రఘుపతి**



రామగిరి, మార్చి 06 మనం న్యూస్ : జీఎం (ఎక్స్ప్లోరేషన్) ఎల్.వి సూర్యనారాయణ సేవలు ఘణనీయమని ఆర్జీ-3 ఎస్ఓటూ జీఎం గుంజపడుగు రఘుపతి అన్నారు. సోమవారం బదిలీపై కొత్తగూడెం కార్పొరేట్ జీఎం (సిఎంసి)గా బదిలీపై వెళ్తున్నా సందర్భాంగా ఎస్ఎంఎస్ ప్లాంట్ పీఓ రమేష్,మేనేజర్ శార్వనన్,ఇతర అధికారులు,కాంట్రాక్టర్ వర్గీస్ శ్రీనివాస్‌రావు ఇతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రస్థాయి వ్యాల్యూస్ ఒలింపియాడ్‌లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ




**మానవ జీవితంలో విలువలు**
**విద్యార్థి దశనుంచే అలవర్చు కోవాలి**
**గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్**

పెద్దపల్లి, మార్చి06(మనం ప్రతినిధి): మానవ జీవితంలో విలువలు అత్యావశ్యకం అని, వాటిని విద్యార్థీ దశ నుంచే అలవర్చుకో వాలని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్ రాష్ట్ర స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన జీవిత విలువల ఒలింపియాడ్‌లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థీనీ విద్యార్థులు బద్దిపల్లి చైతన్య 10వ, తరగతి, కట్కూరి శృతిప్రియ 6వ, కన్సోలేషన్ బహుమతులు సాధించారు. కె.కార్తీక్,బి. అద్వైత్ కృష్ణ 5వ, పి.సహస్ర, ఎన్.నిహారిక, ఎం.శ్రీమహాలక్ష్మి, జె.సాత్విక, కె.శశిధర్, 6వ, జె.సాహితీప్రియ,జి,శ్రీచరణ్, పి.హన్విత 7వ, పి.వర్షిని,కె.శ్రావణి,ఆర్ అశ్విత 9వ, కె.రుత్విక్, సిహెచ్ హరిణి 10వ, లకు పద్మభూషణ్ డా. విజయ భట్కర్, ఇస్కాన్ హైదరాబాద్ బాధ్యులు జయపతాక స్వామి ద్వారా ధృవీకరించబడిన ప్రశంసా పత్రాలను విద్యార్థీనీ విద్యార్థులను గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అందజేసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థీ దశ నుంచే అలవ ర్చుకునేలా ప్రోత్సహించాలనే ఆలోచనతో ఈజీవిత విలువల ఒలింపియాడ్ రాసేలా విద్యార్థులను సమాయత్తం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో క రస్పాండెంట్ రజనీశ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్‌లతో పాటు పాల్గొన్నారు.

## కరీంనగర్ — పెద్దపల్లి

## బిఆర్ఎస్, బిజెపిలు రెండు తోడు దొంగలే

**: ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి**



కరీంనగర్, మార్చి 6 (మనం న్యూస్): బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు తోడు దొంగలే అని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి ఒక ప్రనటనలో ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ప్రజల కడుపు కొడుతూ ఆదానికి దోచి పెడుతుంటే, రాష్ట్రంలోని బిజెపి నాయకులు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వ సహకారంతోనే ఆదానీ లక్షల కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. గతంలో అప్పుల పాలై ఉన్న ఆదానికి ఒక్కసారిగా ఎనిమిది సంవత్సరాల్లో లక్షల కోట్ల ఆదాయం బిజెపి కారణంగానే సమకూరిందని ఆరోపించారు. ఆదాని వల్ల ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడిన నేపథ్యంలో ఆయన పాస్ పోర్టును సీజ్ చేయాలని జోజిరెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి వ్యతిరేక వ్యక్తులు, సంస్థలపై ఇడి, సిబిఐ దాడులు చేయించే కేంద్ర ప్రభుత్వం, ఆదాని వ్యవహారంలో ఎందుకు మౌనంగా ఉంటోందని ప్రశ్నించారు. ఆదానికి దోచి పెట్టడానికి గ్యాస్ ధరలు, పెట్రోల్, డిజిల్ ధరలు, బస్ చార్జీలు, కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నీతి, నిజాయితి ఉంటే కేంద్ర ప్రభుత్వం ఎంక్వైరి చేసి శ్వేత పత్రం విడుదల చేయాలని అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్,పెట్రోల్,డిజిల్,నిత్యావసర వస్తువులు పై వేసే జీఎస్ టి ల ధరలు తగ్గించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని మతతత్వ బిజెపి నాయకులకు బుద్ధి చేప్పే విధంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్, బిజెపిలకు ప్రజలు తమ ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## నా భూమి నాకు ఇప్పించండి

**ఎస్సారెస్పీ అధికారులకు బాధితుని మొర**



మెట్ పల్లి, మార్చి 6 (మనం న్యూస్): ఎస్సారెస్పీ పేరిట తప్పుగా నమోదు చేసిన తన భూమిని సర్వే చేయించి తనకు స్వాధీనం చేయాలని కోరుతూ మెట్ పల్లికి చెందిన జోగ జనార్ధన్ సోమవారం ఎస్సారెస్పీ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 19 ఏళ్ల క్రితం తాను 370 సర్వేనంబరులోని 12 గుంటల భూమిని కొనుగోలు చేసి, అనంతరం ఇద్దరు వ్యక్తులకు ఆరు గుంటలు విక్రయించినట్లు తెలిపారు. 2010 సంవత్సరంలో ఎస్సారెస్పీ శాఖ మూడు గుంటల భూమిని కొనుగోలు చేసి తనకు డబ్బులు అందించిందని పేర్కొన్నారు. మిగతా మూడు గుంటల భూమికి సంబంధించి 2016-17 వరకు పహానీల్లో తన పేరిటే ఉందని, మెట్ పల్లి డివిజన్‌గా రూపాంతరం చెందిన తర్వాత తన భూమిని ఇంటి స్థలంగా పేర్కొన్నారని, అనంతరం 2017లో ధరణి పోర్టల్ ప్రారంభించిన అనంతరం అదే భూమిని ఇరిగేషన్‌కు చెందినదిగా తప్పుగా నమోదు చేశారని వాపోయారు. తన కష్టార్జితంతో సంపాదించుకున్న భూమిని అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూమిగా నమోదు చేశారని, ఇప్పటికైనా ఎస్సారెస్పీ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి తన భూమిని తనకు అప్పగించాలని జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామ మానవసేవ వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ



ఇల్లందకుంట, మార్చి 6 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీరామ మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న వృద్ధాశ్రమానికి జనగామ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు, లింగాల ఘన్‌పూర్ ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సోమవారం 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ సాయి, రవిచందర్, నరేష్, హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

చిగురుమామిడి-మార్చి06(మనం న్యూస్): హుస్నాబాద్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం మొట్టమొదటి సమావేశం సోమవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చిగురుమామిడి మండలంలోసబ్ మార్కెట్ యార్డు ఏర్పాటుకు పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత,మార్కెట్ వైస్ చైర్మన్ రామోజు రజిత కృష్ణమాచారి,మార్కెట్ కార్యదర్శి సృజన్‌కుమార్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మహిళలకు కంప్యూటర్ కోర్స్ నేర్పండి

**సర్పంచ్ పల్లె ప్రతిమ**



రామగిరి,మార్చి 06 మనం న్యూస్ : రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలకు కంప్యూటర్ కోర్సు నేర్పించాలని కోరుతూ సోమవారం కెవికె కోఆర్డినేటర్ అమనిగంటి శ్రీనివాస్‌కు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి పత్రం అందజేశారు. నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలలో ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా కంప్యూటర్ కోర్సులు నేర్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,సెక్రటరీ పెండ్లి రమ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## పశువులు ఉన్న రైతులు సద్వినియోగపర్చుకోగలరు

వీపనగండ్ల, మార్చి 6, మనం న్యూస్: మండలం కేంద్రంలో పశు వైద్యశాలలో వేసవిలో పశుగ్రోస కొరతను తీర్చుటకు ఎస్ఎస్ఏ 898 రకం పశుగోస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల పశువైద్యాధికారి శ్యామ్ తెలిపారు.కాబట్టి పశువులు ఉన్న ప్రతి రైతు యొక్క అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.

## శ్రీ సాయి స్కూల్‌లో రంగుల దినోత్సవము



నారాయణపేట, మార్చి 6, మనం ప్రతినిధి: నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్‌లో హోలీ పండుగ సందర్భంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు రంగుల దినోత్సవం జరిపారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించారు. టీచర్స్ రంగురంగుల చిత్రాలు వేసి పిల్లలకు రంగుల పేర్లు చెప్పించారు. పిల్లలు కూడా వారివారి రంగులకు సంబందించిన బొమ్మలు,చిత్రాలు మరియు అనేక వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాయిలీల, ఉపాధ్యాయులు అమీనా, బాలప్పా,లక్ష్మీదేవి, ప్రియాంక, సుమ, ప్రవళిక, అనసూయ,మాధవి,రూప,ఉమ,గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ పాఠశాలలో ఫేర్వెల్ వేడుకలు

మరిపెడ, మార్చి 6 (మనం న్యూస్): విద్యతో ప్రపంచ స్థాయి గుర్తింపు, ఆర్థిక స్థిరత్వం, విజ్ఞానం పెంపొందుతాయని, విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాలిక ప్రకారంగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని గ్లోబల్ మోడల్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ జర్పుల కాలునాయక్ అన్నారు. సోమవారం పాఠశాలలోని తొమ్మిత్‌తో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి ఉన్నత చదువులకు తొలి మెట్టు వంటిదని, ఇక్కడ సరైన మార్గం ఎంచుకుంటే భవిష్యత్ బంగారు మయమవుతుందన్నారు. పది పరీక్షలకు నెల రోజులు గడువు ఉండటంతో ప్రతి విద్యార్థి సమయ సారిని అనుసరించి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రతి విద్యార్థికి బాల్య దశలో పదో తరగతి ఎన్నో స్మృతులను పంచుతుందని, తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఆట పాట నిర్వహించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు షేక్ అఫ్జల్, కరస్పాండెంట్ బెన్ని థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం మహిళా మణులు

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాటల పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేత
- ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య

పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్): సృష్టికి మూలం మహిళా మణులే అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు, సోమవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ లో పాల్గొన్న మహిళలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులను అందించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ 8వ తారీఖున తొర్రూర్ లో జరిగే మహిళా దినోత్సవం బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో మహిళా మణులు పాల్గొనాలని, బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఐటి శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిసి సుధాకర్, ట్రైనర్ శ్రీలత, జడ్పీఎస్ఎస్ విద్యా కమిటీ చైర్మన్ ఆకుతోట జ్యోతి, సీఏ అనపురం మమత, మొగులగాని హరీష్ తదితరులు పాల్గొన్నారు,

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం



కురవి, మార్చి 6 (మనం న్యూస్): నేడు కురవి మండలం నారాయణపురం గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన అనంతరం వారు ప్రసంగిస్తూ కంటి శుక్లాలు , కంటి చూపు మందగించిన వారందరికి ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని మరియు శస్త్ర చికిత్స కొరకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీమతి అల్లూరి విజయ వాసురాజు , యం పి టి సి శ్రీ ధరావత్ అర్జున్ , వైద్యాదికారి డాక్టర్ అశోక్ కుమార్ , ఉప సర్పంచ్ శ్రీ ధరావత్ భాస్కర్, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ భరధ్వాజ్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మవీన్ , వార్డు సభ్యులు , ఆప్తమాలజిస్ట్ పూర్ణ చందర్, డీ యి వో కౌసర్ , సౌమ్య ,హెల్త్ అసిస్టెంట్లు అనీల్ కుమార్ ,హేమలత, అరుణా దేవీ , జ్యోతి , అంగన్వాడీ టీచర్లు సునీత , విజయ లక్ష్మి , ఆశా కార్యకర్తలు పూరి , కవిత , కృష్ణవేణీ , పద్మ , గ్రామ పెద్దలు భద్రయ్య , వీరభద్ర రాజు , రూప్ సింగ్ ,రవి , కిషన్ , భూలియా , మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్ పాలన కాదు

- ప్రజల వద్దకు పాలన కావాలి.
- అప్పుల రాష్ట్రము కాదు అభివృద్ధి రాష్ట్ర కావాలి
- మరొక్కమారు టీడీపీనీ బలపరచండి
- ఇంటింటికి తెలుగుదేశం పార్టీ పేరుతో దూసుకొని పోతున్న మెట్టుకాడి శ్రీనివాస్
- ప్రజల్లో తెలుగు దేశం పార్టీపై అనూహ్యస్పందన



మహబూబ్‌నగర్, మార్చి 6, మనం న్యూస్: రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు నేటి సోమవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అవినీతి బంధు ప్రీతి భూ కబ్జాలు బ్లాక్ మెయిల్ విధానం ఇంటి ఇంటికి తెలుపుతూ అందరికీ న్యాయం జరగాలన్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి రావాలన్నా మహిళలకు సాధికారత రావాలన్నా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరికీ విడమర్చి తెలియజేస్తున్నారు. ఫామ్ హౌజ్ పాలన కాదు ప్రజల వద్దకు పాలన కావాలని తెలుపుతున్నారు. గతం లో టిడిపి అధికారం లో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు గడప గడపకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య దత్తు పిల్లి శ్రీహరి బాలాజీ రాజేశ్వరి ఉమాదేవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీ నాయకులకు అడంగా ఎమ్మెల్యేలను ముందుండి గెలిపించుకున్న నేతగా మంచి పేరు సాందిన మెట్టుకాడి శ్రీనివాస్. టిఆర్ఎస్ పార్టీ వీధి విధానాలు నచ్చక పార్టీ నీ వీడి టి డి పి లో కలసిన సంగతి పాఠకులకు తెలిసిందే . ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నుండి మహబూబ్ నగర్ పార్లమెంటు ఇన్చార్జిగా టిడిపి లో ఉంటూ గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం పేరుతో ప్రతి ఒక్కరినీ కలిసి తెలియజేస్తున్నారు. – ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి 3వ రోజూ అనూహ్య స్పందన కార్యక్రమం మహబూబ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్ ,భగీరథ కాలనీ, మైత్రి నగర్ బి కే రెడ్డి కాలనీలలో నిర్వహించనైనది.

# గ్రామ పంచాయితీ సిబ్బందికి తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలి

మహబూబ్‌నగర్, మార్చి 6, మనం న్యూస్: తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ అనుబంధ సంఘం కలెక్టరేట్లో ప్రజావాణి సందర్భంగా జిల్లా భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీకి ,డిపిఓ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ,కరివేన వెంకటయ్య ,కందూర్ వెంకటయ్య, వెలకిచ్చెర్ల, నరసింహులు జాంగిర్ ,తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ గత నాలుగు, ఐదు, ఆరు నెలలుగా అనేక గ్రామపంచాయతీలో జిల్లా వ్యాప్తంగా జీతాలు పెండింగ్లో ఉన్నాయని ,చాలీచాలని వేతనాలతో 8500తో కాలం గడుపుతున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ఇబ్బంది పెడుతు జీతాలు పెండింగ్లో ఉండడం వల్ల అప్పులు చేసి సంసారాలు గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ప్రభుత్వ తక్షణమే గ్రామ పంచాయతీలకు గ్రాంట్స్ విడుదల చేసి బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అధికారులకు తెలిపారు. జీతాలు రాకపోవడంతో సోమవారం రోజు గండేడ్ మండలంలో కార్మికుల స్పాంటేనియస్ గా ఆందోళన నిర్వహించారని వారు తెలిపారు. జీతాలు ఇవ్వని అధికారులు ప్రజాప్రతినిధులు పనులు చేయాలని ఒత్తిడి చేసే అధికారం ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు. తక్షణమే వివిధ గ్రామాల్లో మండలాల్లో బకాయి ఉన్న జీతాలను చెల్లించాలని కురుమూర్తి డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఆయన అధికారులను పాలకులను హెచ్చరించారు.



# టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపించాలి

అలంపూర్, మార్చి 06 (మనం. న్యూస్) : ఉమ్మడి మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఎస్ యుటిఎఫ్ బలపర్చిన అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి వి. మద్దిలేటి తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలంలోని పుల్లూరు, కలుగోట్ల, అలంపూర్ చౌరస్తా, మానవపాడు, జల్లాపురం, ఇటిక్యాల, వల్లూరు మండలాల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఓటర్లకు మోడల్ బ్యాలెట్ పేపర్లను సోమవారం పంపిణీ చేశారు. బ్యాలెట్ పేపర్లను పుల్లూరు హై స్కూల్, బిసి రెసిడెన్సియల్ (బాలికల), కలుగోట్ల కేజిబివి, బిసి రెసిడెన్సియల్(బాలుర), అలంపూర్, మానవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజిబివి, జెడ్పీహెచ్ఎస్, జల్లాపురం జెడ్పీహెచ్ఎస్, ఇటిక్యాల మండలంలోని వల్లూరు ఉన్నత పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఓటర్లకు పంపిణీ చేసి మాణిక్ రెడ్డి గెలుపుకు సహకరించాలని ఉపాధ్యాయులను కోరినట్లు వారు తెలిపారు. అలాగో మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జోగుళాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు డి. రమేష్, జిల్లా కార్యదర్శి వి. మద్దిలేటి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మాబుసాబ్, మనవపాడు మండల అధ్యక్షులు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి

- అదనపు కలెక్టర్ ఎల్.బీ ఆశిష్ సంగ్వాన్



వనపర్తి, మార్చి 6, మనం ప్రతినిధి: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ యల్. బి. ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల వచ్చిన ప్రజల నుండి 40 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అక్కడికక్కడే సంబంధిత శాఖలు పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్, ఆర్. డి. ఓ. పద్మావతి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## జాతీయస్థాయి పెయింటింగ్ పోటీల్లో హరిపిరాల విద్యార్థి ప్రతిభ

తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్): జాతీయస్థాయి పెయింటింగ్ పోటీల్లో తొర్రూరు మండలంలోని హరిపిరాల హైస్కూల్ కు చెందిన విద్యార్థి రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎం.రవి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ పీస్ కాంటెస్ట్ -2023 ఆధ్వర్యంలో ' ప్రపంచ శాంతి' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కుమ్మరి రాజు వేసిన పెయింటింగ్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవి మాట్లాడుతూ పాఠశాల నుండి విద్యార్థులు వరుసగా ఆరుసార్లు జాతీయస్థాయి పోటీల్లో బహుమతులు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాజు వేసిన పెయింటింగ్ అంతర్జాతీయ స్థాయిలో కూడా బహుమతి గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి రాజును, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిని ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకరాచారి, శ్రీనివాస్, సంపత్, రమేష్, రాజేశ్వర్, చంద్రప్రకాష్ ,సంపత్ కుమార్, మహేందర్, శ్రీనివాసులు, తస్లీమ సుల్తానా, విజయలక్ష్మి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మానవుల జీవన మార్గం 'కంటి వెలుగు'



పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్): కంటి వెలుగు మానవుల యొక్క జీవన మార్గమని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, సోమవారం రోజున మండలంలోని కొరిపల్లి గ్రామంలో కంటి వెలుగు చివరి రోజు కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి పాల్గొని రికార్డులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని, మానవజాతికి కంటి వెలుగు ఒక దిక్సూచి లాంటిదని కొనియాడారు, గ్రామంలో మొత్తం 680 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 145 మందికి కంటి అద్దాలను అందించారు, 87 మందికి అద్దాలను ఆర్డర్ పెట్టడం జరిగిందని తెలిపారు,అనంతరం 8 వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూర్ లో జరిగే మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు గ్రామ మహిళలందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని సూచించారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాజుల శోభ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, మండల రైతు సెల్ ఉపాధ్యక్షులు దోనాల రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రజిత, ఎడ్ల చిరంజీవి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్లకే కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు

– అఖిల పక్షం ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి, మార్చి 6, మనం ప్రతినిధి: వనపర్తిలో కమిషన్లకు కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు పరిమితమయ్యారని అఖిల పక్షం ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ విమర్శించారు. పాతకోటకు వెళ్లే దారిలో ఉన్న పట్టణవాసుల ఆహ్వానం మేరకు అఖిలపక్ష ఐక్యవేదిక తరపున వెళ్లి పరిశీలించామని తెలిపారు. రోడ్డు వెడల్పు పేరుతో కొందరు అధికారులు కొందరు ప్రజాప్రతినిధులు ప్రజలను దోచుకుంటున్నారని, ప్రజలకు అవస్థలు పెడుతున్నారని చెప్పారు. వనపర్తి జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెంటనే రోడ్డు వచ్చి అధికారులు, ప్రజాప్రతినిధులు ఆడుతున్న నాటకాలను, ప్రజలను దోచుకుంటున్న వ్యవహారాలను, చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు పడుతున్న బాధలను తొలగించాలని కోరారు. లేనియెడల వనపర్తిలో అఖిలపక్ష ఐక్యవేదిక తరపున రిలే నిరాహార దీక్షలు చేపడతామని, వనపర్తి బంద్ కూడా చేపడతామని పేర్కొన్నారు. ప్రజా సంఘర్షణ దీక్ష 1 గత సంవత్సరం సక్సెస్ అయిందని ఇప్పుడు అదే ప్రజా సంఘర్షణ 2 దీక్షను చేపడతామని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్ తో పాటు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, వైయస్సార్ టి.పి సతీష్, రాజనగరం రాజేష్, చెన్నకేశవులు, బలమూరి రామ్మూర్తి, పూరి సురేష్ శెట్టి, సిపిఐ కార్యదర్శి రమేష్,బాలు,రవి, మురళి, తిరుపతయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.



### ఇల్లందు మున్సిపల్ వార్డుల పర్యటనలో

# భాగంగా 21వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే

ఇల్లందు, మార్చి 6 (మనం న్యూస్): ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్.వార్డులో కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ రోడ్లను డ్రైనేజీలను పరిశీలించి నూతనంగా సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.వార్డులో విద్యుత్, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ప్రజలు ఎమ్మెల్యే హరిప్రియనాయక్‌కి విన్నవించారు. ఇప్పుడిప్పుడే గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ సహకారంతో ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని, మరి కొంత అభివృద్ధి కొరకు 50 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని వాటితో నూతనంగా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తామని ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉండటంతో రాబోవు కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలిపారు.అధికారులు ప్రజల సమస్యల విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వార్డుల పర్యటన కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ. నాయక్ తో పాటు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్రావ, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాష. స్థానిక వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత ఇల్లందు మున్సిపల్ కమిషనర్ అంకుశవాలి , ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి, ఇల్లందు మునిసిపల్ పాలకవర్గ కౌన్సిలర్స్, కొక్కు నాగేశ్వరావు, తోట లలిత శారద, గిన్నారపు రజిత, చీమల సుజాత, కొడకంచి పద్మ, సంద బిందు, పోబోలు స్వాతి, చీమల సుజాత ,బి ఆర్ యస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ , హరిహర క్షేత్రం ఆలయ చైర్మన్, ఎల్ కృష్ణ , ఇల్లందు పట్టణ కమిటీ, ఎస్ కే యాకూబ్, ఈసం నరసింహారావు, వీరస్వామి ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి,బోపి భాగ్యలక్ష్మి, మదర్ బి, ఇల్లందు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్, ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి సాతాలహరికృష్ణ. యువజన నాయకులు యాకూబ్, ప్రజాప్రతినిధులు, విభాగం, యూత్ విభాగం, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ అధికారులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



# ఘనంగా హోళీ వేడుకలు




ఖమ్మం టౌన్, మార్చి 6 (మనం న్యూస్): కుల, మత, వర్గ భేధాలకు అతీతంగా చిన్నా, పెద్ద వ్యత్యాసం లేకుండా ఫాల్గుణ పౌర్ణమినాడు జరుపుకునే వేడుక హోళీ. ప్రకృతి కాంతి నూతన శోభను సంతరించుకొని కన్నుల పండుగైనప్పుడు, ఆ కాంతికి స్వాగతం పలకడం ఈ వసంతోత్సవ పండుగ ప్రధానోద్దేశం. వసంత ఋతువులో జరిగే ఈ వేడుకను చిన్న పెద్ద, పేద ధనిక బేధం లేకుండా, ఒకరికి ఒకరు సహజమైన రంగులు రాసుకొని, ఉరుకులు పరుగుల మధ్య కేరింతలు కొడుతూ ఈ ఆనందాల కేళి హోళీని జరుపుకుంటారు. ఈ హోళీ పర్వదిన్నాన్ని పురస్కరించుకొని వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో హోళీ వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక తరగతి చిన్నారులు ఒకరికొకరు సహజరంగులు పులుముకొని కేరింతలతో సంతసించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ 'ప్రకృతిలో ఎన్నో రంగులున్నాయి. మన జీవన విధానం కూడా రంగులతో మమేకమై ఉంది. ప్రకృతిలోని రంగులన్నీ జీవిత తత్వాన్ని బోధిస్తాయి. చిన్నారుల జీవితాలు కూడా రంగులమయంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాని తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషి ఓ ఇంద్రధనస్సే. ప్రకృతి నిరంతరం ఎలా మార్పులకు లోనవుతుందో మనిషి భావోద్వేగాలు కూడా అలానే మారుతూ ఉంటాయి. మంచి భావాలు నిండిన వ్యక్తి, మంచి రంగులు నింపుకున్న రంగవల్లికలా తేజోపుంజమై వెలు గొందాలనీ, ఈ పండుగ సారాంశం కూడా ఇదే అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.శ్రీధర్‌రావు మాట్లాడుతూ రసాయనిక రంగులు చల్లుకుంటే వాటిలోని రసాయన పదార్థాలు శరీరంలోకి ప్రవేశించి ముక్కు ద్వారా, నోటి ద్వారా శరీరంలోకి ప్రవేశించి గొంతు, శ్వాసకోశ, జీర్ణకోశ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి సహజమైన రంగులు మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కె. నీలిమ, ఆర్.వి నాగేంద్ర కుమార్, కె.శ్రీధర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఖమ్మంలో....**

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హోలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందుతూ చిరున వ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకోవడం జరిగింది.ఈ కార్య క్రమములో



స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హోలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హోలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపు కుంటున్నా రంటూ హిందు పురాణాల ప్రకారం హోలీ అనగా అగ్నితో పునీతమై నదంటూ మనలోని చెడుకోరికలను ధహింపచేసుకొని సమాజహితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింపజేసు కోవాలంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలకమంటూ విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ పని చేస్తుందంటూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, హోలీ పండుగ ప్రాముఖ్య తను విద్యార్థులకు తెలియ జేస్తూ విద్యార్థులకు పండుగల యొక్క ప్రాముఖ్యతలను, మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులందరూ ప్రకృతి హితమైన రంగులను మాత్రమే ఉపయోగిం చాలంటూ రసాయనికి రంగులను వాడి కాలుష్యాన్ని కలుగజేస్తూ



ప్రమాదాలకు గురికావొద్దంటూ జాగ్రత్త లను తెలియజేస్తూ అందరికి హోలీ పండుగ శుభా కాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యా యులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఖమ్మం టౌన్ విడిఓస్ కాలనీలో**

స్థానికంగా వి.డి.ఓస్ కాలనీ, సర్వజ్ఞ పాఠశాలలో సోమవారం హోలీ వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులు ఒకరికి ఒకరు సహజ సిద్ధమైన రంగులను పూసుకొని సంతోషంగా గడిపారు. ప్రాథమిక తరగుతుల విద్యార్థులు రంగులు చల్లుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ నీలిమగారు మాట్లాడుతూ ప్రకృతిలో ఎన్నో రంగులు న్నాయి. మన జీవన విధానం కూడా రంగులతో మమేకమై ఉంది. ప్రకృతిలోని రంగులన్నీ జీవిత తత్వాన్ని బోధిస్తాయని తెలిపారు. కుల, మత, వర్గ బేధాలకు అతీతంగా చిన్నా పెద్ద వ్యత్యాసం లేకుండా ఫాల్గుణ పౌర్ణమినాడు జరుపుకునే వేడుక హోలీ అని పాఠశాల డైరక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి.నాగేంద్ర కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిపాలన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి





భద్రాచలం, మార్చి 6 (మనం న్యూస్): ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ డాక్టర్ రాగసుమా నేతృత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2023 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కళాశాల ప్రధానాచార్యులు డి భద్రయ్య మాటాడుతూ 'మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని' వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా వసతి గృహ పర్యవేక్షకులు అపర్ణ దేవి, ద్వారకా, విద్యార్థినీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్ర మానికి కళాశాల మహిళా అధ్యాపకులు డాక్టర్. సమీరా, భవాని, పావని, పూర్ణిమ, కల్పనా, సునీత, కృష్ణవేణి, అధ్యాపకేతరులు శశికళ, పద్మ, జ్యోతి, విద్యార్థినీలు పాల్గొని ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అధ్యంతం అలరించారు.

## పేట మాలపల్లి గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ మండల కమిటీ



అశ్వారావుపేట రూరల్, మార్చి 6 (మనం న్యూస్): ఈరోజు అశ్వరావుపేట మండలం పేట మాలపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు చెన్నకేశవ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజా పాల్గొని ప్రతి గడపను తట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏమి చేస్తుందో ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట వన్ ఎంపీటీసీ వేముల భారతి,ఆసుపక ఎంపీటీసీ వగ్గెల అనసూయ, అశ్వారావుపేట ఫోర్ ఎంపీటీసీ సత్యవరపు తిరుమల, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే పాషా, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, మహిళా మండలి కమిటీ మెంబర్ రమాదేవి,,నాగలక్ష్మి,వజ్రమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగబాబు , యూత్ కాంగ్రెస్ నవీన్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

## హైదర్‌సాయిపేట ఎంపీటీసీ స్థానాన్ని రెండుగా చేయాలి



తిరుమలాయపాలెం, మార్చి 6 (మనం న్యూస్): మండలం లోని హైదర్ సాయి పేట ఎంపీటీసీ స్థానాన్ని రెండు ఎంపీటీసీ స్థానాలుగా ( ప్రస్తుతం నాలుగు గ్రామపంచాయతీలు కలిపి ఉంది ) విభజించాలని హైదర్ సాయి పేట తిప్పారెడ్డిగూడెం యువజన కాంగ్రెస్ పక్షాన కోరుతున్నాము.. హైదర్ సాయి పేట ఎంపీటీసీ పరిధి ఉన్న గ్రామాలు (రావి చెట్టు తండా, పడమటి తండా, హైదర్ సాయి పేట,తిప్పారెడ్డి గూడెం, అజ్మీర తండా, బొరుస గడ్డ తండా, రాకాసి రాళ్ల తండా ).. తిప్పారెడ్డి గూడెం గ్రామం నుండి రావిచెట్టు తండకు సుమారు 8 కిలోమీటర్ల దూరం ఉన్నది.. కాబట్టి ప్రజలకు పరిపాలన సౌలభ్యం కొరకు హైదర్ సాయి పేట ఎంపీటీసీ స్థానాన్ని రెండుగా విభజించాలని కోరుతూ ఎంపీడీఓకు వినతిపత్రం అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ , యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడమర్తి రాజేష్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు దాసరి వీరబాబు, పైనంపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



దమ్మపేట, మార్చి 6 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్లారం రైతు వేదిక నందు దమ్మ పేట ప్రాజెక్టులోని పరిధిలోని అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక సీడీపీఓ జ్యోతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ జ్యోతి ఎంఈఓ కీసరి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో ఉన్నారని మహిళా లేని సమాజాన్ని ఊహించడం కష్టమని వారు తెలియజేశారు అలాగే ఇంటికి దీపం ఇల్లాలు అని అలాగే మహిళల హక్కులు మరియు వారి పరిరక్షణ గురించి వివరంగా తెలియజేయడం జరిగింది, తదనంతరం మహిళా సూపర్వైజర్లకు సీనియర్ ఉద్యోగులకు అలాగే అంగన్వాడీ టీచర్లకు సన్మానాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి. వెంకటేశ్వర, ఎంపీపీ సోయం ప్రసాద్ , దొడ్డకుల రాజేశ్వరరావు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు మహిళ మండలి ప్రెసిడెంట్, బి జాన్ బి సూపర్వైజర శ్రీదేవి సాలమ్మ హైమ వతి, రఘుపతి, మేరీ, నాగమణి, సామ్రాజ్యం, మరియు అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**భద్రాచలంలో.....**



రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి నారీమణులు ఇంటికి పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా నిర్మాణ రంగం నుండి నింగిలోకి దూసు కుంటూ విజయాలు సాధిస్తున్నారని గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. సోమవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్స వాల్లో భాగంగా ఐటీడీఏ కార్యాలయం ప్రాంగ ణములో కార్యాలయంలోని మహిళలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన అనంతరం మాట్లా డుతూ ప్రతి రంగంలో మహిళల భాగస్వా మ్యాన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి స్త్రీలను గౌరవించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంటారని మహి ళల స్థితిగతులను బలోపేతం చేయడానికి భారత రాజ్యాంగం వారికి కొన్ని హక్కులను కల్పించడం జరిగిందని పురుషాధిక్యత నుంచి స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం, ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలు ఇంకా వివక్షతకు గురి అవుతున్నారని ,దానిని రూపుమాపడానికి మనమందరం కలిసికట్టుగా ఉండి విజయాన్ని సాధించాలని అన్నారు. అనం తరం మహిళలతో కలిసి క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పనిచేయుచున్న మహిళలు సులోచన, భవాని, మాధవి, మణికుమారి, స్వాతి, అలివేలు మంగతాయారు, పార్వతీ, రాజ్యలక్ష్మి, సరోజినీ, కృష్ణవేణి, నరసమ్మ పాల్గొన్నారు.

## పాఠశాల యందు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

మధిర, మార్చి 6 (మనం న్యూస్): మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వ హించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయి కృష్ణమా చార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎమ్ సాయికృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైందని దీన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఒక టీచర్ కి మాత్రమే ఉన్నది కావున ఉపాధ్యాయ వృత్తి చేపట్టినవారు, చేపట్టడానికి ఇప్పటినుంచే ఆసక్తి కలవారు తప్పని సరిగా ఒక బాధ్యతతో మెలగగలిగిన వారే ఈ వృత్తి లోకి రావాలని సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, కంచిపోగు ఆదాం, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బాణోత్ బావ్ సింగ్, వేము రాములు, గుంటుపల్లి రమాదేవి,పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మీ జీవిత గమనం మీ చేతుల్లోనే

ఖమ్మం, మార్చి 6 (మనం న్యూస్): నవమాసాలు కని పెంచిన తల్లి,కంటికి రెప్పలా కాపాడుతున్న నాన్న,బాల్యం నుండి ఈ క్షణం వరకు అక్షర కాంతిని ప్రసరింపజేసిన గురువులకు మీరిచ్చే బహుమతి మీ విజయాలని ప్రముఖ కవి, రచయిత,వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి.వెంకటరమణ స్పష్టం చేశారు. గీతాంజలి పాఠశాలలో కరస్పాండెంట్ టి.వి.అప్పారావు అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో మాట్లాడిన అట్లూరి వెంకటరమణ మీ పుట్టుక విశ్వంలోనే అపురూప వరం అని, ఈ అవకాశం మళ్ళీ మళ్ళీ రాదని, ఏది సాధించాలన్నా ఇప్పుడే ఇక్కడే అని ఉత్సాహపరిచారు. మన ముందు తరాల మేధావులు మీకందించిన ఫలాలను విద్య రూపంలో అందుకుంటున్నారన్నారు. ఇ-3 అంటే నిన్ను నువ్వు చదువుకోవటం,పుస్తకాన్ని చదవటం, సమాజాన్ని చదవటం ద్వారా భవిష్యత్ నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రపంచంలో తలెత్తుతున్న అన్ని ప్రశ్నలకు మీరే సమాధానం కావాలన్నారు..పరీక్ష హాలులో ఎవరైతే తన సమస్త శక్తులను కేంద్రీకరించి పరీక్ష రాయగలుగుతారో వారిదే విజయం అని అన్నారు. కాలాన్ని, మరణాన్ని ఆపలేమని మీ అద్భుత చేతనతో వాటిని దాటి చిరస్థాయిగా నిలవాలని పిలుపు ఇచ్చారు..గీతాంజలి కరస్పాండెంట్ టి.వి.అప్పారావు మాట్లాడుతూ



ఏ పేపరు ఎలా రాయాలో, అర్థం చేసుకోవాలో, ఫలితాన్ని రాబట్టాలో సోదాహరణంగా వివరించారు. పూర్వ విద్యార్థుల విజయాలను గుర్తు చేశారు..విద్వత్ మరియు జ్ఞాన సంపద గల వారు ఎక్కడ ఉన్నా గుర్తింప బడతారనటానికి అట్లూరి వెంకటరమణ జీవితమే ఉదాహరణ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు టి.పద్మ,టి.అరుణ్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం కొత్తగూడెం

## ట్రాఫిక్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు

- ఏఎస్పి పంకజ్



భద్రాచలం, మార్చి 6 (మనం న్యూస్): భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు దిశగా చర్యలు తీసుకున్నట్లు భద్రాచలం ఏ ఎస్ పి పంకజ్ తెలిపారు. సోమవారం అంబేద్కర్ సెంటర్లో ట్రాఫిక్ నియంత్రణ పరిశీలనా చేశారు . ఈ సందర్భంగా మనం దినపత్రిక రిపోర్టర్ తో మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరించాలంటే తీసుకోవాల్సిన చర్యపై మాట్లాడారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణంలో ట్రాక్టర్లు ,ఆటోలు, యువత బైక్ తో అతివేగంగా ప్రయాణిస్తున్నారని, ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన దృష్టికి మనం రిపోర్టర్ తీసుకువెళ్లారు. దానికి స్పందించిన ఏ.ఎస్.పి త్వరలో ట్రాక్టర్,ఆటో యూనియన్లతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఏవి రావును ఆదేశించారు.

## మొక్కజొన్న పంటతో అధిక దిగుబడి సాధిస్తున్న రైతు వడ్డెబోయిన కిషోర్



తిరుమలాయపాలెం, మార్చి 6 (మనం న్యూస్): మొక్కజొన్న పంటతో అధిక దిగుబడి సాధిస్తున్నట్లు దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన రైతు వడ్డెబోయిన కిషోర్ తెలిపారు సోమవారం తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఖరీఫ్ సంవత్సరంలో తనకున్న రెండున్నర ఎకరాల భూమిలో పత్తి పంట సాగు చేయగా సరైన దిగుబడి రాకపోవడంతో వెంటనే రబీలో మొక్కజొన్న పంట వేయగా ఇప్పటివరకు రెండున్నర ఎకరాలకు 30000 నుండి 35000 పెట్టుబడి పెట్టినట్లు ఇంకా మూడు వేల రూపాయలు పెట్టుబడి పెడితే పంట చేతికి వస్తుందని దీనికి ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు రైతులందరూ మొక్కజొన్న పంట వేసి అధిక దిగుబడి సాధించుకోవచ్చని ఆయన రైతులకు సలహా ఇచ్చారు

## భద్రాచలం సీతారామ ఆలయానికి గోటి తలంబ్రాలతో పాదయాత్ర



పాల్వంచ టౌన్, మార్చి 6 (మనం న్యూస్): సోమవారం సుజాతనగర్ మహిళలు శ్రీరామనవమి కళ్యాణం సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ ఆలయానికి గోటి తలంబ్రాలతో పాదయాత్ర చేసుకుంటూ బయలుదేరిన శ్రీ సీతారామ స్వామి వారి భక్త బృందం వారికి పాల్వంచలో ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్,వర్తక సంఘం ఆధ్వర్యంలో వారికి కావలసిన ఎనర్జీ ఫుడ్స్ జీడిపప్పు ద్రాక్ష పుచ్చకాయ ముక్కలు గుల్కోస్ పౌడర్ లాంటివి వారికి అలసట రాకుండా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరక్త సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ హిందువులకి ఆరాధ్య దైవం. సీతారామస్వామి వారి కళ్యాణమునకు గోటి తలంబ్రాలు చాలా ప్రాముఖ్యతతో కూడుకున్నవాని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు తాటికొండ సురేష్,బచ్చు శ్రీనివాస్, మాల రాజేష్ డోగిపర్తి సతీష్, ఇందుకూరి సాయి,ధారా శ్రీనివాస్, బచ్చు వంశీ పాల్గొన్నారు

## రేపటి నుంచి ప్రారంభం కానున్న ఏకులపోతమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం

దమ్మపేట, మార్చి 6, (మనం న్యూస్): భద్రాద్రి జిల్లా, దమ్మపేట మండలంలోని మొద్దులగూడెం గ్రామ హైవే పక్కన స్వయంబుగా వేలిసిన కోరిన కోరికలు తప్పనిసరిగా తీర్చే భక్తుల పాలిటి కొంగు బంగారంగా వెలసినశ్రీశ్రీశ్రీ ఏకులపోతమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవాలు రేపటి నుండి 3 రోజులు ఘనంగా జరగనున్నాయి అని కమిటీ వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు, 3రోజుల తిరుణాల మహోత్సవంలో ప్రతి రోజూ ఉదయం 11గం.నుండి దాతల సహకారం తో మహాఅన్నదాన' కార్యక్రమం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును.ఎంతో ఘనంగా జరిగే అమ్మవారి తిరుణాల మహోత్సవానికి భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కమిటీ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆట భద్రాద్రి జిల్లా మహాసభను విజయవంతం చేయండి

కరకగూడెం, మార్చి 6, (మనం న్యూస్): కరకగూడెం మండల కేంద్రం లోని బట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమావేశం ఆట కరకగూడెం మండల అధ్యక్షుడు మలకం కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తి సీతారాములు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దానిలో ఆట ఉపాధ్యాయుల పక్షాన నిలబడిందని ఆయన అన్నారు జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ఆయు పట్టు అయినా జీవో నెంబర్ 3 ని చట్టం చేయాలని జరిగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని చట్టం రూపొందే వరకు ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మార్చి 11న నిర్వహించే ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మణుగూరు మండలంలోని ఆదివాసి భవన్ లో ఉదయం 11 గంటలకు సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సభకు ఆదివాసి ఉద్యోగులు నిరుద్యోగులు ఉపాధ్యాయులు తమ కుటుంబంతో పాటు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముక్తి సీతారాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సరిత, మండల ప్రధాన కార్యదర్శి కొమరం అశోక్, మైపతి తిరుమలరావు, ఊకే రామస్వామి కాక రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి: కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, మార్చి 6 (మనం న్యూస్): జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఐటి, మున్సిపల్, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం నిర్వహించిన సిరిసిల్ల ప్రెస్ క్లబ్ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ మాట్లాడుతూ సిరిసిల్లలో అర్హులైన జర్నలిస్టులు కొందరికి నివేశన స్థలాలు రాలేదని వారందరికీ నివేశనా స్థలాలు అందించాలని మంత్రి కేటీఆర్ ను కోరగా, తక్షణం స్పందించిన మంత్రి అర్హులైన వారందరికీ నివేశనా స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, తెలంగాణ పవర్‌లూమ్ టెక్స్ టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి. జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ప్రెస్ క్లబ్ కార్యదర్శి పరకాల ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులు అంకితం రఘువీర్, కోశాధికారి కాయితి మహేందర్, సహాయ కార్యదర్శి రాపెల్లి భాస్కర్, కార్యవర్గ సభ్యులు దాసరి శిరీష, ఆల్లె రమేష్, జాన దయానంద్, ఆన్సర్ అలీ, నాయిని బాబు, జక్కని రాజా రమేష్, సీనియర్ జర్నలిస్టులు కాంభోజ ముత్యం, మల్లికార్జున్, టివి నారాయణ, రాచ లక్ష్మణ్, పాలమకుల శేఖర్, మిట్టపల్లి కాశీనాథ్, పలువురు ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించిన ఘనత కేసీఆర్‌దే

- కళ్యాణం నుంచి కానుపు వరకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం
- ఎమ్మెల్సీ కవిత
- రామ్‌లీలా మైదానంలో అంబరాన్నంటిన ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు









తిమ్మాపూర్, మార్చి 6 (మనం న్యూస్): రాష్ట్రంలోని ఆడబిడ్డల్లో ఆత్మ స్థైర్యాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల కళ్యాణం నుంచి మొదలుకుని కానుపుల వరకు కంటికి రెప్పలా ఈ ప్రభుత్వం కాపాడుకుంటూ వస్తోందన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పెద్దన్నగా, ఆడబిడ్డలకు మేనమామగా ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవహరిస్తూ, ప్రతి విషయంలో వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని కొనియాడారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ రామ్ లీలా మైదానంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ సారథ్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా భారీ బహిరంగ సభను నిర్వహించి, నారీ ప్రభాతభేరి, స్త్రీ శక్తి పురస్కారాలను వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన మహిళలకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కవిత, మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తో పాటు ప్రజా ప్రతినిధులు రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట ఎల్ఎండీ కాలనీ లోనీ ఇరిగేషన్ శాఖ కార్యాలయాల సముదాయంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాలుళర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో నాయకులు మారం జగదీశ్వర్, టీఎన్జీవో నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత, మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం బతుకమ్మలు, బోనాలు, ఒగ్గు కళా బృందాలు, డప్పు చప్పులతో భారీ ర్యాలీగా బయలుదేరి రామ్ లీలా మైదానాలోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. బహిరంగ సభ సమావేశాన్ని ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్, సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు లు సభ ప్రారంభ ఉపన్యాసంతో పాటు ముఖ్య అతిథులను ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో కుటుంబంలో స్త్రీ పాత్ర గొప్పదని, మహిళ లేనిదే మానవ మనుగడ లేదని, స్త్రీ జాతి గొప్పదనాన్ని, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలి అని, మహిళలలో చైతన్యం రావడం కోసం ఉన్నత చదువులు చదువుకోవాలని, మహిళలు విద్యావంతులు అయినప్పుడే అన్ని రంగాలలో రాణిస్తారని, మహిళలకు రాజకీయంతో పాటు అన్ని ఉద్యోగ, ఉపాధి, వ్యాపారంతో పాటు అన్ని రంగాలలో రాణించాలంటే, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సభాముఖంగా తీర్మానం చేశారు. సీఎం కేసీఆర్ మహిళల ఎదు గుదల, ఆర్థిక స్వాలంబన దృష్టిలో పెట్టుకొని, మహిళల అభివృద్ధికి కృషి చేసే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంఘాలలోని 54 లక్షల మందికి 18 వేల కోట్లను ఆర్థిక స్వావలంబన కింద అందిస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిరంతరాయంగా కరెంటు ఇవ్వడంతో, రాష్ట్రానికి కొత్తగా 20వేల కంపెనీలు వచ్చాయని, కంపెనీల రాకతో తెలంగాణలో 30 లక్షల కొలువులు పెరిగాయని, తల్లిదండ్రులు ప్రతి ఆడ పిల్లను ఉన్నతంగా చదివించాలని, ఏది తోడున్నా లేకున్నా ఆడబిడ్డ తాను చదువుకున్న చదువు జీవిత కాలం తోడు ఉంటుందని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆడబిడ్డలు ఆర్థిక సాధికారత వైపు అడుగులు వేయాలని, మంచి వ్యాపారవేత్తగా ఎదగాలన్నారు. మహిళలకు ప్రతి రోజు మహిళా దినోత్సవం కావాలన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జాతీయ స్థాయిలో అమలు చేసేందుకు టీఆర్ఎస్ బిఆర్ఎస్ గా అవతారం ఎత్తిందన్నారు. మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఘనత సీఎం కేసీఆర్ దే నన్నారు. కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఆడపిల్లల పేరున ఉండాలని సూచించారు. సొంత జాగా ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం త్వరలోనే మూడు లక్షల అందిస్తామని, మహిళలకు చట్టసభల్లో అసెంబ్లీ, పార్లమెంట్‌తో పాటు అన్ని రంగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, వెంటనే తీర్మానం చేయాలని సూచించారు. వీఏఓలకు యూనిఫామ్ లు ఇచ్చేలా కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. మహిళా దినోత్సవం వేడుకలను రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా, ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన ఎమ్మెల్యే రసమయి ని అభినందించిన అనంతరం నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి గొప్ప కళాకారుడిగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర సాధన లో తన ఆటపాటలతో ప్రధాన పాత్ర పోషించిన రసమయన్న ఎమ్మెల్యే కావడం మానకొండూర్ నియోజకవర్గ ప్రజల అదృష్టం అని, ప్రతినిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రాంగాలలో అభివృద్ధి పరుస్తున్న రసమయన్నను మరోసారి ఎమ్మెల్యేగా 60 వేల మెజార్టీతో ఆశీర్వదించాలని సభాముఖంగా ప్రజలకు ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ..కెసిఆర్ ప్రభుత్వం పై ఆడబిడ్డల దీవెనలు ఉండాలన్నారు. ఆడబిడ్డల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, నిరుపేదింటి ఆడబిడ్డ వివాహం కోసం సీఎం కేసీఆర్ మేనమామగా కళ్యాణ లక్ష్మి పథకం పేరుతో లక్ష రూపాయలు ఇస్తున్నారని, సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆడబిడ్డలకు గౌరవం దక్కిందన్నారు. తెలంగాణ ఆడబిడ్డల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి ఆసరా పింఛన్లు ఇతర కార్యక్రమాలు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్ దే నన్నారు.మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించి, దీవెనార్థులు అందించాలన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కవితక్క అని, కెసిఆర్ పాలనలో తెలంగాణ గడ్డపై ఆడపిల్లగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామని, సామాన్య గిరిజన కుటుంబంలో పుట్టిన నేను ఇప్పుడు మంత్రిగా ఉండడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకాన్ని యావత్ దేశమే ఆసక్తిగా చూస్తుందన్నారు. ఆడ బిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలు, గర్భిణీల కోసం 250 కోట్లు కేసిఆర్ న్యూట్రిషన్ ఇవ్వబోతున్నామని, ఇది కేవలం 16 వస్తువులు ఉన్న సూట్ కేస్ కాదు 6 నెలల గర్భిణి నుండి 3 నెలల బాలింతవరకు పనిచేస్తుందన్నారు. అంగన్వాడీలకు ఔట్సోర్సింగ్ వారికి జీతాలు పెంచిన ఘనత, ఇంటింటికి తాగు నీరు, సాగు నీరు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దని తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ...లోకసభ, రాజ్యసభలో శాసనసభలు అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవితక్క చేపడుతున్న ఆందోళనకు మద్దతు ఇవ్వాలని, ఈ తీర్మానానికి ప్రతి మహిళ మద్దతు తెలపాలి అని కోరారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందించిన మహిళలను, మహిళ ప్రజా ప్రతినిధులను, మహిళా ప్రభుత్వ అధి కారులను, మహిళ కళాకారులను, ఆశా, పారిశుధ్య కార్మికులను, గ్రామ



సంఘాల సభ్యులను, గాయని, గాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, మంత్రులు సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రాథమిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల విజయ, కరీంనగర్ మేయర్ వై సునీల్ రావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సుడా చైర్మన్ జీ.వి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, తిమ్మాపూర్ మండలం జడ్పిటిసి ఇనుకొండ శైలజ జితేందర్ రెడ్డి, ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, స్థానిక సర్పంచ్ జక్కాని శ్రీవాణి-రవీందర్, అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, డిడబ్ల్యుఓ సబిత తో పాటు నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## కలర్ ఫుల్‌గా హోలీ జరుపుకోవాలి

- బాధల్లో ఉన్న వారికి ఓదార్పునివ్వాలి
- సహజ సిద్ధమైన రంగులు వాడాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు హోలీ పండుగ శుభాకాంక్షలు



ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) : సంబరాల రంగుల హోళీ పండుగను అంబరాన్నంటేలా అత్యంత ఘనంగా సంప్రదాయ పద్ధతిలో ఆనందోత్సహాలతో కలర్ ఫుల్ గా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలంగాణా రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే హిందువుల పండుగల్లో ఇదీ ఒకటి అని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నా పెద్దా, యువత అనే తారతమ్యం లేకుండా అందరూ అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోళీ పండుగ అన్నారు. కష్టంలో ఉన్న వారికి చేయూతనిస్తూ, బాధలో ఉన్న వారికి ఓదార్పును ఇస్తూ పండుగ జరుపుకోవాలన్నారు. సురక్షితమైన, సహజసిద్ధంగా తయారు చేసుకున్న రంగులు చల్లుకుంటూ ఆట పాటలతో ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవడం ఎంతో ఆరోగ్యదాయకమన్నారు. రసాయనాలతోతయారుచేసిన రంగులుకు దూరంగా ఉండడమే మంచిదన్నారు. రాత్రివేళ హోలికను దహనంచేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని నామ తెలిపారు.

## ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

- పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



ఖమ్మం టౌన్, మార్చి 6 (మనం న్యూస్) : ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యఎస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ రోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన గ్రివేన్స్ సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులపై సిపి స్వీకరించి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలకు,ఇతర ఫిర్యాదులు వరకు వచ్చాయి. ఫిర్యా దులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.

## రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, మార్చి 6 (మనం ప్రతినిధి): సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు సేకరిస్తున్న 22 మంది రైతుల నుండి ఆరున్నర ఎకరాలకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో సీతారామయ్య ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులకు అవసరమయ్యే భూమి సేకరణకు రెవెన్యూ అధికారులతో సీతారామ ప్రాజెక్టు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. డోర్నకల్ లో 3.1 ఎకరాలు బుద్ధారంలో 3.28 ఎకరాలకు సంబంధించి భూమిని తీసుకోవలసి ఉందన్నారు.రైతుల ఖాతాలకు సంబంధించి బ్యాంకు ఖాతా నెంబర్లు తీసుకొనవలసి ఉంటుంద న్నారు.రెండు సంవత్సరంల కాలం పాటు తీసుకునే భూమిలో కేవలం మెటీరియల్ డంపు చేయడానికేనని రైతులకు అధికారులు అవగాహన పరచాలన్నారు. వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ ల నుండి లీజుకు తీసుకునే భూమిలో నిర్మాణాలు ధరపై నిర్ణయం తీసుకున్న వలసి ఉంటుందని ఆయా భూముల్లో ఉన్న చెట్లు వాటి కాలపరిమితిని లెక్కించాలని అధికారుల ఆదేశించారు. పనులను వేగవంతంగా చేపట్టాలని పూర్తయిన నివేదికలను అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ సీతారామ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి ఆర్డిఓ కొమరయ్య కలెక్టర్ కార్యాలయ సెక్షన్ అధికారి అనురాధ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, మార్చి 6 (మనం ప్రతినిధి): మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి లోని మీటింగ్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో కలెక్టర్ సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ....అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయాలన్నారు ప్రతి నియోజకవర్గంలో తప్పని సరిగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా మహిళా డాక్టర్లు పనిచేసే పీహెచ్సీలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. మహిళా డాక్టర్ ను సన్మానించుకోవడం జరుగుతుందని తెలిపారు డోర్నకల్ నియోజకవర్గంలో కురవి, దంతాలపల్లి అలాగే మహబూబాబాద్ నియోజకవర్గంలో అయోధ్య పురం ములుగు నియోజకవర్గంలో గంగారం పాలకుర్తి నియోజకవర్గం లో తొర్రూరు ఉన్నాయన్నారు ఆయా నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యుల ద్వారా మహిళలను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు.మహిళా దినోత్సవ సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని 5 పీహెచ్సీలలో ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.అదే రోజు మహిళలకు 8 రకాల పరీక్షల నిర్వహించడం జరుగుతుందని తెలియచెప్పారు అందుకు సంబంధించిన ఐసీ మెటీరియల్ కూడా ఆయా పీఎస్సీలకు పంపించడం జరిగిందని పిఎస్సీల పరిధిలోని గ్రామాలలో విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందన్నారు మున్సిపాలిటీలలో డిఆర్డిఓ పర్యవేక్షిస్తారని మెప్మా సిబ్బంది సహకారం అందిస్తారన్నారు గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని అంగన్వాడీ సిబ్బందికి ఆశా కార్యకర్తలకు గ్రామపంచాయతీ సిబ్బందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.అంతేకాక ఆయా ప్రాంతాలలో వివిధ రంగాల్లో కృషి చేసి అగ్రగామిగా నిలిచిన మహిళలను సన్మానించుకోవాల్సిన అవసరం ఉందన్నారు సమాజానికి సేవ చేసిన మహిళలను గుర్తించాలన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు జర్నలి స్టులు కళాశాల పాఠశాలల ఉపాధ్యాయులు సన్మాని ంచేందుకు చర్యలు తీసుకోవాలని 300కు పైగా ఉంటే ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లు చేయాలన్నారు.ఐ డి ఓ సి లో కార్యక్రమాన్ని నిర్వహించి మహిళ శానిటేషన్ సిబ్బందిని అటెండర్స్ను మున్సిపాలిటీ వర్కర్స్ ను సన్మానించాలన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఇది మనందరి బాధ్యతగా తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి డిఆర్డిఏ పి డి సన్యాసయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ ముందు మహిళల నిరసన

- ప్రభుత్వం ఇచ్చే క్రాప్ లోన్ అడ్డుపెట్టి మహిళా సంఘం లోను ఆపుతున్న మేనేజర్



తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో మహిళా సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. అరిపిరాల గ్రామానికి చెందిన శ్రీకృష్ణ సంఘం గత పది సంవత్సరాల నుండి కొంతమంది మహిళలు శ్రీకృష్ణ గ్రూపుగా ఏర్పడి వారు తీసుకున్న ప్రజలను పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. గతంలో తీసుకున్న లోనుకు రెగ్యులర్గా ప్రతినెల మహిళా సంఘం లోన్ కట్టి మళ్లీ కొత్తలోని కోసం ఆ సంఘంలోని పదిమంది గత కొన్ని రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతు న్నారు. తిరుగుతున్న శ్రీకృష్ణ గ్రూప్ సభ్యులను గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ అయినటువంటి అల్లాడ సుజిత అసభ్యంగా మాట్లాడుతున్నారని లోను గురించి వెళ్లిన ప్రతిసారి వాళ్ళ ఇష్టం వచ్చిన పాదాలను వాడుతున్నారని మహిళా సంఘం వారు తెలిపారు. అలా తిరగక పదిమందికి 10 లక్షల లోను మంజూరు చేయగా ఆ పది మందిలో ఐదుగురికి మాత్రమే మేనేజర్ లోను ఇచ్చినది మిగతావారు మేడం మాకు ఎందుకు మాకు లోన్ ఇవ్వడం లేదని అడగగా అందులో ఇద్దరు మహిళల భర్తలు క్రాఫ్ లోన్ తీసుకున్నారు అని చెప్పి వారి లోను ఆపడం జరిగినది. అని బ్యాంక్ మేనేజర్ చెప్పారు. వల్లపు మాధురిభర్త పేరు లింగన్న, ఎర్రబోయిన మాధురి భర్త పేరు నాగయ్య వీరు క్రాప్ లోన్ బాకీ ఉండడంతో బ్యాంకు మేనేజర్ మంజూరు చేసినటువంటి 10 లక్షల లోన్లు నాలుగు లక్షల రూపాయలు ఆపి శ్రీకృష్ణ సంఘ సభ్యులను ఇబ్బందికి గురిచేస్తుంది అనిసంఘ సభ్యులు తెలిపారు. సంఘంలో ఉన్న వారందరికీ సమన్వయంగా లోన్ ఇవ్వాలని క్రాప్ లోనుకు మహిళా సంఘాలకు సంబంధం ఏముందని మమ్ముల ఇబ్బందులకు గురిచేస్తున్న మేనేజర్ పై అధికారులు చర్య తీసుకోండి మాకు లోన్ ఇవ్వాలని మహిళలు గ్రామీణ వికాస్ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు.

## నేటి నుండి ఎర్రగట్టు శ్రీవెంకటేశ్వర స్వామి జాతర ప్రారంభం

### ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు





హసన్‌పర్తి, మార్చి 6, మనం న్యూస్ : హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటినుండి ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగునున్నట్లు ఆలయ చైర్మన్ ఆలయ ఈఓ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు జాతర హసన్‌పర్తి, భీమారం గ్రామాలు జాతర ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇరు గ్రామాల నుండి వెంకటేశ్వర స్వామి అలివేలు, మంగమ్మ ప్రతిమలను రతాలపై ప్రతిష్ఠించి బంధవస్తుల నడుమ భారీ ఊరేగింపుతో ఎర్రగట్టు గుట్ట పైకి తీసుకొస్తారు. ఈ



కార్యక్రమంతో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జాతరకు హనుమకొండ జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు హాజరై తమ కోరికలను మొక్కుల ద్వారా ద్వారా తీర్చుకుంటారు. భీమారం గ్రామాల నుండి ఎర్రగట్టుకు స్వామి వారు, అమ్మవార్లు, వించేస్తారు. రాత్రి 11.48 గంటలకు స్వామివారి కళ్యాణం నిర్వహిస్తారు. 8 వ తేదీన సాయంత్రం ఏడు గంటలకు గుడి చుట్టూ చిన్న చక్రాల బండ్ల ప్రదర్శన నిర్వహిస్తారు. తొమ్మిదవ తేదీ స్వామివారికి విశేష పూజ, కుంకుమార్చనలు, హారతి ప్రసాద వినియోగాలు, నిర్వహించబడతాయి. పదవ తేదీన క్షీరాభిషేకం, అర్చనలు 11 వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్వామి వారు హసన్‌పర్తి, భీమారం గ్రామాలకు వేంచేస్తారు. దీంతో ఐదు రోజులపాటు నిర్వహించిన స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగాఆలయ ఈఓ కిషన్ రావు మాట్లాడుతూ ఎర్రగట్టు జాతర బ్రహ్మోత్సవాలు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అని తెలిపారు ఆలయ చైర్మన్ చింతల లక్ష్మణ్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## కరాటే పోటీలలో నోబెల్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ



పెద్దపల్లి,మార్చి06(మనంప్రతినిధి): వరంగల్ జిల్లా పరకాలలో జరిగిన 31వ ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో పెద్దకల్వల నోబెల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులు సంజయ్, చైత్రన్ బంగారు పథకం, అక్షత వెండి పథకం సాధంచి విజయ పతాకం ఎగురవేశారు. అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ అభినందించారు. ఇలాంటి మరెన్నో పథకాలు సాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్‌రాజ, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్, కరాటే మాస్టర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) : రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లతో రెవిన్యూ సమస్యల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పెండింగ్ జిఎల్ ఎం, సక్సేషన్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సేకరణ భూముల వివరాలు సమర్పించాలన్నారు. బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాల పంపిణీకి స్థలాలు గుర్తించాలన్నారు. జీవో 58, 59 లపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బూత్ స్థాయి అధికారులకు పారితోషకం విడుదల అయినట్లు, అట్టి కాలమునకు పనిచేసిన బూత్ లెవల్ అధికారుల జాబితా సమర్పించాలన్నారు. ఫోటో సిమిలర్ వెరిఫికేషన్ ప్రక్రియపై సమీక్ష చేయాలని, క్షేత్ర స్థాయి తనిఖీలు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎనీ టైమ్ ఎనీ ప్లేస్.. ఫుల్ లిక్కర్

- పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు
- వైన్స్‌లోనే హోల్‌సేల్ అండ్ రిటైల్
- మండల వ్యాప్తంగా 30కిపైగా బెల్టు షాపులు
- మా కొంపలు కూల్చుతారా.. ఉంచుతారా?
- మండిపడుతున్న మహిళలు
- మామూళ్ల మత్తులో ఆబ్కారీ శాఖ



చిన్నకోడూరు, మార్చి 06, మనం న్యూస్‌: ఏ కాలమైనా నీటి కోసం కోటి తిప్పలు. కానీ మద్యం మాత్రం ఏ ఇబ్బంది లేకుండా విచ్చలవిడిగా దొరుకుతుంది. బెల్టు షాపులు అడ్డగోలుగా నడుస్తున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడంతో తాగినోడికి తాగినంత మద్యం లభిస్తుంది. సమయం, సందర్భం లేకుండా 24 గంటలు బెల్టుషాపుల నిర్వాహకులు ఎంచక్కా మద్యాన్ని జోరుగా విక్రయిస్తున్నారు. గొలుసు దుకాణాల్లో మద్యం అమ్మకాలు వేల రూపాయల్లో నడుస్తున్నా పట్టించుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం మద్యం మత్తులో మామూళ్ల తనిఖీలు చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇష్టారీతిన మద్యం సేవించి రోడ్డు ప్రమాదంలో మృత్యు ఒడిలోకి చేరుతున్న, జేబులు గుల్ల చేసుకుంటూ అప్పుల పాలై కుటుంబాలు రోడ్డున పడుతున్నా బెల్టు దుకాణాలకు బ్రేక్ వేసే అధికారి లేకపోవడం విడ్డూరం. ఏమాత్రం పెట్టుబడి లేకుండా గ్రామాల్లో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా విస్తరించి వైన్స్ యజమానుల సహకారంతో మద్య ప్రియుల రెక్కల కష్టాన్ని మందు చుక్కల రూపంలో దోచుకుంటున్నారు. విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్టు షాపులతో ఊరూరా మద్యం ఏరులై పారుతున్నా పట్టించుకున్న సందర్భాలు లేవు. ఇంత తతంగం జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులను మచ్చిక చేసుకొని తమ వ్యాపారాలకు ఎలాంటి అడ్డుకట్ట వేయకుండా వైన్స్ నిర్వాహకులు మామూళ్లు ముట్టజెప్పున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. బెల్టుషాపుల పుణ్యమా అని పచ్చని సంసారాలు నాశనమైపోతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పేదోడి జేబుకు గండి కొట్టైనా ప్రభుత్వ గల్లను నింపడమే లక్ష్యంగా సంబంధిత శాఖ అక్రమ దందాను ప్రోత్సహిస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. సామాజిక బాధ్యతగా మద్యపాన నిషేధానికి కృషి చేయాల్సి ఉన్నా ఆ వైపు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎన్నో విమర్శలకు తావిస్తుంది. మండల వ్యాప్తంగా వైన్స్‌ల కంటే గ్రామాలలో బెల్టు షాపుల ద్వారానే పెద్దమొత్తంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మండలంలో మొత్తంగా 300 పై చిలుకు బెల్టు షాపులున్నాయంటే అతిశయోక్తి కాదు. 24 గంటలు గొలుసు దుకాణాలు కేంద్రంగా మద్యం అమ్మడంపై మహిళలు మండిపడుతున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న గొలుసు దుకాణాలతో చేతికందొచ్చిన బిడ్డలు అడ్డూ అదుపు లేకుండా తాగి రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారంటూ సంబంధిత శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎన్ని బెల్టు షాపులున్నాయో, ఏ షాపుకు ఎంత మేరకు సరుకు సరఫరా చేయాలో, ఏ ధరకు విక్రయించాలో అధికారులే నిర్ణయించి బెల్టుషాపుల నిర్వహణకు సహాయ సహకారాలు అందిస్తున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. గొలుసు దుకాణాల యజమానులు మొబైల్ లిక్కర్‌తో నయా దందాకు తెరలేపి ద్విచక్ర వాహనాలపై మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారు. ఒక్క క్వార్టర్, బీరు సీసాపై అదనంగా రూ.30 నుండి రూ.50ల చొప్పున వసూలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు తూట్లు పొడుస్తున్నారు.

**– పైకి కిరాణం... లోపల మినీ బార్**

గ్రామాలలో కిరాణ షాపు అంటూ ఓపెన్ చేసి లోపల మినీ బార్‌ను తలపించేలా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. పెద్ద పెద్ద రిఫ్రిజరేటర్‌లను మెయింటేన్ చేస్తూ అక్రమ దందాలో అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. మండల కేంద్రంలో రెండు వైన్స్‌లున్నా అందులో ఒక వైన్స్‌లో కేవలం బెల్టుషాపులకు మాత్రమే పెద్ద మొత్తంలో మద్యాన్ని అమ్ముతున్నారు. ప్రతి నిత్యం ఆటోలు, కార్లు, బైక్‌లలో బెల్టుషాపు నిర్వాహకులు మద్యాన్ని ఇష్టారీతిన వారి గొలుసు దుకాణాలకు తరలిస్తున్నారు.

**– బార్‌ను తలదన్నేలా పర్మిట్ రూమ్‌లు**

వైన్స్‌కు సమీపంలో ఉండాల్సిన పర్మిట్ రూమ్‌లను ఏకంగా బార్‌లను తలదన్నేలా ఏర్పాటు చేసి సకల రుచులతో కమ్మటి వంటకాలను మద్యం ప్రియులకు అందిస్తూ అడ్డగోలు ధరలతో అడ్డదిడ్డంగా సంపాదిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా ఇష్టారాజ్యంగా పెద్ద బట్టీలను ఏర్పాటు చేసి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాన్‌వెజ్ వండుతూ మందుబాబుల ఆరోగ్యాలను పాడు చేస్తున్నారు. రేటు ఎక్కువ తీసుకుంటున్నారంటూ ఎవరైనా ప్రశ్నిస్తే నీ ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకో... మాది మేం నడిపిస్తూనే ఉంటాం... అంటూ పెద్ద లీడర్ల పేర్లు చెప్పి మందుబాబులపై తిరగబడుతున్నారు.

**– మత్తులో అధికారులు**

బెల్టు షాపులను అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని, పడుచు పిల్లల నుండి పండు ముసలి వరకు ఇష్టారీతిన మద్యం మత్తులో ముంచుతున్నా, పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో కనీసం మూడు నుండి ఐదు, పది పై చిలుకు గొలుసు దుకాణాలున్నాయంటే అతిశయోక్తి కాదు. మండల కేంద్రంలో వైన్స్ మూసిన అనంతరం ఏకంగా ఒక బీరుపై రూ.50 నుండి రూ. 100 తీసుకుంటున్నారు. మద్యం ప్రియులు మండల కేంద్రానికి వెళ్లలేక బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేస్తూ జేబులు కొల్లగొట్టుకుంటున్నారు. మద్యానికి సరిపడా డబ్బులు లేక తాగేందుకు డబ్బులు కావాలంటూ గొడవలకు దారితీస్తున్నారు. ఇంత జరుగుతున్నా, యువత పక్కదారి పడుతున్నా ఎక్సైజ్ అధికారులు మద్యం మత్తులో ఉన్నారా? అంటూ మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మేల్కొని పేకమేడల్లా కూలిపోతున్న పచ్చని సంసారాలను కాపాడి గొలుసు దుకాణాల నిర్వాహకుల బెండు తీసి వారి అక్రమాలకు చెక్ పెట్టాలని మనమందరం ఆశిద్దాం.

# సిద్దిపేట

## కారుదిగిన ఉప సర్పంచ్

చిన్నకోడూరు, మార్చి 06, మనం న్యూస్‌: మండల పరిధి చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ జెల్ల రవిందర్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ప్రశ్నించిన గొంతును అణిచేస్తున్నారంటూ అధికార పార్టీకి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందజేశారు. చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రతి సమస్యను స్వతంత్రంగానే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. గ్రామానికి చెందిన కొంతమంది అవినీతి లీడర్లపై గత కొద్ది రోజుల క్రిందట చేసిన ఆరోపణలపై ఆధారాలతో సహా ఎంఆర్ఓ, ఆర్డీఓ, హెచ్ఎండబ్ల్యూఎస్ ప్లాంట్‌లో జరిగిన అవినీతిపై ఐటి, ఈడి శాఖలకు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తానన్నారు. సంబంధిత శాఖలు కూడా తాత్కాలికంగా చర్యలు తీసుకుంటే శాశ్వత పరిష్కారం కోసం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానన్నారు. కాంగ్రెస్, బీజేపి, ఆయా పార్టీల రాష్ట్ర అధ్యక్షులను కలిసి చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ సమస్యలను, గ్రామానికి చెందిన అవినీతిపరుల చిట్టాను వివరిస్తానని తెలిపారు.

## ఆర్ఎంపి వైద్యుల పాత్ర కీలకం




తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్): గ్రామాల్లో ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల పాత్ర కీలకమని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి సర్వర్ పాషా,జిల్లా అధ్యక్షుడు రవీంద్రాచారి లు అన్నారు. మండల కేంద్రంలోని ఎల్ వై ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ మహాసభ తొర్రూరు మండల అధ్యక్షుడు గొడిశాల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడడంలో ఆర్ఎంపీ ముందుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు తగు ప్రోత్సాహం కల్పించి ప్రభుత్వం తరఫున ధ్రువ పత్రం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రహ్లాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు యాకయ్య,జిల్లా సహాయ కార్యదర్శి దొంతు సత్యం డివిజన్ అధ్యక్షుడు షేక్ అంకుస్, డివిజన్ ఉపాధ్యక్షుడు తెల్లారి సోమన్న,డివిజన్ ప్రచార కార్యదర్శి లింగమూర్తి, గౌరవ సలహాదారులు విద్యాసాగర్, సారయ్య, మురళి, పెద్ద వంగర మండల అధ్యక్షుడు సదానందం,మండల ప్రధాన కార్యదర్శి కళాధర్, జగదీశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్): మండలంలోని కాన్వాయి గూడెం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు చెన్న ప్రభాకర్, సుధాకర్, కమలాకర్ ల తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పంచాయతీ రాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్దెల ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన యువత యూత్ సభ్యులు



పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్): మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చెరుకు శోభన్( 23) ఇటీవల జరిగిన యాక్సిడెంట్ లో మృతి చెందగా బాధితుని కుటుంబానికి యువత యూత్ సభ్యులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు, అందించిన వారిలో ఎరుకలి రాజు, అన్నెబోయిన ప్రశాంత్, గుర్రం రాంబాబు, అన్నెబోయిన శోభన్, పాల సాగర్, ఉపేందర్ బండి సమ్మయ్య, సాయిని ఉమేష్ దితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

గార్ల, మార్చి 6 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిప్రదాత అపర భగీరథుడు అయిన ముఖ్యమంత్రి కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నదని ముల్కనూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వట్టం జానికీరాణి పేర్కొన్నారు.శుక్రవారంనాడు మండల పరిధిలోని ముల్కనూరు పంచాయతీ దుబ్బగూడెం ముల్కనూరు గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో 20 లక్షల వేయంతో కూడిన సిసి రోడ్లకు సర్పంచ్ జానకి రాణి శంఖుస్థాపన నిర్వహించినారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు అత్యంత భారీ మెజారిటీతో గెలిపించబో తున్నారని అన్నారు. తండాల పల్లెల అభివృద్ధికి నిధుల మంజూరుకి కృషి చేసిన ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, వార్డు పి.శాంతకుమారి, గ్రామ పెద్దలు సలీం, వెంకటేశ్వరరావు,పినిరెడ్డిగూడెం సర్పంచ్ జ్యోతి నర్సింహా, ఎద్దు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 50 ఆకుల తునికాకు కట్టకు ఐదు రూపాయలు ఇవ్వాలి



గార్ల, మార్చి 6 (మనం న్యూస్): 50ఆకుల తునికాకు కట్టకు ఐదు రూపాయలు,తునికాకు మోడం కొట్టే కార్మికులకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంనాడు అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎం ఎస్ )గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో తుకికాకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ రాముకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలకు తునికాకు ఒక ఆదాయ వనరుగా ఉంటూ వస్తున్నదని అలాంటి ఆదాయ వనరులను ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వలన క్రమక్రమంగా తరిగిపోతున్నదనీ అన్నారు. సీజనల్ ప్రారంభమైనప్పటికీ నేటి వరకు కూడా తునికాకు మోడం ఫారెస్ట్ అధికారులు విస్తృతంగా కొట్టించకపోవడం వలన ఈసారి కూడా తగిన విధంగా తునికాకు సేకరణ లభ్యం కాకపోవడం అంతంత మాత్రంగానే మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు తక్షణమే తుని కాకుమోడెమ్ము విస్తృతంగా కొట్టించాలని కార్మికులకు రావలసిన బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని తునికాకు సేకరణ సందర్భంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని గాయపడిన వారికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్షులు సూత్రపు మనోహర్ , ఉపాధ్యక్షులు ఎం మాన్య, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్ నాయకులు .రుక్మారావు, మంగీలాల్,రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెరక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముద్దసాని సురేష్

తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తొర్రూరు పట్టణానికి చెందిన ముద్దసాని సురేష్ నియమితులయ్యారు. తాజాగా జిల్లా కేంద్రంలోజిల్లా కార్యవర్గ ఎన్నిక సమావేశం మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పెరక కులస్తుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పెరక కులస్తులు అన్ని రంగాల్లో ముందు ఉండే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి అప్పగించిన మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య,రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శారదమ్మకు ఎమ్మెల్యే నివాళి



మరిపెడ, మార్చి 6 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు సోదరి చెందిన నెమరుగొమ్ముల శారదమ్మ ఇటీవల అనారోగ్యం కారణలతో పరమపదించారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, తదితరులున్నారు. అనంతరం మరిపెడ మండలం కుద్యతండా సర్పంచ్ భీమా నాయక్ సోదరుడు జాటోత్ భీమా నాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.

## పౌష్టికాహారంతో మహిళా సంరక్షణ

- చిరు ధాన్యాలకు అధిక ప్రయోజనాలు
- ప్రతి బిడ్డ సంరక్షణ సమాజ బాధ్యత
- ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు




మరిపెడ, మార్చి 6 (మనం న్యూస్): పౌష్టికాహారంతోనే మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత బెడద తొలగుతుందని, ఆహార నియమాల్లో అధికంగా చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని, అంగన్వాడీల ద్వారా గర్భిణులు, ఆరేళ్ల వరకు పిల్లల సంరక్షణ ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుంటుందని ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మునిసిపల్ చైర్పర్సన్ సింధూర రవి అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించికుని సోమవారం వారు మరిపెడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మరిపెడ క్లస్టర్ సీడీపీవో శిరీషా, బాలల సంరక్షణ అధికారి నరేష్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళ, శిశు మాసోత్సవాలు, బాలల సంరక్షణ చట్టాల అవగాహన కార్యక్రమానిక ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. తొలుత పసి పిల్లలకు అక్షరాభ్యసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ అరుణ రాంబాబు మాట్లాడుతూ ప్రతి మహిళా పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సమాజంలో స్త్రీలకు ఎదురవుతున్న సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. పుట్టబోయే బిడ్డ రక్తహీనత లోపంతో కాకుండా బలంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా మానవ అక్రమ రవాణా చట్టాలు, నిర్మూళన చట్టాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. ప్రతి బిడ్డకు భూమి మీద జన్మించే హక్కు ఉందని, ఆడ పిల్ల అన్న చిన్న చూపుతో అనాధిగా భ్రుణ హత్యలకు పాల్పడటం చట్ట విరుద్దమన్నారు. అదే విధంగా బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఆ దిశగా మారు మూల పల్లెలు, తండాల్లో అవగాహన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణ నిర్మూలన మండల కో ఆర్డినేటర్ ఎస్. కళ్యాణి, చైల్ లైన్ కన్వీనర్ ఎన్. అరుణ, స్కిల్ పిజికల్ కోఆర్డినేటర్ బీ. సౌజన్య, సఖి కన్వీనర్ పి విజయ, సూపర్వైజర్లు శ్రీలత, ఏ శ్రీదేవి, కవితా కుమారి, రాణి, విజయలక్ష్మి, సుధా, పద్మ, విజయ, ఆర్. విజయ, రాజ్యలక్ష్మి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మొదటి మహాసభ

మహబూబాబాద్ టౌన్, మార్చి 6 (మనం న్యూస్): మహబూబాబాద్ టౌన్ కురవి రోడ్డు లో గల రఘు ధాబా లో ట్రైబల్ వర్కింగ్ మొదటి సమావేశం ఆదివారం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ లో ఉన్న అన్ని జిల్లాల నుంచి గిరిజన జర్నలిస్టులు రావడం జరిగింది. ఈ సమావేశానికి జర్నలిస్ట్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించారు సమావేశానికి విచ్చేసిన కాంగ్రెస్ నేత బెల్లం నాయక్ జర్నలిస్ట్‌పై జరిగే మానిటరింగ్ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని మేము అధికారంలోకి వచ్చినంక మొదటగా ఆ పని పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు జర్నలిస్టు ఎవరికి భయ పడకూడదని నిస్వార్థంగా పనిచేయాలని ప్రజల పక్షాన నిలవాలని ఆయన సూచించారు. మాజీ ఎంపీ సీతరామ్ నాయక్ మాట్లాడుతూ ప్రీతి నాయక్ హత్యోదంతం ముందుకు కదలకపోవడానికి కమ్యూనిటీ ఒక కారణం అవుతుందని దేశ జనాభాలో 1961 లో ఏడున్నర శాతం ఉన్న గిరిజన జనాభా 2021 నాటికి మారలేదని ఆయన వాపోయారు ప్రజాస్వామ్యంలో ఉన్న నాలుగు పిల్లర్లలో జర్నలిజం ఒకటి అని గిరిజనులో జరుగుతున్న అన్యాయాన్ని బయట పెట్టడంలో మీరు ముందు ఉండండి నేను అన్నివేళలా మీకు అండదండగా ఉంటా అని ఆయన వెలిగించారు పెద్దలు మహిపా శ్రీనివాస్ రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ ప్రజలలో అసమానతలు అంతం అయిపోయే వరకు రిజర్వేషన్ అవసరం అన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ మాట్లాడేవారు చాలా మాట్లాడుతారు కానీ ఆచరణలో పెట్టేవారు అరుదు, ఎక్కడ పుట్టాం ఎలా పుట్టాం ఇది ముఖ్యం కాదు ఎలా బ్రతికాం అన్నది ముఖ్యం అని జర్నలిస్టులను సూచిస్తూ అన్నారు. ప్రతి గిరిజన జర్నలిస్ట్కి తన తరఫున ఐదు లక్షల మంజూరు చేస్తున్నానని నాతో పాటుగా ఎంపీ, మంత్రి అందరూ కలిసి గృహ నిర్మాణం కోసం 20 లక్షల వరకు వెచ్చిస్తం అని ఆయన హామీ ఇచ్చారు. బంజారాల ఆరోగ్య దైవం సేవాలాల్ గుడిని ఎంతో కష్టపడి పూర్తి చేస్తున్నామని దానిని జాతికి అంకితం చేయాలి అన్నది ఆలోచన అని ఆయన వివరించారు . ఈ సమావేశానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ కాంగ్రెస్ నేత బెల్లం నాయక్ బహుజన్ టీవీ అధినేత బాలు జవాన్ భాను వెంకన్న నాయక్ హరి సునీత భాయ్ డివైగిరి జర్నలిస్ట్ పోలింగ్ సుధాకర్ అంగడి నరసయ్య డాక్టర్ కిషన్ మైస శ్రీనివాస్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు



# సెంచరీ కరువైంది..



న్యూఢిల్లీ: ''ఈ సిరీస్‌లో బ్యాటర్ల ఫామ్ గురించి నేను పెద్దగా మాట్లాడదలచుకోలేదు. ఎందుకంటే వాళ్లకు ఇదో పీడకల లాంటిది'' అని ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ అన్నాడు. నాగ్‌పూర్, ఢిల్లీ టెస్టుల్లో వికెట్ కఠినంగా ఉందని.. పరుగులు రాబట్టేందుకు బ్యాటర్లు కష్టపడ్డారని పేర్కొన్నాడు. తొలి రెండు మ్యాచ్‌లలో ఓడినప్పటికీ ఇండోర్ విజయంతో ఆసీస్ తిరిగి పుంజుకోవడం హర్షించదగ్గ విషయమన్నాడు.కాగా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ-2023 సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా టీమిండియాతో నాలుగు మ్యాచ్ల టెస్టు సిరీస్ ఆడేందుకు భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు మూడు టెస్టులు జరుగగా.. ఒకే ఒక్క సెంచరీ(రోహిత్ శర్మ) నమోదైంది. ఆ తర్వాత ఒక్క బ్యాటర్ కూడా కనీసం మూడంకెల స్కోరు అందుకోలేకపోయాడు.

**నిరాశపరిచిన కోహ్లి**

ముఖ్యంగా ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి సైతం నిరాశపరిచాడు. రెండో టెస్టులో 64 పరుగులతో పర్వాలేనిపించినా.. అనుకున్న స్థాయిలో మాత్రం రాణించలేకోయాడు. తొలి టెస్టులో 12, మూడో టెస్టులో 35 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో.. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్లో 74 సెంచరీలు పూర్తి చేసుకున్న కోహ్లి.. ఈ సిరీస్‌లో వరుస శతకాలు బాదుతాడని ఆశపడ్డ అభిమానులకు నిరాశే ఎదురైంది.

**సెంచరీ కరువైంది.. తనకు ఆ విషయం తెలుసు**

ఈ నేపథ్యంలో ఆసీస్ బ్యాటింగ్ లెజెండ్ రిక్కీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐసీసీ రివ్యూలో తన అభిప్రాయాలు పంచుకుంటూ.. ''కోహ్లి గురించి ఇప్పటికే ఎన్నోసార్లు మాట్లాడాను. చాంపియన్లు ఎల్లప్పుడూ చాంపియన్లుగానే ఉంటారు. కఠిన పరిస్థితులను దాటుకుని ముందుకు సాగమని వాళ్లకు ఎవరూ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.ప్రస్తుతం తను భారీ స్కోర్లు నమోదు చేయలేకపోతున్నాడు. చాన్నాళ్లుగా టెస్టుల్లో సెంచరీ కరువైంది. అయితే, ఓ బ్యాటర్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడన్న విషయం అతడికి తప్పకుండా తెలిసి ఉంటుంది. లోపాలు ఎక్కడున్నాయో.. వాటిని ఎలా సరిదిద్దుకోవాలో కూడా తెలుస్తుంది. కోహ్లి ఫామ్ విషయంలో నాకెలాంటి భయాలు లేవు. తను తప్పకుండా తిరిగి పుంజుకుంటాడు'' అని రిక్కీ పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు.

## ఐపీఎల్‌కు ముందు బెంగళూరుకు బిగ్ షాక్..

### రూ.3 కోట్ల ఆటగాడు దూరం!



బెంగళూరు: ఐపీఎల్-2023 సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఇంగ్లండ్ యువ ఆల్రౌండర్ విల్ జాక్స్ గాయం కారణంగా ఈ ఏడాది ఐపీఎల్‌లో కొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు సమాచారం. గతేడాది డిసెంబర్‌లో కొచ్చి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో జాక్స్‌ను రూ.3.2 కోట్ల భారీ ధరకు జాక్స్‌ను కొనుగోలు చేసింది.కాగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగా జాక్స్ ఎడమకాలికి గాయమైంది. దీంతో అతడు బంగ్లాదేశ్ పర్యటనలో మధ్యలోనే స్వదేశానికి పయనమయ్యాడు. అతడు బంగ్లాతో ఆఖరి వన్డేతో పాటుగా టీ20 సిరీస్ నుంచి కూడా తప్పుకున్నాడు. అతడు ఇంగ్లండ్‌కు చేరుకున్నాక లండన్‌లో పునరావసం పొందనున్నట్లు ఈసీబీ అధికారి ఒకరు పేర్కొన్నారు. అదే విధంగా అతడు గాయం నుంచి కోలుకోవడానికి దాదాపు మూడు నుంచి నాలుగు వారాల సమయం పట్టనున్నట్లు ఈసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే అతడు మార్చి 31 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా విల్ జాక్స్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ముఖ్యంగా టీ20ల్లో అయితే దుమ్మురేపుతున్నాడు. ఇటీవలే ముగిసిన దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన అతడు.. తన ఆల్రౌండ్ స్కిల్స్‌తో అందరిని అకట్టుకున్నాడు. ఒక వేళ విల్జాక్స్ ఐపీఎల్‌కు అందుబాటులో లేకపోతే ఆర్సీబీ జట్టుకు గట్టి ఎదురుదెబ్బే అని చేప్పుకోవాలి. మరోవైపు గాయంతో బాధప డుతున్న ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హాజిల్వుడ్ కూడా ఐపీఎల్ అందుబాటుపై సందిగ్ధం నెలకొంది. ఒక వేళ హాజిల్వుడ్ కూడా ఐపీఎల్‌కు దూరమైతే ఆర్సీబీ ఈ ఏడాది సీజన్‌లో రాణిం చడం కష్టమే. ఎందుకంటే గతేడాది సీజన్లో హాజిల్వుడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు.

## సెలక్టర్లు రాజీనామా చేయాలి

### క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో మొదటి రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఘోరంగా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. పిచ్‌లను భారత్ తమకు అనుకూలంగా మార్చుకుందని, అందుకే విజయం సాధించిందని ఆసీస్ మాజీ ఆటగాళ్లు, ఆ దేశ మీడియా అక్కసు వెళ్లగక్కింది. అయితే, ఇండోర్లో జరిగిన మూడో టెస్టులో కంగారులు విజయం సాధించడంతో వారి నోళ్లకు తాళం పడింది. అయితే.. ఆస్ట్రేలియా సెలక్టర్లను భారత మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ ఇటీవల తీవ్రంగా విమర్శించాడు. ఆస్ట్రేలియా మాజీ ఆటగాళ్లు, కొన్ని మీడియా సంస్థలు పిచ్ల గురించి ఆలోచించడం మానేసి సెలెక్టర్లు ఏం చేస్తున్నారో గమనించాలని సూచించాడు.'చాలా మంది ఆసీస్ మాజీ ఆటగాళ్లు, కొన్ని మీడియా సంస్థలు తమ ఆటగాళ్లను విమర్శిస్తున్నాయి. నిజానికి వాళ్లు టార్గెట్ చేయాల్సింది సెలక్టర్లను. మొదటి రెండు టెస్టులకు అందుబాటులో ఉంటారో లేదో తెలియనప్పుడు ఆ ముగ్గురు ఆటగాళ్లను (హేజిల్వుడ్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్) ఎలా ఎంపిక చేస్తారు? అంటే సగం సిరీస్కు కేవలం 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారన్నమాట. అప్పటి కప్పుడు హడావుడిగా స్పిన్నర్ మాథ్యూ కునెమన్ను రప్పించారు. అలాంటి స్పిన్నర్ అప్పటికే జట్టులో ఉన్నాడు. ఒకవేళ ఆ ఆటగాడు జట్టుకు అవసరం లేదనుకుంటే అతడిని ఎంపిక చేయడం ఎందుకు? తర్వాత అతడి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం ఎందుకు? అంటే టీమ్ మేనేజ్మెంట్ 12 మంది ఆటగాళ్ల నుంచి 11 మందిని ఎంపిక చేసుకుంటుందా? ఇది మరీ విచిత్రంగా ఉంది. సెలక్టర్లకు నిజంగా చిత్తశుద్ధి, బాధ్యత ఉంటే వారు రాజీనామా చేయాలి' అని సునీల్ గావస్కర్ వ్యాఖ్యానించాడు. మార్చి 9 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆసీస్ మధ్య నాలుగో టెస్టు ప్రారంభంకానుంది.

## బ్యాట్‌పై 'ధోనీ' పేరు రాసుకుని.. గుజరాత్‌పై అర్ధ సెంచరీ బాదేసి..



న్యూఢిల్లీ: తొలి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభమై కేవలం రెండు రోజులే అయినా.. ఉత్కంఠకు కొదవలేదు. అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్న మహిళా క్రికెటర్లు.. మైదానంలో అద్భుతాలు చేస్తున్నారు. ఆదివారం గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ మధ్య జరిగిన లీగ్ మ్యాచే అందుకు ఉదాహరణ. ఓడిపోయే స్థితి నుంచి అద్భుతంగా పుంజుకున్న యూపీ జట్టు.. గుజరాత్‌పై సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్లో యూపీ బ్యాటర్ కిరణ్ నవ్గిరె అర్ధశతకంతో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. అయితే.. ఆట కంటే కూడా ఆమె పట్టుకున్న బ్యాట్ అందరి దృష్టిని ఆకర్షించింది. అంతలా ఆ బ్యాట్ ప్రత్యేకత ఏంటంటే.. దానిపై క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ పేరు చేతితో రాసి ఉండటమే..!కిరణ్ నవ్గిరె బ్యాట్‌పై ఎలాంటి స్పాన్సర్ లేబుళ్లు లేవు. దానికి బదులుగా ఆమె 'ధోనీ 07' అని రాసుకుంది. ఆదివారం నాటి మ్యాచ్ జరుగుతున్నప్పుడు ఓ కామెంటేటర్ దాన్ని గుర్తించారు. దీంతో ఆమె బ్యాట్ ఫొటో ఇప్పుడు వైరల్ అయ్యింది. అయితే, దీనిపై మ్యాచ్ అనంతరం కిరణ్ మాట్లాడుతూ.. ''2011లో టీమ్ఇండియా పురుషుల జట్టు వన్డే ప్రపంచకప్ గెలిచినప్పుడు అంతటా ఒకటే పేరు మార్మోగింది. ఆయనే మహేంద్ర సింగ్ ధోనీ. అప్పటి నుంచి నేను ఆయన అభిమానిగా మారిపోయా. ఆ సమయంలో మహిళల క్రికెట్ అనేది ఒకటి ఉందని కూడా నాకు తెలియదు. పురుషుల క్రికెట్ చూస్తూ పెరిగాను. ధోనీ లాగా సిక్సులు కొట్టాలన్న ఒకటే ఆలోచనతో క్రికెట్ నేర్చుకున్నా'' అని మాజీ సారథిపై తన అభిమానాన్ని బయటపెట్టింది.ఆదివారం నాటి మ్యాచ్లో యూపీ జట్టు తడబడుతున్న సమయంలో కిరణ్ నిలబడింది.. 43 బంతుల్లో 53 పరుగులతో (5 ఫోర్లు, 2 సిక్సులు) రాణించి యూపీ విజయంలో కీలక పాత్ర పోషించింది. అయినప్పటికీ యూపీ ఓటమి అంచుల్లోనే ఉండగా.. ఆఖరి నాలుగు ఓవర్లలో గ్రేస్ హారిస్ విజృంభించి యూపీకి సంచలన విజయాన్ని అందించింది. ఇక, మహారాష్ట్రకు చెందిన కిరణ్ నవ్గిరె భారత మహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోంది.

## టీమిండియా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్!



అహ్మదాబాద్: అహ్మదాబాద్ వేదికగా ఆస్ట్రేలియాతో జరగనున్న నాలుగో టెస్టుకు ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఈ మ్యాచ్ తొలి రోజు ఆటను చూసేందుకు ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతి ఇస్తున్నట్లు గుజరాత్ క్రికెట్ ఆసోసియేషన్ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా ఈ టెస్టు తొలి రోజు ఆటను వీక్షించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్‌లు అహ్మదాబాద్‌కు రానున్నారు.ఈ నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా తొలి రోజు ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతించకూడదని గుజరాత్ క్రికెట్ ఆసోసియేషన్ నిర్ణయం తీసుకున్నట్లు జోరుగా వార్తలు వినిపించాయి. ఈ వార్తలపై గుజరాత్ క్రికెట్ ఆసోసియేషన్ తాజాగా స్పందించింది. అవన్నీ పుకార్లేనని జీసీఏ సెక్రటరీ అనిల్ పాటిల్ కొట్టిపారేశారు.అనిల్ పాటిల్ మాట్లాడుతూ.. 'అవన్నీ రూమర్స్ మాత్రమే. మొదటి రోజు టిక్కెట్లు ఇంకా బుక్మైషోలో ప్రేక్షకులకు అందుబాటులో ఉన్నాయి. అయితే సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం కొన్ని ఎంపిక చేసిన సీట్లలో మాత్రం ప్రేక్షకులకు అనుమతి లేదు. మిగిలినవి ప్రేక్షకులు బుక్ చేసుకోవచ్చు' అని అతడు పేర్కొన్నాడు.ఇక ఆసీస్-భారత్ మధ్య నాలుగో టెస్టు మార్చి9 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్లో గెలిచి టెస్టు సిరీస్ను 3-1తేడాతో సొంతం చేసుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది.

## బావుమాపై వేటు!

### దక్షిణాఫ్రికా కొత్త కెప్టెన్‌గా స్టార్ క్రికెటర్..



సౌత్ఆఫ్రికా: దక్షిణాఫ్రికా కొత్త టీ20 కెప్టెన్‌గా ఆ జట్టు స్టార్ బ్యాటర్ ఐడెన్ మార్క్రమ్ ఎంపికయ్యాడు. టెంబా బావుమా స్థానంలో తమ జట్టు కెప్టెన్గా మార్క్రమ్‌ను దక్షిణాఫ్రికా క్రికెట్ నియమించింది. ఇక బవుమా కేవలం వన్డేలు, టెస్టుల్లో మాత్రమే ప్రోటీస్ జట్టుకు సారథ్యం వహించనున్నాడు. అదే విధంగా వైట్‌బాల్ క్రికెట్లో తమ జట్టు బ్యాటింగ్ కోచ్గా మాజీ ఆటగాడు జేపీ డుమిని, బౌలింగ్ కోచ్‌గా రోరీ క్లీన్‌వెల్ట్‌ను దక్షిణాఫ్రికా క్రికెట్ ఎంపిక చేసింది. కాగా స్వదేశంలో వెస్టిండీస్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లకు జట్టును ప్రకటించిన క్రికెట్ సౌతాఫ్రికా.. ఈ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇక ఇది ఇలా ఉండగా.. మాజీ కెప్టెన్ బవుమాను ఇకపై టీ20లకు పరిగణించకూడదని ప్రోటీస్ సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.మరోవైపు అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్న ప్రోటీస్ మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్.. విండీస్ సిరీస్తో తిరిగి రీ ఎంట్రీ ఇస్తాడని వార్తలు వినిపించాయి. అయితే సెలక్టర్లు మాత్రం అతడి పునరాగమనంపై ఆసక్తి చూపకపోయినట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రోటీస్ పరిమిత ఓవర్ల హెడ్ కోచ్ రాబ్ వాల్టర్తో డుప్లెసిస్ జరిపిన చర్చలు కూడా విఫలమైనట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి.ఇక జట్టు ఎంపిక విషయానికి వస్తే.. వన్డే సిరీస్‌కు స్టార్ పేసర్లు కగిసో రబాడ, అన్రిచ్ నోర్జేకు సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. యువ క్రికెటర్లు గెరాల్ కోయెట్జీ, ర్యాన్ రికెల్టన్, టోనీ డి జోర్జి,ట్రిస్టన్ స్టబ్స్ కు తొలి సారి దక్షిణాఫ్రికా వన్డే జట్టులో చోటు దక్కింది.

## క్యాన్సర్ బాధిత కుటుంబాలకు నటి వరలక్ష్మి చేయూత



కోలీవుడ్‌లో ధైర్యం, సాహసం, సాయం, సేవా వంటి గుణాలు కలిగిన అతి తక్కువ నటీనటుల్లో వరలక్ష్మి శరత్‌కుమార్ ఒకరు. శరత్ కుమార్ వారసురాలిగా ఇండస్ట్రీకి వచ్చిన స్వసక్తితోనే ఎదిగారు. నటిగా దక్షిణాదిలో తనకంటూ ఒక ఇమేజ్ తెచ్చుకున్నారు. పోడా పోడి చిత్రంతో కథానాయకిగా కోలీవుడ్లో తెరంగేట్రం చేసిన ఈమె ఆ తర్వాత రకరకాల పాత్రల్లో నటించి శభాష్ అనిపించుకున్నారు. తెరపై విలన్గా భయపెట్టే వరలక్ష్మిలో సేవ గుణం ఎక్కువే అనే విషయం తెలిసిందే.తరచూ ఆమె సామాజిక సేవలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా ఆమె మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. క్యాన్సర్ బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులను సాయం చేసి అండగా నిలిచారు. కాగా శనివారం తన పుట్టిన రోజును స్థానిక ఎగ్మోర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ హాస్పిటల్లో వైద్యులు, క్యాన్సర్ బాధితుల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జాయ్ ఆఫ్ షేరింగ్ పేరుతో శివశక్తి సంకల్ప్ బ్యూటిపుల్ వరల్ సేవా సంస్థలు నిర్వహించాయి.ఈ సందర్భంగా నటి వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ.. అనేకమంది క్యాన్సర్ బాధితులను కాపాడుతున్న వైద్యుల మధ్య తన పుట్టినరోజు వేడుకను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మన సన్నిహితులు, దగ్గరి వారు మాత్రమే క్యాన్సర్ బాధితులైనప్పుడు వ్యాధి గురించి ఆలోస్తున్నామని అభిప్రాయపడ్డారు. చేతిలో ఉన్న పది రూపాయలు సాయం చేసినా బాధితుల జీవితాల్లో పెద్ద మార్పు వస్తుందన్నారు. అలాగే దేశమంత సైకిల్ యాత్ర చేస్తూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న చెన్నైకి చెందిన శివ రవి, జై అశ్వాణిలపై ఆమె ప్రశంసలు కురిపించారు.

## 'కేజీయఫ్'పై వెంకటేశ్ మహా సంచలన కామెంట్స్..

### ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న ఫ్యాన్స్



టాలీవుడ్ దర్శకుడు వెంకటేశ్ మహా చిక్కుల్లో పడ్డారు. 'కేజీయఫ్' చిత్రాన్ని ఉద్దేశిస్తూ ఆయన పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతటా చర్చనీయాంశంగా మారాయి. కన్నడ సినీ ప్రియులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన వెంటనే సారీ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ యూట్యూబ్ ఛానల్ చర్చా వేదికలో దర్శకులు శివా నిర్వాణ, వివేక్ ఆత్రేయ, నందినిరెడ్డి, మోహన్ కృష్ణ ఇంద్రగంటి, వెంకటేశ్ మహా పాల్గొన్నారు. ఇందులో భాగంగా వెంకటేశ్ మహా యశ్ నటించిన 'కేజీయఫ్'పై కామెంట్స్ చేశారు. 'తల్లి కలను నెరవేర్చడం కోసం బంగారాన్ని సంపాదించి.. చివరికి ఆ మొత్తాన్ని సముద్రంలో పడేశాడు. అలాంటి వ్యక్తి గురించి సినిమాలు చేస్తే మనం చప్పట్లు కొడుతున్నాం' అంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తూ అభ్యంతరకర పదజాలం ఉపయోగించారని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆ సినిమా గురించి ఇబ్బందికరంగా మాట్లాడటం తగదంటున్నారు. వెంకటేశ్ మహా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటాయని సోషల్ మీడియా వేదికగా హెచ్చరిస్తున్నారు.

**నందినిరెడ్డి క్షమాపణలు**

కమర్షియల్ చిత్రాలను ఉద్దేశిస్తూ వెంకటేశ్ మహా కామెంట్స్ చేసిన సమయంలో అక్కడే ఉన్న నందిని రెడ్డి నవ్వడాన్ని పలువురు నెటిజన్లు తప్పుబట్టారు. ఆమెపై నెగెటివ్ కామెంట్స్ చేస్తూ పోస్టులు పెట్టారు. దీనిపై నందిని రెడ్డి స్పందిస్తూ తాజాగా క్షమాపణలు చెప్పారు. ''ప్రతి కమర్షియల్ చిత్రం విజయం సాధిస్తుందంటే.. చిత్రబృందం శ్రమ ప్రేక్షకులకు నచ్చిందని అర్థం. 'కమర్షియల్ సినిమా'పై తాజాగా జరిగిన చర్చా కార్యక్రమంలో మేం చేసిన వ్యాఖ్యలు ఎవరినీ కించపరచాలని కాదు. ఆ వ్యాఖ్యల వల్ల ఎవరైనా ఇబ్బందిపడితే క్షమించండి. అలాగే, వెంకటేశ్ మహా మాట్లాడిన విధానం, ఆయన హావభావాల వల్ల నాకు నవ్వొచ్చింది. అది ఎలాంటి తప్పుడు సంకేతాలు పంపిందో నాకిప్పుడు అర్థమైంది'' అని ఆమె వివరణ ఇచ్చారు.

మనం సినిమా
manamcinema

## మా నాన్న నన్ను లైంగికంగా వేధించాడు

### ఖుష్బూ సంచలన వ్యాఖ్యలు



సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ఎనిమిదేళ్ల వయసు ఉన్నప్పుడు తండ్రి తనని లైంగికంగా వేధింపులకు గురి చేశాడని ఆరోపించారు. తనను గాయపరిచి, చిత్రహి ంసలకు గురిచేసేవాడని చెప్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఈ వ్యాఖ్యలు చేశారు.''ఒక అబ్బాయి లేదా అమ్మాయి చిన్నతనంలో వేధింపులకు గురైతే.. అది వాళ్లను జీవితాంతం భయానికి గురి చేస్తుంది. తన భార్యాపిల్లల్ని చిత్రహింసలు పెట్టడం, కన్న కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని జన్మహక్కుగా భావించే వ్యక్తి వల్ల నా తల్లి వైవాహిక బంధంలో ఇబ్బందులు పడింది. ఎనిమిదేళ్ల వయసులోనే నేను లైంగిక వేధింపులు ఎదుర్కొన్నాను. ఈ విషయాన్ని చెబితే మా అమ్మ నమ్ముతుందో లేదోనని ఎంతో భయపడ్డాను. ఎందుకంటే.. ఏం జరిగినా తన భర్త దేవుడని నమ్మే మనస్తత్వం ఆమెది. 15 ఏళ్ల వయసులో ఆయనకు ఎదురుతిరగడం మొదలుపెట్టాను. నాకు 16 ఏళ్లు రాకముందే ఆయన మమ్మల్ని వదిలివెళ్లిపోయాడు. ఆ సమయంలో మేము ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం'' అని ఖుష్బూ వివరించారు.

## నేను చేసిందేం లేదు..

### కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు వచ్చాడంతే



ఎట్టకేలకు మంచు మనోజ్ తన ప్రేమను నిలబెట్టుకున్నాడు. ప్రేమించిన మౌనికను ఇరు కుటుంబ పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నాడు. ఇక మంచు మనోజ్ కే కాదు భూమా మౌనిక రెడ్డికి కూడా ఇది రెండో వివాహమే. 12 ఏళ్లుగా స్నేహితులుగా ఉన్న వీరు.. నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. మౌనిక మొదటి పెళ్ళికి కూడా మనోజ్ గెస్ట్ గా వెళ్ళాడు. మౌనికకు ఒక బాబు కూడా ఉన్నాడు. అతడిని కూడా మనోజ్ అంగీకరించాడు. వారిద్దరి బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మనోజ్ చెప్పుకొచ్చాడు. ఇక నేడు ఈ నూతన జంట తిరుపతి వెళ్లి స్వామివారి ఆశీర్వాదం అందుకున్నారు. ఇక దర్శన అనంతరం మనోజ్ తన ప్రేమ పెళ్లి గురించి, ఆ బాబుతో తనకున్న అనుబంధం గురించి చెప్పుకొచ్చాడు.ఎప్పటికైనా ప్రేమనే గెలుస్తోంది. ఇప్పుడు నా ప్రేమ కూడా గెలిచింది. అందరి ఆశీర్వాదాలు మాకు అందాయి. ఇక నేను పోస్ట్ చేసిన శివుని ఆజ్ఞ గురించి చెప్పాలంటే.. ఆ శివుడే వీరిద్దరిని నాకు అప్పగించాడు. నేను చేసిందేమి లేదు.. అంతా శివుడి ఆజ్ఞ.. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు వచ్చాడంతే.. వారిని బాగా చూసుకోవాలి. నేను, మౌనిక ప్రజలకు సేవ చేయాలి అనుకుంటున్నాం. ఇక నేను ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారాను. త్వరలోనే వాట్ ది ఫిష్ సినిమాపూర్తి కావొస్తోంది అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## 'నా' ఒక 'జీవితం' సినిమాకే అంకితం

### శర్వా ఎమోషనల్ లెటర్



యంగ్ హీరోల్లో శర్వానంద్‌కి మంచి నటుడు అనే క్రెడిబిలిటీ ఉంది. ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడంలో శర్వా దిట్ట. ప్రస్థానం లాంటి సినిమాలో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పెర్ఫార్మెన్స్ ఇచ్చిన శర్వా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి 20 ఏళ్లు అయ్యింది. ఈ రెండు దశాబ్దాల ప్రయాణంలో తనకి అండగా నిలిచిన అభిమానులకి థాంక్స్ చెప్తూ శర్వానంద్ ఎమోషనల్ లెటర్ రిలీజ్ చేశాడు.2004లో వచ్చిన గౌరీ సినిమాలో మొదటిసారి నటించిన శర్వా తన ఇన్నేళ్ల ఫిల్మ్ జర్నీ గురించి రాస్తూ '20 ఏళ్లుగా ఎన్నో పాత్రలు చేస్తూ, వెండితెరపై అందర్నీ అలరిస్తున్నాను. భావోద్వేగాల తో నిండిన ఈ ప్రయాణం లో 20 సంవత్సరాల స్నేహం, కష్టాలు, ఎత్తులు, లోతులు, చిరునవ్వులు ఎన్నో మరెన్నో. అచంచలమైన ప్రేమ మరియు మద్దతుతో నా ఈ ప్రయా ణం లో నాకు అండగా నిలిచిన మీ అందరికీ ధన్యవాదాలు. ఈ 20 సంవత్సరాలు నా జీవితాన్ని, నా వ్యక్తిత్వాన్ని అద్భుతంగా మలిచాయి. నా ఈ '28 ఒక జీవితం' సినిమా కి అంకితం. 20 సంవత్సరాల క్రితం 'శ్రీకారం' చుట్టిన ఈ సినీ 'ప్రస్థానం' మరుపురానిది, మరువలేనిది. ఈ సినీ లోకంలో నా 'గమ్యం' ఎంతో దూరం. మిమ్మల్ని అలరించడం కోసం ప్రతి క్షణం 'రన్ రాజా రన్' లా పరుగులు తీస్తూనే ఉంటాను. కృషి చేస్తూనే ఉంటాను. 'శతమానం భవతి' అంటూ మీరు నాకు ఇచ్చే ఆశీస్సులతో ఇది సాధ్యమవుతుందని నేను నమ్ముతున్నాను. మీ శర్వానంద్' అంటూ శర్వానంద్ లెటర్ రిలీజ్ చేశాడు. ప్రస్తుతం శర్వానంద్ డైరెక్టర్ శ్రీరామ్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ లండన్‌లో జరుగుతుంది.

### 40 ఏళ్ల తర్వాత మళ్లీ..

## ఎన్టీఆర్, శ్రీదేవి ఫ్యామిలీ కాంబో..!




విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, యుగ పురుషుడు ఎన్టీ రామారావు, అతిలోక సుందరి శ్రీదేవి.. ఈ పేర్లు వినగానే 'వేటగాడు', 'బొబ్బిలిపులి', 'జస్టిస్ చౌదరి' వంటి ఆనాటి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్స్ తెలుగు సినీ ప్రియుల మదిలో మెదులుతాయి.వీరిద్దరి కాంబోలో చిత్రమంటే అది సినీ ప్రియులకు పండుగనే చెప్పాలి. అలా, ఎన్నో ఏళ్ల పాటు సినీ ప్రేక్షకులను అలరించిన వారు ప్రస్తుతం మన మధ్య లేరు. అయితే, ఈ హిట్ కాంబోని రిపీట్ చేస్తూ వీరి కుటుంబాల నుంచి వచ్చిన ఎన్టీఆర్- జాన్వీ కపూర్ ఇప్పుడు ఓ సినిమా కోసం జట్టు కడుతున్నారు. బాలకృష్ణ- శ్రీదేవి కాంబినేషన్‌లో సినిమా మిస్ అయినా ఎన్టీఆర్- జాన్వీ కపూర్ కాంబినేషన్‌లో సినిమా రూపొందుతుండడంతో నందమూరి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ 30 (వర్కింగ్ టైటిల్)లో ఈ ఇద్దరూ కలిసి నటించే అవకాశం ఉందంటూ కొంతకాలంగా వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. వాటిపై ఎప్పుడూ స్పందించని చిత్ర బృందం సోమవారం అధికారిక ప్రకటనతో సినీ ప్రియుల్ని సర్‌ప్రైజ్ చేసింది. 'ఎన్టీఆర్ తన అభిమాన నటుడని, తనతో పనిచేయాలనుంది' అని జాన్వి పలు సందర్భాల్లో తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆమె నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. 'జనతా గ్యారేజ్' తర్వాత కొరటాల- ఎన్టీఆర్ కాంబోలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభంకానుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.